శ్రీ

పరాశరస్మృతి.

మ-రా-రా శ్రీ, బ్రహ్మశ్రీ

కందుకూరి- వీరేశలింగము పంతులుగారినిమిత్తము

శ్రీ మాధవాచార్య భాష్యానుసారముగ

బ్రహ్మశ్రీ ఆకొండి- వ్యాసమూర్తిశాస్త్రులవారిచే

వ్రాయఁబడిన తెలుఁగుతాత్పర్య సహితముగ

శ్రీ మన్నవ- బుచ్చయ్యపంతులుగారి కుమారుఁడగు

సింహాచలముచేత

ముద్రింపించి ప్రచురింపఁబడెను.

మూఁడవ కూర్పు.

చెన్నపురి:

శ్రీ చింతామణీ ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడినది.

1902.

దీనివెల 10 అణాలు.

పరాశరస్మృతిః.

ఆచారకాండము.

ప్రథమాధ్యాయము.

శ్లో. అథాతో హిమశైలాగ్రే దేవదారువనాలయే
వ్యాసమేకాగ్రమాసీన మపృచ్ఛన్నృషయః పురా. ౧.
మానుషాణాం హితం ధర్మం వర్తమానే కలౌ యుగే
శౌచాచారం యథావచ్చ వద సత్యవతీసుత. ౨.

ఋషులు, పూర్వము హిమవత్పర్వతశిఖరంబున దేవదారువన గృహంబున నేకాగ్రత కలిగి కూర్చుండిన వ్యాసుని, ఓసాత్యవతేయా, ఈ కలియుగంబున నర్వులకు మేలొనరించు, శౌచము, ఆచారము, అనెడి ధర్మంబుల పూర్ణముగఁ దెలుపుమని యడిగిరి.

శ్లో. తచ్ఛ్రుత్వా మునివాక్యంతు సశిష్యోగ్న్యర్కసన్నిభః
ప్రత్యువాచ మహాతేజా శ్శ్రుతిస్మృతి విశారదః. ౩.
నచాహం సర్వతత్త్వజ్ఞః కథం ధర్మం వదామ్యహమ్
అస్మత్పితైవ ప్రష్టవ్యఇతి వ్యాసస్సుతోబ్రవీత్. ౪.

ఆమాటలు విని, శిష్యగణముతోఁ గూడికొనియున్నవాఁడును, వేదములు ధర్మశాస్త్రములు నేర్చినవాఁడును, అగ్నిసూర్యుల తేజమును పోలిన బ్రహ్మవర్చసము గలవాఁడును నగు నామహర్షి, నేనన్నికలిధర్మంబుల యథార్థ మెఱుంగను. ఎట్లీధర్మంబు వివరింతును. మాతండ్రినే యడుగఁదగును ' అని ప్రత్యుత్తర మిచ్చెను.

శ్లో. తతస్తే ఋషయస్సర్వే ధర్మతత్త్వార్థ కాంక్షిణః.
ఋషిం వ్యాసం పురస్కృత్య గత్వా బదరికాశ్రమమ్. ౫.

అనంతర మామునులంపటు ధర్మవిశేషముల నెఱుంగఁగోరి వ్యాసమునిని ముందిడుకొని బదరికాశ్రమముం బ్రవేశించిరి.

శ్లో. నానాపుష్ప లతాకీర్ణం ఫలపుష్పై రలంకృతమ్
నదీ ప్రస్రవణోపేతం పుణ్యతీర్థోప శోభితమ్. ౬.
మృగపక్షి నినాదాఢ్యం దేవతాయతనావృతం
యక్షగంధర్వసిద్ధైశ్చ నృత్తగీతై రలంకృతమ్. ౭.

అదియెల్ల పుష్పలతలతో నిండినదియు, పండ్లచేతను పూలచేతను అలంకరింపఁబడినదియు, ప్రవహించు నదులతోఁ గూడినదియు, పుణ్యతీర్థములచే శోభించునదియు, మృగపక్షిధ్వనులచే నుత్కృష్టమయినదియు, [illegible]యములతో నావరింపఁబడినదియు, యక్షగంధర్వసిద్ధుల యాటపాటలచే నలంకరింపఁబడినదియు అయియుండెను.

శ్లో. తస్మిన్నృషి సభామధ్యే శక్తిపుత్రం పరాశరం
సుఖాసీనం మహాతేజా మునిముఖ్య గణావృతమ్. ౮.

కృతాంజలి పుటోభూత్వా వ్యాసస్తు ఋషిభిస్సహ
ప్రదక్షిణాభివాదైశ్చ స్తుతిభిస్సమ పూజయత్. ౯.

ఆయాశ్రమంబున మౌని సభామధ్యంబున మునిముఖ్యులు పరివేష్టింప సుఖముగఁ గూర్చుండిన శక్తిపుత్రుఁడగు పరాశరుని, వ్యాసుండును మునులును, చేతులు మోడ్చి ప్రదక్షిణ నమస్కారంబు లాచరించి స్తుతివాక్కుసుమంబులఁ బూజించిరి.

శ్లో. తతస్సంతుష్ట హృదయః పరాశర మహామునిః
ఆహ సుస్వాగతం బ్రూహీత్యాసీనో మునిపుంగవః. ౧౦.

దానిచే పరాశరమహాముని, మనంబున సంతసించి, కూర్చుండియె యాదరముతో శుభముగ వచ్చితిరాయని యడిగెను.

శ్లో. కుశలం సమ్యగిత్యుక్త్వా వ్యాసఃపృచ్ఛత్యతఃపరమ్. ౧౧.

కుశలమున కొంతలేదని పలికి వ్యాసుం డిట్లడుగం దొడంగెను.

శ్లో. యదిజానాసి భక్తింమే స్నేహాద్వా భక్తవత్సల
ధర్మంకథయమేతాత హ్యనుగ్రాహ్యోహ్యహంతవ. ౧౨.

భక్తదయాళూ! తండ్రీ! నాభక్తిం గనినయెడ, నెయ్యంబుననైన ననుగ్రహింపఁదగను. ధర్మముల నుపదేశింపుము.

శ్లో. శ్రుతామే మానవాధర్మా వాసిష్ఠాః కాశ్యపా స్తథా
గార్గేయ గౌతమీయాశ్చ తథా చౌశనసాశ్శ్రుతాః. ౧౩.

అత్రేర్విష్ణోశ్చ సంవర్తా ద్దక్షా దంగిరసస్తథా
శాతాతపాచ్చహారీతా ద్యాజ్ఞవల్క్యా త్తథైవచ. ౧౪.

ఆపస్తంబ కృతాధర్మా శంఖస్య లిఖితస్యచ
కాత్యాయన కృతాశ్చైవ తథా ప్రాచేతసాన్మునేః. ౧౫.

మనువు, వసిష్ఠుఁడు, కాశ్యపుఁడు, గార్గ్యుఁడు, గౌతముఁడు, ఉశనసుఁడు, అత్రి, విష్ణువు,

శ్లో. శ్రుత్వా హ్యేతే భవత్ప్రోక్తాః శ్రుత్యర్థామేనవి స్మృతాః
అస్మిన్మన్వంతరేధర్మాః కృతత్రేతాదికేయుగే. ౧౫.

ఈమన్వంతరంబున, కృత త్రేతా ద్వాపరంబుల ననుష్ఠింపఁబడు శ్రుత్యుక్తము లగు నగ్నిహోత్రము మొదలగు ధర్మంబులు మీవలన నెఱింగి మఱువకున్నాము.

శ్లో. సర్వేధర్మాః కృతేజాతాః సర్వేనష్టాః కలౌయుగే
చాతుర్వర్ణ్యసమాచారం కించిత్సాధారణంవద. ౧౬.

యిన్ని ధర్మంబులును కృతయుగంబున పూర్ణముగ ననుష్ఠింపఁబడును. అవి యన్నియు కలియుగంబున నశియింపసాగును. కావున నాలుగువర్ణములకు సాధారణమగు ధర్మము నించుక వక్కాణింపుము.

శ్లో. చతుర్ణామపి వర్ణానాం కర్తవ్యం ధర్మకోవిదైః
బ్రూహి ధర్మస్వరూపజ్ఞ సూక్ష్మంస్థూలంచ విస్తరాత్. ౧౭.

ధర్మవిచక్షణ! నాలుగువర్ణములలో, నసాధారణధర్మములు తెలిసినవారు చేయు, సూక్ష్మము, స్థూలమనని రెండవిధములయిన ధర్మములు విస్తరించి విశదపఱుపుము.

శ్లో. వ్యాసవాక్యావసానేతు మునిముఖ్యఃపరాశరః
ధర్మస్యనిర్ణయంప్రాహ సూక్ష్మంస్థూలంచ విస్తరాత్. ౧౮.

శ్లో. శృణుపుత్ర ప్రవక్ష్యామి శృణ్వంతు మునయస్తథా. ౧౯.

వ్యాసుం డిట్లు ప్రార్థించిన పిదప మునివరుండగు పరాశరుండు సూక్ష్మస్థూలధర్మంబుల నిశ్చయమును విస్తరించి వాక్రుచ్చెను. కుమారా, నేను చెప్పెడుదాని వినుము. మునులార, మీరును వినుఁడు.

శ్లో. కల్పేకల్పేక్షయోత్పత్త్యా బ్రహ్మవిష్ణుమహేశ్వరాః
శ్రుతిస్మృతిసమాచారనిర్ణేతారశ్చ సర్వదా. ౨౦.

బ్రహ్మ విష్ణు మహేశ్వరులు ప్రతిమహాకల్పము తుదను నశించి మఱియు కల్పాదిం బుట్టుదురు. ఇట్లు వేదములను ధర్మశాస్త్రములను సమాచారములను నిర్ణయించు మునులును నాయాయవాంతర కల్పము తుదను నశించి మరల కల్పారంభమునఁ బుట్టుదురు.

శ్లో. నకశ్చిద్వేదకర్తాచ వేదంశ్రుత్వా చతుర్ముఖః
తథైవధర్మాన్ స్మరతి మనుఃకల్పాంతరేంతరే. ౨౧.

వేద మెవ్వనిచేతను రచియింపఁబడలేదు. వ్యాసుండు వేదవిభాగము చేసెను. చతుర్ముఖుండును జగదీశ్వరుం డొసంగిన వేదంబులం దలంచి ప్రతిమహాకల్పంబునను స్మృతిగ్రంథముల రచించును. మహేశ్వరుండును వేదాభివ్యక్తిమాత్ర మొనర్చె. ప్రత్యవాంతరకల్పంబునను మన్వాదులు స్మృతుల నిర్మింతురు.

శ్లో. అన్యే కృతయుగే ధర్మాస్త్రేతాయాం ద్వాపరే యుగే
అన్యే కలియుగే నౄణాం యుగరూపానుసారతః. ౨౨.

అనుష్ఠాతలగు నరుల [illegible] తారతమ్యముంబట్టి కృత త్రేతా ద్వాపర కలియుగ ధర్మములు భిన్నభిన్న ప్రకారములగును.

శ్లో. తపః పరం కృతయుగే త్రేతాయాం జ్ఞానముచ్యతే
ద్వాపరే జ్ఞానమిత్యాహు ర్దానమేవ కలౌ యుగే. ౨౩.

కృతయుగంబున (సుపరిహాసనిమిత్త శరీరశోషణరూపంబగు) తపంబును, త్రేతాయుగంబున జ్ఞానంబును, ద్వాపరంబున యజ్ఞంబును, కలియుగంబున దానంబును ప్రధానములని చెప్పఁబడెను.

శ్లో. కృతే తు మానవా ధర్మాస్త్రేతాయాం గౌతమాః స్మృతాః
ద్వాపరే శంఖలిఖితాః కలౌ పారాశరాః స్మృతాః. ౨౪.

కృతయుగంబున మనుధర్మములును, త్రేతాయుగంబున గౌతమధర్మంబులును, ద్వాపరంబున శంఖలిఖితధర్మంబులును, కలియుగంబున పరాశరధర్మములును ప్రధానముగ ననుష్ఠింపఁబడును.

శ్లో. త్యజేద్దేశం కృతయుగే త్రేతాయాం గ్రామముత్సృజేత్
ద్వాపరే కులమేకం తు కర్తారం తు కలౌ యుగే. ౨౫.

కృతయుగంబునం (బతితుండున్న) దేశమును, త్రేతాయుగంబున నట్టియూరిని, ద్వాపరయుగంబున పతితకులమును, కలియుగంబున కర్తను, విడువవలెను.

శ్లో. కృతే సంభాషణాదేవ త్రేతాయాం స్పర్శనేన చ
ద్వాపరే త్వన్నమాదాయ కలౌ పతతి కర్మణా. ౨౬.

కృతయుగంబున పతితునితో సంభాషణమువలననె, త్రేతాయుగంబున వాని స్పర్శమువలననె, ద్వాపరంబునఁ బతితాన్నభోజనంబుననె, కలియుగంబున స్వయముగ హింసాదికర్మముల నొనర్చుటచేతనే పతితుండగును.

శ్లో. కృతే తత్క్షణికః శాపస్త్రేతాయాం దశభిర్దినైః
ద్వాపరే చైకమాసేన కలౌ సంవత్సరేణ తు. ౨౭.

శాపము కృతయుగంబున తత్క్షణమును, త్రేతాయుగంబున పదిదినములకును, ద్వాపరంబున నొకనెలకును, కలియుగంబున నొకసంవత్సరమునకును ఫలించును.

శ్లో. అభిగమ్య కృతే దానం త్రేతాస్వాహూయ దీయతే
ద్వాపరే యాచమానాయ సేవయా దీయతే కలౌ. ౨౮.

కృతయుగంబునం దాతలు పరిగ్రహీత యున్నచోటికిం జనియు, త్రేతాయుగంబున [illegible]

శ్లో. అభిగమ్యోత్తమం దానం ఆహూతం చైవ మధ్యమం
అధమం యాచమానాయ సేవాదానం తు నిష్ఫలం. ౨౯

దాత గ్రహీత యింటికేగి యిచ్చుట యుత్తమము. పిలిచి యిచ్చుట మధ్యమము. యాచకున కొసగుట యధమము. సేవనకిచ్చుట నిష్ఫలము.

శ్లో. జితో ధర్మో హ్యధర్మేణ సత్యంచైవానృతేనచ
జితాశ్చోరైస్తు రాజానః స్త్రీభిశ్చ పురుషాః కలౌ. 30.

అధర్మముచే ధర్మమును, అనృతముచే సత్యమును, చోరులచే భూపతులును, స్త్రీలచే పురుషులును జయింపబడిరి.

శ్లో. సీదంతిచాగ్నిహోత్రాణి గురుపూజాప్రణశ్యతి
కుమార్యశ్చ ప్రసూయంతే తస్మిన్కలియుగే సదా. 3౧.

అగ్నిహోత్రములును గురుపూజయు నశించుచున్నవి. అవివాహిత లపత్యములఁ గనుచున్నారు.

శ్లో. కృతేత్వస్థిగతాః ప్రాణాః త్రేతాయాం మాంసమాశ్రితాః
ద్వాపరే రుధిరంచైవ కలౌత్వన్నాదిషు స్థితాః. 3౨.

కృతంబున ప్రాణంబులు అస్థులను, త్రేత మాంసంబును, ద్వాపరంబున రుధిరంబును, కలియుగంబున నన్నాదికంబును నాశ్రయించి యుండును.

శ్లో. యుగేయుగేచ యేధర్మా స్తత్రతత్రచ యేద్విజాః
తేషాంనిందా నకర్తవ్యా యుగరూపాహి తేద్విజాః. 33.

ఆయాయుగంబుల మారుచుండెడి ధర్మంబులం గాలవశత ననుష్ఠించు నప్పటప్పటి ద్విజులు నింద్యులుకారు.

శ్లో. యుగేయుగేతు సామర్థ్యం శేషంమునివిభాషితం
పరాశరేణచాప్యుక్తం ప్రాయశ్చిత్తం విధీయతే. 3౪.

శేషమగు నయ్యాయుగంబుల సామర్థ్య మన్యమునులచే విధినిషేధములతో సవిశేషముగ వివరింపఁబడ్డది. వృద్ధపరాశర మన్వాదిప్రోక్తమగు ప్రాయశ్చిత్తము, విద్వాంసులచే విధింపఁబడు చున్నది.

శ్లో. అహమద్యైవతత్సర్వ మనుస్మృత్యబ్రవీమివః
చాతుర్వర్ణ్యసమాచారం శృణ్వంతు మునిపుంగవాః. 3౫.

మునిశ్రేష్ఠులారా! నేనిప్పుడె యాసర్వమగు చతుర్వర్ణసదాచారజనితధర్మములఁ దలంచి చెప్పెద నాలింపుఁడు.

శ్లో. పరాశరమతంపుణ్యం పవిత్రం పాపనాశనమ్
చింతితం బ్రాహ్మణార్థాయ ధర్మసంస్థాపనాయచ. 3౬.

పరాశరగ్రంథము పఠించిన, నిష్టప్రాప్తికిని, ననిష్టనివారణమునకును, కారణమగు సుకృతము కలుగును. అగ్నిమెచ్చింపిన ధర్మ ధర్మముల నాచరించుటయు పరులకుపదేశించి యాచరింపించుటయు ననుపుణ్యము.

శ్లో. చతుర్ణామపి వర్ణానా మాచారో ధర్మపాలకః
ఆచారభ్రష్టదేహానాం భవేద్ధర్మః పరాఙ్ముఖః. ౩౭.

చతుర్వర్ణములకు సదాచారము (దయా వినయాగులతోఁగూడిన చరిత విశేషము) శ్రౌతస్మార్తములగు ధర్మములం బ్రోచును. సాదృశాచారహీనులు క్రోధనులు నిర్దయులుగ నుండుటంబట్టి, వారికి ధర్మము ప్రవృత్తముసెయ్య, విముఖమగును.

శ్లో. షట్కర్మాభిరతో నిత్యం దేవతాతిథిపూజకః
హుతశేషంతుభుంజానో బ్రాహ్మణో నావసీదతి. ౩౮.

బ్రాహ్మణుఁడు ఆఱుకర్మంబుల శ్రద్ధతో నాచరించుచు, నిత్యము దేవతల నతిథులం బూజించుచు, హోమావశిష్టము భుజించుచుండిన, నశింపఁడు.

శ్లో. సంధ్యాస్నానం జపోహోమో దేవతానాంచ పూజనం
ఆతిథ్యం వైశ్వదేవంచ షట్కర్మాణి దినేదినే. ౩౯.

స్నానసహిత సంధ్యోపాసనంబును, గాయత్రీజపంబును, హోమంబును, దేవతార్చనంబును, వైశ్వదేవము నతిథిసత్కారమున నెడి నిత్యములగు షట్కర్మంబులును దినంబును కర్తవ్యంబులు.

శ్లో. ఇష్టోవాయదివాద్వేష్యో మూర్ఖః పండిత ఏవవా
సంప్రాప్తోవైశ్వదేవాంతే సోతిథి స్స్వర్గసంక్రమః. ౪౦.

వైశ్వదేవాంతమున వచ్చినవాఁడతిథి. అట్టి వాని, ప్రియుఁడైన, వైరియైన, నజ్ఞుఁడైనం, బ్రాజ్ఞుఁడైనం, బూజించిన స్వర్గములభించును.

శ్లో. దూరాధ్వోపగతంశ్రాంతం వైశ్వదేవ ఉపస్థితమ్
అతిథింతంవిజానీయా న్నాతిథిః పూర్వమాగతః. ౪౧.

పగలు వైశ్వదేవాంతమున, సాయంకాలమున నెప్పుడయిన, గ్రామాంతరమునుండి దూరగమనంబున నాకొనియు డస్సియు వచ్చినవాఁ డతిథియని యెఱుఁగునది. పూర్వదినమున వచ్చినవాఁ డతిథిగాఁడు.

శ్లో. నైకగ్రామీణమతిథిం నగృహ్ణీతకదాచన
అనిత్యమాగతోయస్మా త్తస్మాదతిథిరుచ్యతే. ౪౨.

ఎవ్వఁడన్యగ్రామమునుండి భోజనాపేక్ష గలిగివచ్చును, వాఁడనిత్యముగ వచ్చుట నతిథిగఁ జేప్పఁకొనఁదగు. ఏకగ్రామవాసులు తిథివిశేషంబుల ద్రవ్యలాభ మపేక్షించి నిత్యమువత్తురు. కాన వారి నెన్నఁడు నతిథులుగ నవలంబింపఁజనదు.

[illegible] సం పూజయేత్ప్రాగతాదినా

శ్లో. శ్రద్ధయాచాన్నదానేన ప్రియప్రశ్నోత్తరేణచ
గచ్ఛంతంచానుయానేన ప్రీతిముత్పాదయేద్గృహీ. ౪౪.

గృహస్థుఁడు తనయిల్లుచేరిన యతిథిని మేలురాక యడిగి కూర్చుండఁగఁ గడిగికొన నుదక మొసఁగి యాసనంబునం గూర్చుండ నియమించి సాదరంబుగ నన్నపానంబులనర్పించి క్షేమమో నేదియేని నడిగి, యతఁడడిగినదానికి మధురవతో నుత్తరముచెప్పి పయనమాయెనఁ గొంతదవ్వు సాగనంపి సంతసింపఁ జేయవలయును.

శ్లో. అతిథిర్యస్యభగ్నాశో గృహాత్ప్రతినివర్తతే.
పితరస్తస్యనాశ్నంతి దశవర్షాణిపంచచ. ౪౫.

శ్లో. కాష్ఠభార సహస్రేణ ఘృతకుంభశతేనచ
అతిథిర్యస్యభగ్నాశ స్తస్యహోమో నిరర్థకః. ౪౬.

అతిథి, నే నితనిగృహమున భుజింపఁగలనను నాశ నాశ మొంది, యెవనిగృహముననుండి మఱలునో, వానియన్నము పితృదేవతలు పదియేనేఁడులదాక నారగింపరు. అతిథి యాశాభంగ మొనరించినవాఁడు, వేయికావళ్ళ సమిధలును. నూఱుకడవల నేయియు వ్రేల్చినను ఫలమునందఁడు.

శ్లో. సుక్షేత్రే వాపయేద్బీజం సుపాత్రే నిక్షిపేద్ధనం
సుక్షేత్రేచ సుపాత్రేచ హ్యుప్తం తన్నవినశ్యతి. ౪౭.

సుక్షేత్రమున విత్తినబీజము తప్పదగు ఫలమిచ్చును, నశింపదు. అట్లే సత్పాత్రునియందర్పింపఁబడిన యన్నము బహుపుణ్యదమగును. వ్యర్థముగాదు.

శ్లో. నపృచ్ఛే ద్గోత్రచరణే నస్వాధ్యాయం శ్రుతంతథా
హృదయే కల్పయేద్దేవం సర్వదేవమయోహిసః. ౪౮.

సత్కరించుగృహి యతిథిని. గోత్రము, ఆచారము, శాఖ, శాస్త్రము, దేశము, నామము, నడుగక మనంబున దేవునిగ భావింపవలెను. అతిథి సర్వదేవ స్వరూపుఁడుగద

శ్లో. అపూర్వస్సువ్రతీవిప్రో హ్యపూర్వశ్చాతిథి స్తథా
వేదాభ్యాసరతోనిత్యం త్రయఃపూజ్యాదినేదినే. ౪౯.

సువ్రతుఁడగు యతియు, వేదాధ్యయనరతుఁడగు బ్రహ్మచారియు, నతిథియు, ముగ్గురు నను దినంబును బూజింపఁదగుదురు.

శ్లో. వైశ్వదేవేతు సంప్రాప్తే భిక్షుకే గృహమాగతే
ఉద్ధృత్యవైశ్వదేవార్థంభిక్షుకంతు విసర్జయేత్. ౫౦.

వైశ్వదేవము చేయకమున్న, యతి బ్రహ్మచారులువచ్చిన వైశ్వదేవమునకు వలయునన్నమును భాగించి భిక్షయిచ్చియె వారిఁ బంపవలయును.

శ్లో. దద్యాచ్చభిక్షాత్రితయం పరివ్రాడ్బ్రహ్మచారిణామ్
ఇచ్ఛయాచ తతోవిద్వాన్ విభవేసత్యవారితమ్. ౫౧.

సాయంకాలమందైనను, ఒక్కప్పుడైనను సన్యాసులు బ్రహ్మచారులు వచ్చినయెడల ముఖ్యశక్తియైన యథా శక్తి నొసంగినట్లయిన సత్కారంబవలనఁ గలిగియున్న లేదనకుండ పెట్టఁజనును.

శ్లో. యతిహస్తే జలం దద్యాత్ భైక్షం దద్యాత్పునర్జలమ్
తద్భైక్షం మేరుణా తుల్యం తజ్జలం సాగరోపమం. ॥౨,

సన్యాసికి హస్తోదకమిచ్చి భిక్షపెట్టి మరల హస్తమున నుదకమొసంగవలెను. అట్టిభిక్షను మేరుపర్వతముతో సమానము. ఆయుదకము సముద్రముం బోలును.

శ్లో. యస్య ఛత్రం హయశ్చైవ కుంజరారోహమృద్ధిమత్
ఐంద్రం స్థానముపాసీత తస్మాత్తం న విచారయేత్. ॥౩.

గొడుగును గుఱ్ఱమును గల రాజతిథిగ వచ్చిన సందేహింపక దేవతగా భావించి పూజింపవలెను. దాన, నేనుగు నెక్కుటయు సమృద్ధి మొదలగు సమృద్ధియుఁగల యింద్రరాజ్యముం బొందును.

శ్లో. అకృత్వా వైశ్వదేవంతు భుంజతే యే ద్విజాధమాః
సర్వే తే నిష్ఫలా జ్ఞేయాః పతంతి నరకేఽశుచౌ. ॥౪.

అధములగు బ్రాహ్మణులు వైశ్వదేవము చేయక భుజించుచున్నారో వారు నిరర్థకులై యపవిత్రమగు నరకమునం బడుదురు.

శ్లో. వైశ్వదేవవిహీనా యే ఆతిథ్యేన బహిష్కృతాః
సర్వే తే నరకం యాంతి కాకయోనిం వ్రజంతి చ. ॥౫.

వైశ్వదేవము లేనివారును నతిథిసత్కారము చేయనివారును నరకముల ననుభవించి కాకులై పుట్టుదురు.

శ్లో. పాపో వా యది చండాలో విప్రఘ్నః పితృఘాతకః
వైశ్వదేవే తు సంప్రాప్తః సోఽతిథిః స్వర్గసంక్రమః. ॥౬.

పాపి, చండాలుఁడు, బ్రహ్మహత్య చేసినవాఁడు, తల్లిదండ్రుల వధించినవాఁడు, వీరిలో నెవ్వఁడయిన వైశ్వదేవాంతమున నతిథిగ వచ్చి పూజనొందిన స్వర్గము కలిగించును.

శ్లో. యో వేష్టితశిరా భుంక్తే యో భుంక్తే దక్షిణాముఖః
వామపాదకరస్థిత్వా తద్వై రక్షాంసి భుంజతే. ॥౭.

తలకు బట్టచుట్టుకొనిగాని యెడమకాలిపయి చేయియుంచుకొనిగాని దక్షిణదిక్కున కెదురుగఁ గూర్చుండిగాని, నిలుచుండిగాని, భోజనము చేసిన నది రాక్షసులకు పెట్టినయన్నమగును.

శ్లో. అవ్రతా హ్యనధీయానా యత్ర భైక్షచరా ద్విజాః
తం గ్రామం దండయేద్రాజా చోరభక్తప్రదో హి సః. ॥౮.

ఏగ్రామంబున వ్రతమును వేదముఁ జదువుటయు లేక బ్రహ్మచారులు బిచ్చమెత్తుదురో రాజా యూరివారిని దండింపవలెను. వారు దొంగలను బోలినవారి కన్నము పెట్టువారుగద.

శ్లో. క్షత్రియోహి ప్రజారంజన్ శస్త్రపాణిః ప్రదండవాన్
నిర్జిత్య పరసైన్యాని క్షితింధర్మేణ పాలయేత్. ౫౯

క్షత్రియుండు ప్రజల కనురాగము కలిగించుచు నాయుధము చేతంబట్టి శత్రుసైన్యముల గెలిచి క్రూరదండనల వర్జించి న్యాయయుక్తమైన భూమిని బాలించునది.

శ్లో. పుష్పమాత్రం ప్రవినుయా న్మూలచ్ఛేదం న కారయేత్
మాలాకార ఇవారామే నయథాంగార కారకః. ౬౦

భూపాలుండు ప్రజలవలన తోటవాండు ఆరామంబున పూవులుమాత్రము కోసికొనునట్లు రాజు ప్రజలవలన ధనము కొంతయు కొనవలెనుగాని బొగ్గులు చేయువాండు చెట్లను మొదళ్లతో నఱికినట్లు మూలము గొనఁగూడదు.

శ్లో. లాభకర్మ తథారత్నం గవాంచ పరిపాలనమ్
కృషికర్మచ వాణిజ్యం వైశ్యవృత్తి రుదాహృతా. ౬౧

కోమటి, వడ్డిబేరమును, రత్నముల వ్యాపారమును, పశువుల మేపుకొనుటయు వ్యవసాయమును, వర్తకము ననెడు వృత్తుల జీవనముకొఱకు నవలంబింపవలయును.

శ్లో. శూద్రస్య ద్విజశుశ్రూషా పరమో ధర్మ ఉచ్యతే
అన్యథా కురుతే కించి త్తద్భవే త్తస్య నిష్ఫలమ్. ౬౨

శూద్రునకు బ్రాహ్మణుల సేవించుట పరమధర్మము. వాండు విప్రులయందు భక్తిలేక యేమి చేసిన నిష్ఫలమగును.

శ్లో. లవణంమధుతైలంచ దధితక్రం ఘృతంపయః
నదుష్యే చ్ఛూద్రజాతీనాం కుర్యాత్సర్వేషు విక్రయమ్. ౬౩

శూద్రుండు, ఉప్పు, తేనె, నూనె, పెరుగు, మజ్జిగ, నేయి, పాలు, ఈవస్తువులను జీవనముకొఱకు నమ్ముకొనవచ్చును. దోషము బొందండు.

శ్లో. విక్రీణన్మద్యమాంసాని హ్యభక్ష్యస్యచభక్షణమ్
కుర్వన్నగమ్యాగమనం శూద్రః పతతి తత్క్షణాత్. ౬౪

శూద్రుండు, జరగకున్నను, మద్యములను, మాంసముల నమ్మినను, తినగూడని గోమాంసాదులం దిన్నను, బ్రాహ్మణస్త్రీలు మొదలయినవారిం గూడినను తత్క్షణము పాపియగును.

శ్లో. కపిలాక్షీరపానేన బ్రాహ్మణీగమనేనచ
వేదాక్షరవిచారేణ శూద్రఃపతతి తత్క్షణాత్. ౬౫

కపిలగోవు పాలు త్రావినను, బ్రాహ్మణస్త్రీలం గూడినను వేదము నర్థము విమర్శించినను శూద్రుండు తత్క్షణము పాపియగును.



పరాశరస్మృతి.

ఆచారకాండము.

ద్వితీయాధ్యాయము.

శ్లో॥ అతఃపరం గృహస్థస్య కర్మాచారం కలౌ యుగే
కర్మసాధారణంశక్త్యా చాతుర్వర్ణ్యాశ్రమాగతం. ౧

శ్లో. తంప్రవక్ష్యామ్యహంపూర్వం పరాశరవచో యథా. ౧౺

అనంతరము కలియుగంబునందు గృహస్థునకు శాస్త్రీయమగు యథాశక్తి నాలుగు వర్ణములలోను గృహస్థుఁడగుటవలనఁ గలిగిన సామాన్యధర్మమును పూర్వము పరాశరుఁడు చెప్పినట్లు తేటగఁ దెలిపెదను.

శ్లో. షట్కర్మసహితో విప్రః కృషికర్మ చ కారయేత్. ౨.

యజనము మొదలగు నారుకర్మలతోఁ గూడిన బ్రాహ్మణుఁడు కృషికర్మను చేయవలెను.

శ్లో. క్షుధితం తృషితంశ్రాంతం బలీవర్దం నయోజయేత్
హీనాంగం వ్యాధితంక్లీబం వృషంవిప్రో నవాహయేత్. ౩.

ఆకలిగొన్నది, దప్పిగొండినది, అలసినది, కుంటిది, రోగముగొన్నది, మగతనములేనిది, యిట్టి యెద్దులంగట్టి విప్రుఁడు దున్నరాదు.

శ్లో. స్థిరాంగంనీరుజం తృప్తం సునర్దం షండవర్జితమ్
వాహయేద్దివసస్యార్ధం పశ్చాత్స్నానం సమాచరేత్. ౪.

దృఢములగు నవయవములు గలవియు, తెగులులేనివియు, మేఁత త్రావి తినినవియు, బలిసి రంకెలు వేయునవియునైన మగతనము కలవియు నెద్దులఁగట్టి రెండుజాములు దున్ని పిమ్మట స్నానము చేయింపవలయును.

శ్లో. జప్యం దేవార్చనంహోమం స్వాధ్యాయం చైవమభ్యసేత్
ఏకద్విత్రిచతుర్విప్రాన్ భోజయేత్స్నాతకాన్ ద్విజః. ౫.

బ్రాహ్మణుండీవిధముగా పుటకయి శక్తికొలఁది జపము, దేవపూజ, హోమము, వేదపారాయణము వీనిలో నొకటిచేసి కలిమికొలఁది నొకరిద్దరు మువ్వురు నలువురు స్నాతకులకు భోజనము పెట్టవలెను. (సంతానముకయి పెండ్లిచేసికొన ద్రవ్యము కోరువాఁడు, సర్వధనము దక్షిణ యిచ్చి యజ్ఞముచేసి దరిద్రుఁడయి సాహాయ్యమపేక్షించువాఁడు, తెరువరి, రోగముచే యాచించువాఁడు, గురువును తల్లిదండ్రులను బోషింప ధనమాశించెడువాఁడు, వేదము చదువ నెగవేర్పఁ గోనఁ గోరువాఁడు, రోగి వీరు తొమ్మండ్రు స్నాతకు లనఁబడుదురు.)

శ్లో. స్వయంకృష్టే తథా క్షేత్రే ధాన్యైశ్చ స్వయమర్జితైః
నిర్వాప్యైః పంచయజ్ఞాంశ్చ క్రతుదీక్షాంశ్చ కారయేత్. ౬.

తాను దున్నిన పొలమునం బండినవియును, నితరులచే దున్నఁబడిన పొలమున తాను సాధించుకొన్నవియు నైన ధాన్యములచేతను శాస్త్రోక్తములయిన పంచమహాయజ్ఞములను శ్రౌతములయిన యగ్నిష్టోమాది క్రతువులను చేసి భాగము చేయఁగోరినవారికిని ధాన్యమిచ్చి క్రతువులఁజేయింపఁజనును.

శ్లో. సంవత్సరేణ యత్పాపం మత్స్యఘాతీ సమాప్నుయాత్.
అయోముఖేన కాష్ఠేన తదేకాహేన లాంగలీ. ౭.

ఒక సంవత్సరము చేపల వేటాడువాఁ డెంత పాపమును జెందునో యినుపకఱ్ఱు వేసిన నాగటితో దున్నిన రైతొక్కదినముననే యంతపాపముఁ జెందును.

శ్లో. పాశకో మత్స్యఘాతీ చ వ్యాధః శాకునికస్తథా
అదాతా కర్షకశ్చైవ సర్వే తే సమభాగినః. ౮.

వలపన్ని మృగములఁ బట్టువాఁడు చేపల వేటాడువాఁడు, వ్యాధుఁడు (మృగవధమే జీవికగలవాఁడు) పిట్టలఁ జంపువాఁడు, కృషిచేసి రాశియొద్దకు వచ్చినవారికి పెట్టనివాఁడును సమానమయిన పాపముం బొందుదురు.

శ్లో. వృక్షాన్ఛిత్వా మహీంభిత్వా హత్వాతు క్రిమికీటకాన్
కర్షకః ఖలయజ్ఞేన సర్వపాపైః ప్రముచ్యతే. ౯.

వ్యవసాయము చేయువాఁడు, చెట్లు గొట్టుటవలనను, నేల పగలగొట్టుటవలనను, చీమలను పురుగులను చంపుటవలనను గలిగిన పాపముల నన్నిటిని కళ్లమున ధాన్యము ధర్మము చేయుటవలనఁ బోఁగొట్టుకొనును.

శ్లో. యో న దద్యాద్ద్విజాతిభ్యో రాశిమూలముపాగతః
స చోరస్స చ పాపిష్ఠో బ్రహ్మఘ్నం తం వినిర్దిశేత్. ౧౦.

బ్రాహ్మణులకు కళ్లమున ధాన్యము పెట్టనివానిని, దొంగ యనియును, అతిపాపి యనియును బ్రహ్మహత్య చేయువాఁడనియుఁ జెప్పవలెను.

శ్లో. రాజ్ఞే దత్వా తు షడ్భాగం దేవానాం చైకవింశకమ్
త్రింశద్భాగం బ్రాహ్మణానాం కృషిం కుర్వన్న దోషభాక్. ౧౧.

కృషి చేయువాఁడు రాజునకారవభాగమును దేవతలకు నిరువదియొకటవ భాగమును బ్రాహ్మణులకు ముప్పదియవ భాగమును నిచ్చుటచే దోసముం దొలఁగించుకొనును.

శ్లో. క్షత్రియోఽపి కృషిం కృత్వా దేవాన్విప్రాంశ్చ పూజయేత్
వైశ్యశ్శూద్రస్తథా కుర్యాత్కృషివాణిజ్యశిల్పకమ్. ౧౨.

క్షత్రియుఁడును కృషిచేసికొని దేవతలను బ్రాహ్మణులను బూజింపవలయును. అట్లు కోమటియును, కాపును, వ్యవసాయము, వర్తకము, శిల్పము జేయఁదగుదురు.

శ్లో. వికర్మకుర్వ్వతేశూద్రా ద్విజశుశ్రూషయోజ్ఝితాః
భవంత్యల్పాయుషస్తేవై నిరయం యాంత్యసంశయమ్. ౧౩.

శూద్రులు విశేషధర్మము కలిగించు కృష్యాదులయందు దాసక్తి గలిగి బ్రాహ్మణులసేవ మాని నల్పాయుష్యము గలవారలయి నరకమును బొందుదురు. సందేహము లేదు.

శ్లో. చతుర్ణామపివర్ణానా మేషధర్మస్సనాతనః. ౧౪.

ఇది నాలుగువర్ణములవారికిని శాశ్వతమయిన ధర్మము.

ఆచారకాండము.

ఆశౌచప్రకరణము.

శ్లో. అతశ్శుద్ధింప్రవక్ష్యామి జననే మరణేతథా ౪.

అశుద్ధికలుగును గాన బుట్టువునందును చావునందును శుద్ధిని చెప్పఁగలము.

శ్లో. దినత్రయేణ శుధ్యంతి బ్రాహ్మణాః ప్రేతసూతకే. ౧.

శ్లో. క్షత్రియో ద్వాదశాహేన వైశ్యః పంచదశాహకైః
శూద్రాశ్శుధ్యంతిమాసేన పరాశరవచోయథా. ౨.

మయిలవచ్చిన బ్రాహ్మణులు మూడుదినములచేతను, రాజులు పండ్రెండుదినములచేతను, కోమట్లు పదియేనుదినములచేతను, కాపులు నెలచేతను శుద్ధిజెందుదురని పరాశరుండు పలికెను.

శ్లో. ఉపాసనేతువిప్రాణా మంగశ్శుద్ధిశ్చ జాయతే. ౨౪.

బ్రాహ్మణులకు సంధ్యావందనాదికము ప్రసక్తించిన తత్కాలమున శరీరశుద్ధియును గలుగును.

శ్లో. బ్రాహ్మణానాం ప్రసూతౌతు దేహస్పర్శో విధీయతే. ౩.

పురుటియందు బ్రాహ్మణులకు శరీరస్పర్శము నిందితము గాదు.

శ్లో. జాతౌవిప్రోదశాహేన ద్వాదశాహేన భూమిపః
వైశ్యఃపంచదశాహే నశూద్రోమాసేన శుధ్యతి. ౪.

పురుడు వచ్చిన బ్రాహ్మణులు పదిదినములచేతను, రాజులు పండ్రెండుదినములచేతను, కోమట్లు పదియేనుదినములచేతను, శూద్రులు నెలతోను శుద్ధులగుదురు.

శ్లో. ఏకాహాచ్ఛుధ్యతేవిప్రో యోగ్నివేదసమన్వితః
త్ర్యహాత్కేవలవేదస్తు ద్విహీనో దశభిర్దినైః. ౫.

మయిలవచ్చిన, నగ్నిహోత్రంబులును వేదంబులునుగల బ్రాహ్మణుఁడొక్కదినముతో శుద్ధుఁడగును. ఒకవేదముగలవాఁడు మూఁడుదినములతో శుద్ధుఁడగును. అగ్ని, వేదము, రెండును లేనివాఁడు పదిదినంబులతో శుద్ధుఁడగును.

శ్లో. జన్మకర్మపరిభ్రష్టస్సంధ్యోపాసనవర్జితః
నామధారకవిప్రస్తు దశాహం సూతకీ భవేత్. ౬.

గర్భాధానము మొదలగు కర్మలు లేక సంధ్యయు నౌపాసనంబు నాచరింపని (నామధారకుఁడు) బ్రాహ్మణుఁడను పేరుమాత్రము పొందినవాఁడు అట్టి విప్రుఁడు పదిదినము లాశౌచము గలవాఁడగును.

శ్లో. ఏకపిండాస్తు దాయదాః పృథగ్దారనికేతనాః
జన్మన్యపి విపత్తౌ చ తేషాం తత్సూతకం భవేత్. ౭.

చాతుర్వర్ణ్య పురుషులవలన హీనవర్ణస్త్రీలయందుఁ బుట్టినవారు పితృసంబంధులైయున్న జననమరణములయందు పితృవర్ణమునకు విధింపఁబడిన యాశౌచమునే పొందుదురు.

శ్లో. తావత్తత్సూతకం గోత్రే చతుర్థపురుషేణ తు. ౭ఎ.

భిన్నజాతీయ సంతతివిషయమైన యాశౌచము మూడుతరములవరకు నే కలుగును.

శ్లో. దాయాద్విచ్ఛేదమాప్నోతి పంచమో వాత్మవంశజః. ౮.

సజాతీయుఁ డయిదవవాఁడైన నాఱవవాఁడైన నేడవవాఁడైన పిండమువలన విడివడును.

శ్లో. చతుర్థే దశరాత్రం స్యాత్షణ్ణిశాః పుంసి పంచమే,
షష్ఠే చతురహాచ్ఛుద్ధిస్సప్తమే తు దినత్రయాత్. ౯.

కూటస్థుఁడు మొదలుగ నాల్గవపురుషునియందు పదిరాత్రులతోను, నయిదవవానియం దాఱు రాత్రులతోను, నాఱవవానియందు నాలుగురాత్రులతోను, నేడవవానియందు మూడురాత్రులతోను, శుద్ధిగలుగును.

శ్లో. భృగ్వగ్నిమరణే చైవ దేశాంతరమృతే తథా
బాలే ప్రేతే చ సన్న్యస్తే సద్యశ్శౌచం విధీయతే. ౧౦.

బుద్ధిపూర్వకముగ కొండచఱులంబడియు, చిచ్చునఁ జిక్కియు చచ్చినను, అసపిండుడు దేశాంతరంబున మృతినొందినను, నామకరణముకాని బాలుఁడును, సన్న్యాసియు చచ్చినను, తత్క్షణము శుద్ధి విధింపఁబడుచున్నది.

శ్లో. దేశాంతరమృతః కశ్చిత్సగోత్రశ్శ్రూయతే యది
న త్రిరాత్రమహోరాత్రం సద్యస్స్నానేన శుద్ధ్యతి. ౧౧.

ఒకసపిండుడు దేశాంతరమున మృతి నొందినట్లు వినవచ్చిన, మూడురాత్రులుగాని రాత్రియు పగలునుగాని యాశౌచము లేదు. తత్క్షణము స్నానంబున శుద్ధుఁడగును.

శ్లో. అజాతదంతా యే బాలా యే చ గర్భాద్వినిస్సృతాః
న తేషామగ్నిసంస్కారో నాశౌచం నోదకక్రియా. ౧౨.

బాలురు పండ్లు రాకపూర్వము చచ్చినను, గర్భపాతము గలిగినను, వారికి దహనము, నాశౌచము, నుదకము నిచ్చుటయు లేవు.

శ్లో. యదిగర్భో విపద్యేత స్రవతేవాపి యోషితః
యావన్మాసంస్థితోగర్భో దినం తావత్తు సూతకమ్. ౧౩.

గర్భమునకు స్రావముగాని, పాతముగాని కలిగిన యెడల గర్భ మెన్ని నెలలు నిలిచెనో యన్ని దినములు తల్లికి పురుడు కలుగును.

శ్లో. ఆచతుర్థాద్భవేత్స్రావః పాతః పంచమషష్ఠయోః
అతఊర్ధ్వం ప్రసూతిస్స్యాద్దశాహం సూతకంభవేత్. ౧౪.

నాలుగు నెలలు వెడలునునకు గర్భముపోవుట స్రావము అయిదవ యారవ నెలలయందు గర్భముపోవుట పాతము. ఏడవమాసము మొదలు గర్భము వెడలుట ప్రసవమగును. ప్రసవమున తల్లికి పదిరాత్రులు ఆశౌచము కలుగును.

శ్లో. దంతజాతేనుజాతేచ కృతచూడేచ సంస్థితే
అగ్నిసంస్కరణే తేషాం త్రిరాత్రమశుచిర్భవేత్. ౧౫.

బాలుడు పండ్లు వచ్చినవాడయిన రానివాడయిన చూడాకర్మ చేసినపిదప మృతినొందిన దహనము చేసినట్టయిన సపిండులకు మూడురాత్రులు ఆశౌచము కలుగును.

శ్లో. ఆదంతజన్మనస్సద్య ఆచూడాన్నైశికీ స్మృతా
త్రిరాత్రమావ్రతాదేశా ద్దశరాత్రమతఃపరమ్. ౧౬.

పండ్లు వచ్చుటకుపూర్వము బాలుడు మృతుడయిన జ్ఞాతులకు తత్క్షణము శుద్ధి. అదిమొదలు చూడాకర్మ చేయకపూర్వము చనిపోయిన జ్ఞాతుల కొకపగలును రాత్రియు నాశౌచము. చూడాకర్మ యయినతరువాత నుపనయనమునకుపూర్వము మృతి నొందిన మూడురాత్రులతో శుద్ధి. ఉపనయన మయినపిదప పదిరాత్రులు మైలయగును.

శ్లో. బ్రహ్మచారీగృహే యేషాం హూయతే చహుతాశనః
సంపర్కంచనకుర్వంతి నతేషాం సూతకంభవేత్. ౧౭.

బ్రహ్మచారికిని, నెవరింట నగ్ని వ్రేల్వబడునో వారికిని నాశౌచము గలవారితో సంపర్కము లేకున్న వారికిని మయిలయు లేదు.

శ్లో. సంపర్కాద్దూష్యతే విప్రో జననే మరణేతథా
సంపర్కాచ్చ నివృత్తస్య నప్రేతం నైవసూతకమ్. ౧౮.

బ్రాహ్మణుడు పుట్టువునందును చావునందును సంపర్కమువలన దూషింపబడును. సంపర్కము మానుకొన్నవానికి మయిలయు లేదు.

శ్లో. శిల్పినఃకారుకా వైద్యా దాసీదాసాశ్చనాపితాః
రాజానశ్శ్రోత్రియాశ్చైవ సద్యశ్శౌచాఃప్రకీర్తితాః. ౧౯.

శిల్పులు, (చిత్రములువ్రాత మొదలయినపనులు చేయువారు), వంటలు చేయువారు, వైద్యులు, దాసులు (స్త్రీలు పురుషులును), మంగలవాండ్రు, రాజులు, వేదము చదువుకొనుచున్నవారు తత్క్షణము శుద్ధిగలవారు.

శ్లో. సవ్రతిస్సత్రిపూతశ్చ ఆహితాగ్నిశ్చయోద్విజః
రాజ్ఞశ్చ సూతకం నాస్తి యస్య చేచ్ఛతి పార్థివః. ౨౦.

నియమముగలవాఁడును, యజ్ఞముచేఁ బవిత్రుఁడైనను, అగ్నిహోత్రము సంపాదించుకొన్నవాఁడును, రాజును రాజకీయని కార్యము లేక యుండఁగోరిన వానికి సూతకము లేనివారు.

శ్లో. ఉద్యతో నిధనే దానే ఆర్తో విప్రో నిమన్త్రితః
తథైవ ఋషిభిర్దృష్టం యథాకాలేన శుద్ధ్యతి. ౨౧.

యజ్ఞముచేయ నుద్యుక్తుఁడైయున్నవాఁడును, ఆపన్నుఁడైనవాఁడును, దానమిచ్చుటకు సిద్ధముగానుండువాఁడును, ఆపదయందుఁ జిక్కినవాఁడును, శ్రాద్ధమున భోక్తగ పిలువఁబడినవాఁడును, వీరందరు కాలశౌచము పట్టనివారలై, తత్క్షణము శుద్ధులగుదురని ఋషులు నిర్ణయించిరి.

శ్లో. ప్రసవే గృహమేధీ తు న కుర్యాత్సంకరం యది
దశాహాచ్ఛుధ్యతే మాతా త్వవగాహ్య పితా శుచిః. ౨౨.

గృహస్థుఁడు పురుడుపురుడు పురుటాలిని స్పృశింపకున్న స్నానముచే శుద్ధుఁడగును. ఆ స్త్రీ పదిదినములకు శుద్ధురాలగును.

శ్లో. సర్వేషాం శావమాశౌచం మాతాపిత్రోస్తు సూతకమ్
సూతకం మాతురేవ స్యాదుపస్పృశ్య పితా శుచిః. ౨౩.

సపిండుల కందఱకు పురిటియందు స్పృశ్యత లేదు. తండ్రికి స్నానమున శుద్ధి కలుగును. తల్లికి పదిదినములకు శుద్ధియగును.

శ్లో. యది పత్న్యాం ప్రసూతాయాం సంసర్గం కురుతే ద్విజః
సూతకం తు భవేత్తస్య యది విప్రః షడంగవిత్. ౨౪.

వేదము సాంగముగఁ జదివిన బ్రాహ్మణుఁడైనను ప్రసవమైన భార్యతో సంసర్గము చేసిన అతనికి సూతకము కలుగును.

శ్లో. సంపర్కాజ్జాయతే దోషో నాన్యో దోషోఽస్తి వై ద్విజే
తస్మాత్సర్వప్రయత్నేన సంపర్కం వర్జయేద్బుధః. ౨౫.

సంపర్కమువలన స్పృశింపతగమి సంభవించును గాని బ్రాహ్మణునియందు మఱియొక దోషము లేదు. కావున సర్వప్రయత్నములచేతను విద్వాంసుఁడు సంపర్కము విడువఁజనును.

శ్లో. వివాహోత్సవయజ్ఞేషు త్వంతరా మృతసూతకే
పూర్వసంకల్పితం ద్రవ్యం దీయమానం న దుష్యతి. ౨౬.

పెండ్లి, దేవోత్సవము, యజ్ఞము జరుగుచుండఁ నడుమ పురుడుగాని మైలగాని వచ్చిన పూర్వము వినియోగింపఁ దలంపఁబడ్డ పదార్థము దేవతలకు బ్రాహ్మణులకు నిచ్చిన దోషము లేదు.

శ్లో. అన్తరా తు దశాహస్య పునర్మరణజన్మనీ
తావత్స్యాదశుచిర్విప్రో యావత్తత్స్యాదనిర్దశమ్. ౨౭.

పతితనము లాచరింపవలసిన యాశౌచమునందును పురుషఘాతుకమైన మహాపాతకమైన వచ్చిన మొదటి యాశౌచము పదిరాత్రులు గడుచునంతకే నే యశుద్ధిగాని యుత్తరాశౌచములు లేవు.

శ్లో. బ్రాహ్మణార్థే విపన్నానాం బందిగోగ్రహణేతథా
ఆహవేషువిపన్నానా మేకరాత్రమశౌచకమ్. ౨౮.

బ్రాహ్మణుల ప్రాణములు సంరక్షింప యత్నించి చచ్చినవారికిని, చెరపెట్టఁబడిన స్త్రీలను, పట్టఁబడిన యావులను విడిపింపబోయి చచ్చినవారికిని, యుద్ధమున మరణము నొందినవారికిని నొకరాత్రి యాశౌచము.

శ్లో. ద్వావిమౌ పురుషౌలోకే సూర్యమండలభేదినౌ
పరివ్రాడ్యోగయుక్తశ్చ రణేచాభిముఖోహతః. ౨౯.

యోగాభ్యాసయుతుఁడైన సన్యాసమును చేసిన సన్యాసియు, యుద్ధమున నెదురై మృతి నొందినవాఁడు, నీయిద్దరు సూర్యబింబమండలము భేదించి బ్రహ్మలోకముం బొందుదురు.

శ్లో. యత్రయత్రహతశ్శూరశ్శత్రుభిః పరివేష్టితః
అక్షయాంల్లభతేలోకాన్ యదిక్లీబం నభాషతే. 30.

శూరుఁడు శత్రువులచే నావరింపఁబడి భయము దెలుపు పలుకులాడకుండ చంపఁబడిన నాశము లేని పుణ్యలోకములఁ బొందును.

శ్లో. యస్తుభగ్నేషు సైన్యేషు విద్రవత్సు సమంతతః
పరిత్రాతుం యదాగచ్ఛేత్సచక్రతు ఫలంలభేత్. 3౧.

ఏవీరుఁడు శత్రువు లాక్రమింపఁబడిన చెదరి పారిపోవు సైన్యముల రక్షింపవచ్చునో వాఁడు అశ్వమేధముఁ జేసిన పుణ్యము బొందును.

శ్లో. యస్యచ్ఛేదక్షతంగాత్రం శరముద్గరయష్టిభిః
దేవకన్యాస్తుతం వీరం హరంతిరమయంతిచ. 3౨.

ఎవ్వనిశరీరము, బాణములు, గదలు, దుడ్లు మొదలగు నాయుధములచే నరుకుల దెబ్బలం జెందినదో వాని నప్సరస్త్రీలు వరించి యానందము నొందింతురు.

శ్లో. దేవాంగనాసహస్రాణి శూరమాయోధనేహతమ్
త్వరమాణాః ప్రధావంతి మమభర్తా మమేతిచ. 33.

యుద్ధమందు చంపఁబడిన శూరునింగూర్చి దేవస్త్రీలు వేలకొలఁది నామగఁడు నామగఁ డని త్వరతో పరుగెత్తుకొనివత్తురు.

శ్లో. యంయజ్ఞసంఘైస్తపసాచవిప్రా స్స్వర్గైషిణోవాత్రయథైవయాంతి
క్షణేనయాంత్యేవహితత్రవీరాః ప్రాణాన్సుయుద్ధేషుపరిత్యజంతః. 3౪.

కోరికలేనివారైన, స్వర్గము కోరినవారయిన, యజ్ఞములు చేసి తపము లొనర్చియు ఏపుణ్యలోకము నేవిధమునఁ జెందుచున్నారో ఆలోకము నట్లు యుద్ధమునందు ప్రాణములు విడిచిన వీరులును క్షణమున నే పొందుదురు.

గోరిచిన రాత్రులక్కు గితురును. చచ్చిన నచ్చరలతో సంయోగము లభించును. కావున యుద్ధమున మారణము నందుటను క్షణమున నశించు న్యవనపుటుగల యీ దేహమునిూది చింతయేల ?

శ్లో. లలాటదేశేరుధిరం స్రవత్తు యస్యాహవేతు ప్రవిశేచ్చ వక్త్రమ్
తత్సోమపానేన కిలాస్య తుల్యం సంగ్రామయజ్ఞే విధివత్ప్రదిష్టమ్.

నొసటిపై శస్త్రమున విద్ధంబడిన యుద్ధమున మొకసారటన నొసటనుండి జారిన రక్తము నోట బడిన నాయజ్ఞమందు సోమపానముతో సమము నిచ్చును.

శ్లో. అనాథం బ్రాహ్మణం ప్రేతం యేవహంతి ద్విజాతయః
పదేపదేయజ్ఞఫలమానుపూర్వ్యాల్లభంతి తే. ౩౭.

బ్రాహ్మణులు దిక్కు మాలిన బ్రాహ్మణుని శవము మోసుకొనిపోయిన యడుగడుగున యజ్ఞఫలముం బొందుదురు.

శ్లో. నతేషామశుభం కించిత్ పాపంవా శుభకర్మణామ్
జలావగాహనాత్తేషాం సద్యశ్శౌచం విధీయతే. ౩౮.

అటువంటి పని చేసినవారికి కీడుగాని పాపముగాని లేదు. వారు స్నానము చేసినతోడనే శుద్ధి నొందుదురు.

శ్లో. అసగోత్రమబంధుంచ ప్రేతీభూతం ద్విజోత్తమమ్
వహిత్వాచ దహిత్వాచ ప్రాణాయామేన శుద్ధ్యతి. ౩౯.

జ్ఞాతులు చుట్టములును లేని బ్రాహ్మణుని శవము మోచి దహనము చేసినవారు, ప్రాణాయామంబున శుద్ధులగుదురు.

శ్లో. అనుగమ్యేచ్ఛయా ప్రేతం జ్ఞాతిమజ్ఞాతిమేవవా
స్నాత్వాసచేలం స్పృష్ట్వాగ్నిం ఘృతంప్రాశ్య విశుద్ధ్యతి. ౪౦.

చుట్టమైన, చుట్టము కానివానినైన చనిపోయినవానిని తీసికొనిపోవునపుడు కూడ వెడలినవారు దాపట్టులతో స్నానము చేసి యగ్నిని స్పృశించి ఘృతప్రాశనముచేసి శుద్ధినొందును.

శ్లో. క్షత్రియంమృతమజ్ఞానాద్బ్రాహ్మణో యోనుగచ్ఛతి
ఏకాహమశుచిర్భూత్వా పంచగవ్యేన శుద్ధ్యతి. ౪౧.

బ్రాహ్మణు డజ్ఞానంబున క్షత్రియుని శవమునకుఁ బోయిన నొకదిన మాశౌచముపట్టి పంచగవ్యము పుచ్చుకొన్న శుద్ధుఁడగును.

శ్లో. శవంచ వైశ్యమజ్ఞానాద్బ్రాహ్మణో యోనుగచ్ఛతి
కృత్వాశౌచం ద్విరాత్రంచ ప్రాణాయామాన్ షడాచరేత్. ౪౨.

వైశ్యశవముతోఁ జనిన రెండురాత్రు లాశౌచముపట్టి యాఱు ప్రాణాయామము లాచరించిన శుద్ధుఁడగును.

శ్లో. ప్రేతీభూతం తు యశ్శూద్రం బ్రాహ్మణో జ్ఞానదుర్బలః
అనుగచ్ఛేన్నీయమానం త్రిరాత్రమశుచిర్భవేత్. ౪౩.

శ్లో. త్రిరాత్రేతు తతః పూర్ణే నదీంగత్వా సముద్రగాం
ప్రాణాయామశతంకృత్వా ఘృతంప్రాశ్య విశుధ్యతి. ౪౪.

శూద్రశవముతోఁ జనిన మూఢబ్రాహ్మణుఁ డాశౌచము పట్టి సముద్రగామినియగు నదియందు స్నానముచేసి నూరు ప్రాణాయామంబు లాచరించి నేయి ప్రాశనచేసిన శుద్ధుఁడగును.

శ్లో. వినివర్త్య యదా శూద్రా ఉదకాంత ముపస్థితాః
ద్విజై స్తదానుగంతవ్యా ఏషధర్మస్సనాతనః. ౪౫.

శూద్రులు వృశులకు ఉదకమిచ్చి యాశౌచము పరిహరించుకొనినప్పుడు వారిని బ్రాహ్మణులు చేరి మాటాడవచ్చు ననునది శాశ్వతమయిన ధర్మము.

తృతీయాధ్యాయము సంపూర్ణము.

ప్రాయశ్చిత్త కాండము.

చతుర్థాధ్యాయము.

శ్లో. అతిమానాదతిక్రోధా త్స్నేహాద్వా యదివాభయాత్
ఉద్బధ్నీయాత్స్త్రీపుమాన్వాగతి రేషావిధీయతే. ౧.

శ్లో. పూయశోణిత సంపూర్ణే త్వాంధేతమసిమజ్జతి
షష్టిర్వర్ష సహస్రాణి నరకం ప్రతిపద్యతే. ౨.

స్త్రీయైన పురుషుఁడయిన మానభంగమువలనఁగాని, యతికోపావేశమువలనఁగాని, యతిస్నేహమువలనఁగాని, యతిభయమువలనఁగాని యురిపెట్టుకొని చచ్చిన, వారు దుర్గంధరక్తముతో నిండిన యంధతమసమను పేరుగల నరకమున నఱువదివేలేండ్లుందురు

శ్లో. నాశౌచం నోదకంనాగ్నిం నాశ్రుపాతం చకారయేత్ ౩.

వీరికి ఆశౌచముపట్టుట, యుదకమిచ్చుట, దహనము కన్నీరువిడుచుట మొదలుగాఁగల పనులు చేయరాదు.

శ్లో. వోఢారోగ్ని ప్రదాతారః పాశచ్ఛేద కరాస్తథా
తప్తకృచ్ఛ్రేణ శుధ్యంతీ త్యేవమాహ ప్రజాపతిః. ౪.

వీరిని మోచువారు, దహనము చేయువారు, నురిత్రాటిని కోసెడువారును, తప్తకృచ్ఛ్రముఁ* జేసిన శుద్ధులగుదురని చతుర్ముఖుండు చెప్పెను.

---

* (మూడుదినములు వేడినీరును, మూడుదినములు వేడిపాలును, మూడుదినములు వేడినేయియును, త్రావి మూఁడుదినము లుపవసించుట తప్తకృచ్ఛ్రము).

శ్లో. గోభిస్తు తంతథోద్బద్ధం బ్రాహ్మణేన తు ఘాతితం
సంస్పృశంతి తు యే విప్రా వోఢారశ్చాగ్నిదాహకాః
అన్యే యే చానుగంతారః పాశచ్ఛేదకరాశ్చ యే.
తప్తకృచ్ఛ్రేణ శుద్ధాస్తే కుర్యుర్బ్రాహ్మణభోజనమ్
అనడుత్సహితాం గాంచ దద్యుర్విప్రాయ దక్షిణామ్. ౬.

గోవులచేతను బ్రాహ్మణునిచేతను జంపఁబడినవారిని నురిపెట్టి చంపఁబడినవానిని స్పృశించువారు మోచినవారు దహనము చేయువారు కూడఁజనువారు నురిత్రాడు గోయువారలును తప్తకృచ్ఛ్రముఁజేసి బ్రాహ్మణులకన్నము పెట్టి వృషభముతోఁగూడిన యావును దానముచేసిన శుద్ధులగుదురు.

శ్లో. సంసర్గమాచరేద్విప్రః పతితాదిష్వకామతః
పంచాహం వా దశాహం వా ద్వాదశాహమథాపి వా. ౭.
మాసార్ధం మాసమేకం వా మాసద్వయమథాపి వా
అబ్దార్ధమబ్దమేకం వా తదూర్ధ్వం చైవ తత్సమః. ౮.

మనుష్యుఁడు పతితులు మొదలగువారితోఁ గ్రామాదికమ్ములఁ బ్రయాణము చేయుట, కూర్చుండుట, శయనించుట మొదలగు సంపర్కము, ఐదు, పది, పండ్రెండు దినములు, నెల, అరనెల, రెండునెలలు, అరసంవత్సరము కొంచెము తక్కువ సంవత్సరము చేసిన, క్రింద చెప్పఁగల ప్రాయశ్చిత్తము నాచరింపవలయును. సంవత్సరముకంటె నెక్కువకాలము సంపర్కము చేసిన పతితునితో సమానుఁడే.

శ్లో. త్రిరాత్రం ప్రథమే పక్షే ద్వితీయే కృచ్ఛ్రమాచరేత్
తృతీయే చైవ పక్షే తు కృచ్ఛ్రం సాంతపనం చరేత్. ౯.

మొదటిపక్షమున త్రిరాత్రకృచ్ఛ్రము (మూడుదినములు భుజింపకుండుట) చేయవలెను. రెండవపక్షమున, ప్రాజాపత్యము, (మూడుదినము లుదయంబున మూడుదినము లస్తమయంబునను భుజించి మూడుదినము లడుగక దొరికిన యన్నముదిని మూడుదినము లుపవసించుట) జరుపవలయును. మూడవపక్షమున, సాంతపనకృచ్ఛ్రము (గోవుయొక్క మూత్రము, గోమయము, పాలు, పెరుగు, నేయి, దర్భజలము, వీని నాలుగురోజులు భుజించి సప్తమదినమున నుపవసించుట) చేయఁదగును.

శ్లో. చతుర్థే దశరాత్రం స్యాత్పరాకః పంచమే మతః
కుర్యాచ్చాంద్రాయణం షష్ఠే సప్తమే త్వైందవద్వయం. ౧౦.

నాల్గవపక్షమున పదిదినము లుపవాసము చేయవలయును ఐదవపక్షమున పరాకకృచ్ఛ్రము. (మనోనియమముగలిగి యితరచింతలేక పండ్రెండుదినము లుపవసించుట) చేయనగును. ఆఱవపక్షమున చాంద్రాయణము (దీనిలక్షణము గ్రంథకర్త ముందుగఁజెప్పఁగలఁడు) చేయనది. సప్తమపక్షమున రెండుచాంద్రాయణము లాచరింపవలయును.

శ్లో. [illegible] ॥ ౧౧.

ఎనిమిది పక్షమున [illegible] లేను.

శ్లో. ఋతుస్నాతాతు యానారీ భర్తారం నోపసర్పతి
సామృతా నరకం యాతి విధవా చ పునః పునః ॥ ౧౨.

ఏ స్త్రీ ఋతుస్నానము చేసి భర్తను [illegible] యా స్త్రీ మృతినొంది నరకమునొంది పెక్కు జన్మంబుల విధవ యగును.

శ్లో. ఋతుస్నాతాంతు యోభార్యాం సన్నిధౌ నోపగచ్ఛతి
ఘోరాయాం భ్రూణహత్యాయాం యుజ్యతే నాత్ర సంశయః ॥ ౧౩.

ఏ పురుషుఁడు రోగిగాక సమీపమున నుండి ఋతుస్నానము చేసిన భార్యతో సంగమించఁడో వాఁడు భయంకరమగు శిశుహత్యయను పాపమున మునుంగును. ఈయర్థమున సంశయము లేదు.

శ్లో. దరిద్రం వ్యాధితం మూర్ఖం భర్తారం యావమన్యతే
సాశునీజాయతే మృత్వా సూకరీచ పునః పునః ॥ ౧౪.

పేదవాఁడని, రోగియని, తెలివితేలివాఁడని భర్తనవమానించిన స్త్రీ మృతినొంది కుక్కయు పందియునై మఱిమఱియుం బుట్టును.

శ్లో. పత్యౌజీవతి యానారీ ఉపోష్యవ్రతమాచరేత్
ఆయుష్యంహరతే భర్తుః సానారీ నరకం వ్రజేత్ ॥ ౧౫.

ఏ స్త్రీ పతి బ్రతికియుండఁగా నతని శుశ్రూష నుపేక్షించి నోములు నుపవాసములు చేయునో యా స్త్రీ భర్త యాయువు హరించును. నరకమును బొందును.

శ్లో. అపృష్ట్వాచైవ భర్తారం యానారీకురుతేవ్రతమ్
సర్వంతద్రాక్షసాన్గచ్ఛే దిత్యేవం మనురబ్రవీత్ ॥ ౧౬.

భర్త యనుమతిని పొందక యే స్త్రీయైన వ్రతము చేసిన నదియంతయు రాక్షసులం జెందునని మనువు చెప్పెను.

శ్లో. బాంధవానాంసజాతీనాం దుర్వృత్తంకురుతేతుయా
గర్భపాతంచయాకుర్యాన్నతాం సంభాషయేత్క్వచిత్ ॥ ౧౭.

ఏ స్త్రీయైన చుట్టములకు జ్ఞాతులకు విషముపెట్టుట మొదలయిన చెడుపనులు చేయునో గర్భపాతము చేసికొనునో యట్టిదానితో సంభాషింపరాదు.

శ్లో. యత్పాపం బ్రహ్మహత్యాయాం ద్విగుణం గర్భపాతనే
ప్రాయశ్చిత్తం నతస్యాస్సి తస్యాస్త్యాగోవిధీయతే ॥ ౧౮.

బ్రహ్మహత్యవలన కలుగుపాపమునకు రెండంతలు పాపము గర్భపాతము చేసికొనుటవలన కలుగును. కావున నాపాపమునకు ప్రాయశ్చిత్తము లేదు. దానిని విడుచుట విహితము.

శ్లో. న కార్యమావసథ్యేన నాగ్నిహోత్రేణ వా పునః
స భవేత్కర్మచండాలో యస్తుధర్మపరాఙ్ముఖః. ౧౯.

ఎవ్వఁడు, అగ్నిచేను నగ్నిహోత్రాదికర్మలచేతను నీలోకమున నుండునో? పరలోకమున ఫలమున్నదో లేదో తెలియఁగలను. అని నాస్తికుఁడై ధర్మములను విముఖుఁడగుచున్నాఁడో వాఁడు కర్మచే చండాలుఁ డగును.

శ్లో. ఓఘవాతాహృతం బీజం యస్య క్షేత్రే ప్రరోహతి
స క్షేత్రీ లభతే బీజం న బీజీ భాగమర్హతి. ౨౦.

జలప్రవాహమువలనగాని, పెనుగాలివలనగాని, కొట్టుకొనివచ్చిన విత్తనము ఎవని క్షేత్రమున మొలచునో యా క్షేత్రస్వామి యాబీజము ఫలమునందును, బీజస్వామికి భాగము లేదు.

శ్లో. తద్వత్పరస్త్రియాః పుత్రౌ ద్వౌ స్మృతౌ కుండగోళకౌ
పత్యౌ జీవతి కుండస్స్యాన్మృతే భర్తరి గోళకః. ౨౧.

అట్లే పరస్త్రీయందు కనఁబడిన కుండగోళకులు క్షేత్రపతియొక్క పుత్రులే యగుచున్నారు. వారిలో క్షేత్రవంతుఁడు బ్రతికియుండ జారునివలనం బుట్టినకొడుకు కుండుఁడు. క్షేత్రి చనిపోయినపిదప జారునివలన బుట్టినవాఁడు గోళకుఁడు.

శ్లో. ఔరసః క్షేత్రజశ్చైవ దత్తః కృత్రిమకస్సుతః. ౨౧.

పెండ్లాడినభార్యయందు తాను గన్నకొడుకు ఔరసుఁ డనఁబడును. మృతుఁడు నపుంసకుఁడు, రోగి, వీరిలోనే వానియొక్కటైన స్వవర్గముచే నియమింపఁబడిన భార్యయందు నితరునివలనఁ బుట్టినకొడుకు క్షేత్రజుఁడని చెప్పఁబడును.

శ్లో. దద్యాన్మాతా పితా వాపి స పుత్రో దత్తకస్స్మృతః. ౨౨.

తల్లియైన తండ్రియైన నిచ్చినవాఁడు దత్తుఁడు. లగవివేకము గలవాఁడు పుత్రుఁడుగఁ జేర్చుకోఁబడిన, వాఁడు కృత్రిముఁ డగును.

శ్లో. పరివిత్తిః పరివేత్తా యయా చ పరివిద్యతే
సర్వే తే నరకం యాంతి దాతృయాజకపంచమాః. ౨౩.

అన్న పెండ్లి చేసికొనకుండ పెండ్లాడిన తమ్ముఁడు పరివేత్త. అట్టియన్న పరివిత్తి. అట్టితమ్ముని వివాహము చేసికొన్న స్త్రీ పరివేదని. దానినిచ్చు తండ్రి మొదలగువారు అట్టిపెండ్లి చేయించువాఁడు ఈయైదుగురు నరకమునుబొందుదురు.

శ్లో. ద్వౌ కృచ్ఛ్రౌ పరివిత్తేస్తు కన్యాయాః కృచ్ఛ్ర ఏవ చ
కృచ్ఛ్రాతికృచ్ఛ్రౌ దాతుశ్చ హోతా చాంద్రాయణం చరేత్. ౨౪.

పరివిత్తియు, పరివేత్తయు, రెండుకృచ్ఛ్రములు. కన్య యొకకృచ్ఛ్రము. ఇచ్చినవాఁడు కృచ్ఛ్రాతికృచ్ఛ్రము. (ఇరువదియొకదినములు పాలుత్రావి యుండుట) యాజకుఁడు చాంద్రాయణము చేయవలయును.

శ్లో. కుబ్జవామనషండేషు గద్గదేషు జడేషు చ ।
జాత్యంధే బధిరే మూకే నదోషః పరివేదనే. ౨౫.

అన్న, మఱుఁగుజ్జువాఁడు, మిక్కిలి పొట్టివాఁడు, నపుంసకుఁడు, నత్తిగొట్టివాఁడు, మందుఁడు, పుట్టుగ్రుడ్డివాఁడు, చెవిటివాఁడు, మూగవాఁడు గానిచో పెండ్లిలేకున్న తమ్ముఁడు పెండ్లాడినఁ దోషము లేదు.

శ్లో. పితృవ్యపుత్రస్సాపత్న్యః పరనారీసుతస్తథా
దారాగ్నిహోత్రసంయోగే నదోషః పరివేదనే. ౨౬.

పితృసోదరునికొడుకు, సవతితల్లికొడుకు, పెంచుకోఁబడినవాఁడు, వీరు పెద్దవారై పెండ్లి లేకుండినను, తమ్ముఁడు పెండ్లాడినను, అగ్నుల సంపాదించినను దోషము లేదు.

శ్లో. జ్యేష్ఠభ్రాతా యదాతిష్ఠేదాధానం నైవ కారయేత్
అనుజ్ఞాతస్తుకుర్వీత శంఖస్యవచనంయథా. ౨౭.

జ్యేష్ఠభ్రాత యాధానములేకున్న తమ్ముఁడాధానము చేయరాదు. అన్న సమ్మతినొంది యగ్నుల సంపాదించుకొనఁ జనునని శంఖుఁడు చెప్పెను.

శ్లో. నష్టే మృతే ప్రవ్రజితే క్లీబేచ పతితే పతౌ
పంచస్వాపత్సు నారీణాం పతిరన్యో విధీయతే. ౨౮.

పతి దేశాంతరము వెడలి వార్త తెలియకున్న, మృతినొందిన, సన్యసించిన, నపుంసకుండయిన, పాపియైన నీ యైదాపదములయందును స్త్రీలకు వేరొకపతి విధియింపఁబడుచున్నాఁడు.

శ్లో. మృతేభర్తరి యానారీ బ్రహ్మచర్యే వ్యవస్థితా
సామృతా లభతేస్వర్గం యథాతే బ్రహ్మచారిణః. ౨౯.

ఏ స్త్రీ పెనిమిటి మృతినొందిన మఱలవివాహమాడక బ్రహ్మచర్యము చేయునో యా స్త్రీ మృతినొంది బ్రహ్మచారులవలె స్వర్గముఁ జెందుచున్నది.

శ్లో. తిస్రఃకోట్యోర్ధకోటీచ యానిలోమానిమానుషే
తావత్కాలంవసేత్స్వర్గే భర్తారం యానుగచ్ఛతి. ౩౦.

మనుష్యునియందు మూడుకోట్లు నేఁబదిలక్షలు లోమములుండును. పెనిమిటి చనిపోయిన సహగమనము చేసిన స్త్రీ యన్నివేల సంవత్సరములు స్వర్గమున నివసించును.

శ్లో. వ్యాళగ్రాహీయథావ్యాళం బలాదుద్ధరతేబిలాత్
ఏవం స్త్రీపతిముద్ధృత్య తేనైవ సహమోదతే. ౩౧.

పాములవాఁడు బలిమిని కలుగునుండి పామును పైకి లాగులాగున ననుగమన మొనర్చిన స్త్రీ భర్తను పాపముక్తునిఁ జేసి వానితోఁగూడ నానందము నొందును.

చతుర్థాధ్యాయము సంపూర్ణము.

పంచమాధ్యాయము.

శ్లో. వృకశ్వాన సృగాలాద్యైర్దష్టో యస్తు ద్విజోత్తమః
స్నాత్వా జపేత్స గాయత్రీం పవిత్రాం వేదమాతరం. ౧.

తోడేలు, కుక్క, నక్క, మొదలయినవి కఱచిన బ్రాహ్మణుఁడు స్నానము చేసి వేదమాతయగు గాయత్రిని జపింపవలయును.

శ్లో. గవాం శృంగోదకే స్నానం మహానద్యాస్తు సంగమే
సముద్రదర్శనాద్వాపి శునాదష్టశ్శుచిర్భవేత్. ౨.

కుక్క కఱచినవాఁడు శక్తిమంతుఁడయిన, ఆవుకొమ్ములలో పూరించిననీట స్నానము, మహానది సంగమించుస్థలమున స్నానము, సముద్రము చూచుట వీనిలో నేనిచేతనైన శుద్ధినొందును.

శ్లో. వేదవిద్యావ్రతస్నాతశ్శునాదష్టో ద్విజో యది
సహిరణ్యోదకే స్నాత్వా ఘృతం ప్రాశ్య విశుద్ధ్యతి ౩.

వేదము చదివి స్నాన, వ్రతములు ముగించినట్టి స్నానము చేసినవాఁడు కుక్క కఱచిన బంగారమునుంచిననీట స్నానము చేసి నేయి త్రావిన శుద్ధుఁడగును.

శ్లో. సవ్రతస్తు శునాదష్టో యస్త్రిరాత్ర ముపావసేత్
ఘృతం కుశోదకం పీత్వా వ్రతశేషం సమాపయేత్. ౪.

చాంద్రాయణము మొదలగు వ్రతములు చేయువాఁడు కుక్క కఱచిన మూఁడురాత్రులుపవాసము చేసి నాల్గవదినమున నేయియు, దర్భనీరును, త్రావి పిమ్మట మిగిలినవ్రతము ముగింపవలయును.

శ్లో. అవ్రతస్సవ్రతో వాపి శునాదష్టో భవేద్ద్విజః
ప్రణిపాతాద్భవేత్పూతో విప్రైశ్చక్షుర్నిరీక్షితః. ౫.

వ్రతముగలవాఁడయిన, లేనివాఁడయిన, కుక్క కఱచిన బ్రాహ్మణుఁడు విప్రులకు మ్రొక్కి వారిచేఁ జూడఁబడుటచే పవిత్రుఁడగును.

శ్లో. శునాఘ్రాతావలీఢస్య నఖైర్విలిఖితస్య చ
అద్భిః ప్రక్షాళనం ప్రోక్త మగ్నినాభూరితాపితమ్. ౬.

కుక్క మూర్కొనినను, నాకినను, గోళ్లంగీకినను, ఆచోటు మృత్తికగలిసిన నీటితోఁ గడిగి నిప్పుతోఁ గాచిన శుద్ధి గలుగును.

శ్లో. శునా తు బ్రాహ్మణీ దష్టా జంబుకేన వృకేణ వా
ఉదితం గ్రహనక్షత్రం దృష్ట్వా సద్యశ్శుచిర్భవేత్. ౭.

తోడేలుగాని, నక్కగాని, కఱచిన బ్రాహ్మణస్త్రీ రాత్రియందుదయించిన గ్రహములను నక్షత్రములను జూచినక్షణమున శుద్ధిఁజెందును.

శ్లో. కృష్ణపక్షే యథా సోమో నస్సృశ్యేత కదాచన
యామాంవిశేం ప్రజాతేసోదు స్తాందిశేం వావలోకయేత్. ౯.

బహుళపక్షమునందైన, మేఘావరణమున చంద్రుడు కానరాకుండినను నతడు వుండినట్లు యెంచవలయును.

శ్లో. అసద్బ్రాహ్మణికే గ్రామే శునాదష్టో ద్విజోత్తమః
వృషం ప్రదక్షిణీకృత్య సస్నాత్వా శుచిర్భవేత్. ౯.

బ్రాహ్మణుడు లేని గ్రామంబున కుక్కచే కరచిన బ్రాహ్మణుడు వృషభమునకు ప్రదక్షిణము చేసి స్నానము చేయుగా నే పవిత్రుడగును.

శ్లో. చండాలేన శ్వపాకేన గోభిర్విప్రైర్హతో యది
ఆహితాగ్నిర్మృతో విప్రో విషేణాత్మహతో యది. ౧౦.

చండాలుని చేతనైన (శూద్రునివలన బ్రాహ్మణస్త్రీయందు బుట్టినవాడు) శ్వపాకుని చేతనైన * (సూతునకుగ్రయందు బుట్టినవాడు) గోవులచేత విప్రులచేత నాయుధము మొదలయినవాని చే జంపబడినట్టియు, తానే విషమ్రావి చచ్చినట్టియు నాహితాగ్నియగు బ్రాహ్మణుని సంవిహితశ్రౌతియమంత్రకమ్ముగ లౌకికాగ్నిచే దహనము చేయవలెను.

శ్లో. దహేయుర్బ్రాహ్మణం విప్రో లౌకికాగ్నౌ మంత్రవర్జితం
స్పృష్ట్వా వోఢ్వా చ దగ్ధ్వా చ సపిండేషు చ సర్వదా. ౧౧.

శ్లో. ప్రాజాపత్యం చరేత్పశ్చా ద్విప్రాణామనుశాసనాత్. ౧౧½.

ఈశవమును తాకినను మోచినను దహనము చేసినను వారు బ్రాహ్మణుల సమ్మతినొంది శుద్ధికయి ప్రాజాపత్యకృఛ్రమాచరింపవలయును.

శ్లో. దగ్ధాస్థీని పునర్గృహ్య క్షీరైః ప్రక్షాళ్య యోద్విజః
పునర్దహేత్తాన్యగ్నౌ తు స్వమంత్రేణ పృథక్పృథక్. ౧౨½.

కాల్పబడిన యాయెముకలంగొని పాలతో గడిగి శ్రౌతాగ్నిచే కల్పమునందు చెప్పబడిన మంత్రములతో మరల దహనము చేయవలెను.

శ్లో. ఆహితాగ్నిర్ద్విజః కశ్చి త్ప్రవసన్కాలచోదితః
దేహనాశమనుప్రాప్త స్తస్యాగ్నిర్వసతేగృహే. ౧౩½.

ప్రేతాగ్నిహోత్ర సంస్కార శ్శ్రూయతామృషిపుంగవాః
కృష్ణాజినం సమాస్తీర్య కుశైస్తు పురుషాకృతిమ్. ౧౪½.

శ్లో. షట్చతాని శతం చైవ పలాశానాంచ వృంతతః
చత్వారింశచ్ఛిరే దద్యా ద్దశకంఠే తు విన్యసేత్. ౧౫½.

---

* బ్రాహ్మణస్త్రీయందు క్షత్రియునికి బుట్టినవాడు, సూతుడనబడును. శూద్రస్త్రీయందు క్షత్రియునికి బుట్టిన స్త్రీ ఉగ్ర యనబడను.

శ్లో. [illegible]
[illegible] దేశాంతర [illegible]. ౧౬.
[illegible] మే [illegible] విన్యసేత్
[illegible] ౧౭.

[illegible] ఆతని యగ్ని [illegible] సంస్కారము చేయువిధము [illegible] వినుము. [illegible]

శ్లో. [illegible]
[illegible] ౨౦.

[illegible] ము, [illegible], [illegible] కంటము, [illegible] ముక్కు [illegible] బంగారు [illegible] కలు [illegible].

శ్లో. అగ్నిహోత్రా [illegible] త [illegible]
అ [illegible] స్వర్గాయలోకాయ స్వాహేంత్యకాహుతింన్యసేత్
ద [illegible] బాంధవః ౨౨.

[illegible] యిన, సోదరుఁడయిన, మఱియొక పుత్రుఁడైన, దానియందు వహ్నిహోత్రమునకు వాడు కొనువస్తువుల మిగతలేకుండనుంచి యితఁడు స్వర్గలోకము చెందుగాతయని యొక నేతి యాహుతి వ్రేల్వవలయును.

శ్లో. యథాదహనసంస్కార స్తథా కార్యం విచక్షణైః. ౨౩.

పిమ్మట కల్పమున చెప్పఁబడిన మంత్రములతో నేర్పన దహనము చేయవలయును.

శ్లో. ఈదృశేన తు విధినా ద్విజా స్స్వర్గలోక గతిర్ద్విజా
దహంతి యే ద్విజాన్ సంతు తే యాంతి పరమాంగతిమ్.
అన్యథా కుర్వతే కర్మ త్వాత్మబుద్ధ్యా ప్రమోదితాః
భవంత్యల్పాయుష స్తేవై పతంతి నరకే౽శుచౌ. ౨౫.

ఇట్లొనర్చిన నా యాహితాగ్ని బ్రహ్మలోకమును బొందును. [illegible]
నాగు సద్గతిం జెందుదురు. తెలిసినవారైనను స్త్రీయుక్తముగ సంస్కారము చేసినవారల్ప
యుష్కము గలవారై యపవిత్రమగు నరకమునం బడుదురు.

పంచమాధ్యాయము సంపూర్ణము.

ప్రాయశ్చిత్తకాండము.

షష్ఠాధ్యాయము.

శ్లో. అతః పరం ప్రవక్ష్యామి ప్రాణిహత్యాసు నిష్కృతిమ్
పరాశరేణ పూర్వోక్తాం మన్వర్థేపి చ విస్తృతామ్. ౧.

అనంతరము ప్రాణివధంబులయందు ప్రాయశ్చిత్తమును జెప్పెదను. అవి వృద్ధపరాశరునిచేత
పూర్వము చెప్పినవియు మనుస్మృతియందును విస్తరించినవి యై.

శ్లో. క్రౌంచసారసహంసాంశ్చ చక్రవాకం చ కుక్కుటమ్
జాలపాదం చ శరభ మహోరాత్రేణ శుధ్యతి. ౨.

క్రౌంచ, బెగ్గురు, హంస, జక్కవ, కోడి, జాలపాదము, శరభము, వీనిని చంపినవాడొక
పగలు రాత్రియు నుపవాసముండిన శుద్ధుడగును.

శ్లో. బలాకటిట్టిభౌ వాపి శుకపారావతావపి
అహింస్రకవిఘాతీ చ శుధ్యేతే నక్తభోజనాత్. ౩.

బలాకను, తీతువును, చిలుకను, పావురమును, పామును, మొసలిని చంపినవాడు పగ
లుపవసించిన శుద్ధిజెందును.

శ్లో. వృకకాకకపోతానాం శారితిత్తిరిఘాతకః
అంతర్జల ఉభేసంధ్యే ప్రాణాయామేన శుధ్యతి. ౪.

వృకమును, కాకిని, గువ్వను, గోరవంకను, తిత్తిరిని చంపినవాడు రెండు సంధ్యలం బ్రాణా
యామంబున శుద్ధిగాంచును.

శ్లో. గృధ్రశ్యేన శశాదానా ముకూకస్య చ ఘాతకః
అపక్వాశీ దినం తిష్ఠేత్ త్రికాలం మారుతాశనః. ౫.

గ్రద్ధ, డేగ, పావురము, గువ్వగూబ, వీనిచంపినవాఁడు పచ్చికాయలు పండ్లు నొకదినమున భుజించి యుండొకదినము నిరశనముగ నుపవసింపవలయును.

శ్లో. వల్గులీ టిట్టిభానాంచ కోకిలా ఖంజరీటకే
లావికారక్తపక్షేషు శుద్ధ్యతే నక్తభోజనాత్. ౬.

వల్గులి, టిట్టిభము, కోయిల, కాటుకపిట్ట, లావిక, రక్తపక్షము, వీనింజంపినవాఁడు రాత్రి భుజించిన శుద్ధుఁడగును.

శ్లో. కారండవచకోరాణాం పింగళా కురరస్యచ
భారద్వాజాదికం హత్వా శివపూజ్యా విశుద్ధ్యతి. ౭.

నీటికాకి, చకోరము, పింగళి, కురరము, భారద్వాజము, మొదలయినవానిం జంపినవాఁడు శివపూజవలన శుద్ధుఁడగును.

శ్లో. భేరుండచాషభాసాంశ్చ పారావతకపింజలౌ
పక్షిణాంచైవ సర్వేషామహోరాత్రమభోజనం. ౮.

భేరుండము, చాషము, భాసము, పారావతము, కపింజలము, మొదలయిన పక్షులన్నిటిలో నేనినైన వధించిన నొకయహోరాత్రము నుపవాసము విధింపఁబడుచున్నది.

శ్లో. హత్వా మూషికమార్జార నకులాన్ సర్పాజగరడుండుభాన్
కృసరం భోజయేద్విప్రాన్ లోహదండంచ దక్షిణా. ౯.

ఎలుక, పిల్లి, ముంగిస, సర్పము, కొండచిలువ, నీరుకట్టెపాము, వీనిలో నేనినైన చంపినవాఁడు బ్రాహ్మణులకు పులగము నుప్పు [illegible] అన్నము పెట్టి యినుపదండము దక్షిణయీయవలయును.

శ్లో. శింశుమారం తథా గోధాం హత్వా కూర్మాంచ శల్యకమ్
వృంతాకఫలభక్షీ వాప్యహోరాత్రేణ శుద్ధ్యతి. ౧౦.

నీటికోతి ఉడుము, తాబేలు, ఏదుపంది వీనిచంపినవాఁడు వృంతాకఫలములమాత్రము తిని యొకపగలు రాత్రియు నుండిన శుద్ధుఁడగును.

శ్లో. వృకజంబుక ఋక్షాణాం తరక్షుశ్వానసూతుకః
తిలప్రస్థం ద్విజే దద్యాద్వాయుభక్షో దినత్రయమ్. ౧౧.

తోడేలు, నక్క, ఎలుగు, చిరుతపులి, కుక్క, వీని చంపినవాఁడు మూఁడుదినము లుపవసించి బ్రాహ్మణునికొక కుంచెడునువ్వులు దానము చేయవలెను.

శ్లో. గజస్యచ తురంగస్య మహిషోష్ట్రనిపాతనే
ప్రాయశ్చిత్తమహోరాత్రం త్రిసంధ్యమవగాహనమ్. ౧౨.

ఏనుఁగు, గుఱ్ఱము, ఎనుము, గున్నపోతు, ఒంటె, వీనిచంపినవానికి మూఁడువేళలస్నానము చేసి పగలురాత్రియు నుపవాసము చేసిన శుద్ధి కలుగును.

శ్లో. తురంగంవాఖరంవాపి హత్వా చోష్ట్రంవ్యాఘ్రమంతథా ఘాతయేత్
శతం ధ్రువతే స త్రిరాత్రేణ విప్రాణాంతర్పణేనచ. ౧౩

లేడి, కోతి, సింగము చిఱుతపులి, పులి, వీనిని చంపినవాఁడు మూఁడు దినము లుపవాసముండి బ్రాహ్మణులకు సంతర్పణమొనర్చిన శుద్ధిఁజెందును.

శ్లో. వృకశ్వానశృగాలాంశ్చ హత్వా మార్జారనకులౌ తథా
అస్థాలకృష్ణమశ్నీయాత్ దహోరాత్రముపోష్యసః. ౧౪.

వృకము, కోఁతు, నక్క, మేక, కాకులు, వీనిఁ జంపినవాఁడొక నాఁడు రాత్రియు నుపోషణ మొనరించి దున్నక పండిన ధాన్యము నంటిన యన్నము తినవలెను.

శ్లో. ఏవంచ శ్వపదాన్హత్వా సర్వాన్ పక్షిగణానపి
అహోరాత్రోషితోభూత్వా జపేజ్జాతవేదసమ్. ౧౫.

ఇటు నాలుఁగుకాళ్ళ జంతువులనన్నిటిని పక్షిముల నన్నిటిని చంపినవాఁ డొక నాఁడు రాత్రియు భుజింపకుండి జాతవేదసమను మంత్రము జపింపవలయును.

శ్లో. శిల్పినంకారుకంశూద్రం స్త్రియంవాయస్తుఘాతయేత్
ప్రాజాపత్యద్వయంకృత్వా వృషైకాదశదక్షిణా. ౧౬.

చిత్రములు వ్రాయువాఁడు మొదలగు శిల్పులు, వంటవాండ్రు, శూద్రులు, ఆఁడువారు, వీరిని చంపినవారు, రెండు ప్రాజాపత్యము నాచరించి పదునొకండు ఎద్దుల దానము చేసిన శుద్ధులగుదురు.

శ్లో. వైశ్యంవాక్షత్రియంవాపి నిర్దోషం యోభిఘాతయేత్
సోతికృచ్ఛ్రద్వయంకుర్యాద్గో వింశత్యక్షిణాందదేత్. ౧౭.

నేరము లేని కోమటిని, రాజునైన చంపినవాఁడు రెండతికృచ్ఛ్రము నాచరించి యిరువది యావుల దానము చేయవలయును.

శ్లో. వైశ్యంశూద్రక్రియాసక్తం వికర్మస్థం ద్విజోత్తమమ్
హత్వాచాంద్రాయణంతస్య త్రింశద్గాశ్చైవదక్షిణాః. ౧౮.

శూద్రకృత్యములందగిలిన కోమటిని, మహాపాతకము నాచరించిన ద్విజుని, చంపినవాఁడు చాంద్రాయణమొనర్చి ముప్పదియావుల దానము చేయవలయును.

శ్లో. చండాలం హతవాన్కశ్చి ద్బ్రాహ్మణోయదికంచన
ప్రాజాపత్యం చరేత్కృచ్ఛ్రం గోద్వయం దక్షిణాందదేత్. ౧౯.

ఏ బ్రాహ్మణుడైన చండాలుని చంపిన ప్రాజాపత్యకృచ్ఛ్రము చేసి రెండావులదానము చేయవలయును.

శ్లో. క్షత్రియేణాపివైశ్యేన శూద్రేణైవేతరేణవా
[illegible] నిషేధంతివి. ౨౦.

రాజు, కోమటి, శూద్రుడు వీరుగాని, మఱియొకరుగాని, చండాలుని చంపిన కృచ్ఛ్రము
గముచేసిన శుద్ధుడౌను.

శ్లో. చోరశ్వపాకచండాలో విప్రేశాభిహతోయది
అహోరాత్రోషితస్స్నాత్వా పంచగవ్యేనశుధ్యతి. ౨౦

దొంగచేతను చండాలునిచేత శ్వపాకునిచేత దెబ్బతిన బ్రాహ్మణుడొకపగలు రాత్రియు
ఉపవసించి పంచగవ్యము పుచ్చుకొన్న శుద్ధుడగును.

శ్లో. శ్వపాక వాపిచండాలం విప్రస్సంభాషతేయది
ద్విజస్సంభాషణంకుర్యా త్సావిత్రీంతు సకృజ్జపేత్. ౨౧

బ్రాహ్మణుడు శ్వపాక చండాలురతో సంభాషించినయెడల సంభాషించుకొన్న బ్రాహ్మణుల
తో సంభాషణము చేసిన నొకసారి గాయత్రి జపించుటవలననైన శుద్ధుడగును.

శ్లో. చండాలైస్సహసుప్తంతు త్రిరాత్రముపవాసయేత్
చండాలైకపథంగత్వా గాయత్రీస్మరణాచ్ఛుచిః. ౨౩

చండాలునితో నేకశయ్యపరుండిన మూడుదినములు ఉపవసింపవలయును. చండాలునితో
నొకత్రోవనడచిన గాయత్రీజపించిన పవిత్రుడగును.

శ్లో. చండాలదర్శనేసద్య ఆదిత్యమవలోకయేత్
చండాలస్పర్శనేచైవ సచేలంస్నానమాచరేత్. ౨౪

చండాలుని చూచిన క్షణముననె సూర్యుని చూడవలెను. మాలవానితాకిన బట్ట
తో స్నానము చేయవలయును.

శ్లో. చండాలఖాతవాపీషు పీత్వాసలిలమగ్రజః
అజ్ఞానాచ్చైకభుక్తేన త్వహోరాత్రేణశుధ్యతి. ౨౫

మాలవాడు త్రవ్వించిన బావులనీరు తెలియక త్రావిన బ్రాహ్మణుడు, నొకపగలు భుజింప
కుండుటవలన శుద్ధుడగును. ఎఱిగి త్రావిన నొకపగలు రాత్రియు నుపవాసమువలన శుద్ధుడగును.

శ్లో. చండాలభాండసంస్పృష్టం పీత్వాకూపగతంజలమ్
గోమూత్రయావకాహార స్త్రిరాత్రాచ్ఛుద్ధిమాప్నుయాత్. ౨౬

మాలవాండ్రు కుండలు ముంచిన నూతినీరు త్రావినవాడు మూడుదినములు గోమూత్ర
ము యవలపిండియు భుజించుటచే శుద్ధుడగును.

శ్లో. చండాలఘటసంస్థంతు యత్తోయంపిబతిద్విజః
తత్క్షణాత్క్షిపతేయస్తు ప్రాజాపత్యంసమాచరేత్. ౨౭

మాలవానికుండయందున్న యుదకము తెలియంగ త్రావి యప్పుడే తెలిసి వమనము చేసికొన్న
ప్రాజాపత్యము చేయవలెను.

శ్లో. యదినోత్క్షిపతేతోయం శరీరేయస్యజీర్యతే
ప్రాజాపత్యంనదాతవ్యం కృచ్ఛ్రంసాంతపనంచరేత్. ౨౮

అట్లుగాక యాజలము జీర్ణమయిన సాంతపనకృచ్ఛ్రము నాచరింపవలెను.

శ్లో. చరేత్సాంతపనం విప్రః ప్రాజాపత్యమనంతరః
తదర్ధంతు చరేద్వైశ్యః పాదం శూద్రస్య దాపయేత్. ౨౯.

ఎప్పటికి యట్లే నిల్వయుంచిన బ్రాహ్మణుఁడు సాంతపనకృచ్ఛ్రమును, క్షత్రియుఁడు ప్రాజాపత్యమును, వైశ్యుఁడు దానిలో సగమును శూద్రుఁడు పాదభాగమును ప్రాయశ్చిత్తము చేసికొనవలయును.

శ్లో. భాండస్థమంత్యజానాంతు జలం దధి పయః పిబేత్
బ్రాహ్మణః క్షత్రియో వైశ్యః శూద్రశ్చైవ ప్రమాదతః.
బ్రహ్మకూర్చోపవాసేన ద్విజాతీనాంతు నిష్కృతిః
శూద్రస్య చోపవాసేన తథా దానేన శక్తితః. 3౦.

చాకలి మొదలగు నంత్యజాతులవారి పాత్రములయందున్న నీరు, పెరుగు, పాలు తెలియక త్రావిన బ్రాహ్మణుఁడు, రాజు, కోమటియు, బ్రహ్మకూర్చముతోఁ గూడిన యుపవాసమున శుద్ధులగుదురు. శూద్రుఁడు యథాశక్తి దానము చేతను నుపవాసము చేతను శుద్ధిఁజెందును.

శ్లో. భుంక్తేఽజ్ఞానాద్ద్విజశ్రేష్ఠశ్చండాలాన్నం కథంచన
గోమూత్రయావకాహారో దశరాత్రేణ శుధ్యతి. 3౨.

సద్బ్రాహ్మణుఁడు తెలియంగక యేవిధముచేతనైనను మాలవానియన్నము తిన్న గోమూత్రమును యవలపిండియును పదిదినములు భుజించుటచే శుద్ధిగాంచును.

శ్లో. ఏకైకం గ్రాసమశ్నీయాద్గోమూత్రం యావకస్యచ
దశాహం నియమస్థస్య వ్రతం తత్తు వినిర్దిశేత్. 33.

స్నానము మొదలగు నియమములుగలవాఁడు గోమూత్రముతోఁ వండిన యవాన్నము ప్రతిదినముకొక్కొక్క కబళము తినుచు పదిరోజులు వ్రతము చేయవలెను.

శ్లో. అవిజ్ఞాతస్తు చండాలో యస్య వేశ్మని తిష్ఠతి
విజ్ఞాతే తూపసన్నస్య ద్విజాః కుర్వంత్యనుగ్రహమ్. 3౪.

ఎవని యింటనయిన చండాలుఁడు తెలియఁబడక కొంతకాలముండెనా, నెఱింగివచ్చినవాని యందు బ్రాహ్మణులు దయచేయుదురు.

శ్లో. మునివక్త్రోద్గతాన్ ధర్మాన్ గాయంతో వేదపారగాః
పతంతముద్ధరేయుస్తం ధర్మజ్ఞాః పాపసంకరాత్. 3౫.

వేదములం దుదముట్టఁజదివి ధర్మముల నెఱింగినవారు మునిముఖములవలనఁ బుట్టిన ధర్మశాస్త్రము చదివి యాపాపమేదైనను ప్రాయశ్చిత్తము విధించి వాని రక్షింతురు.

శ్లో. దధ్నా చ సర్పిషా చైవ క్షీరగోమూత్రయావకమ్
భుంజీత సహ భృత్యైశ్చ త్రిసంధ్యమవగాహనమ్. 3౬.

అనుదినమును దాయింటివారందఱు ననుదినము మూడు వేళల స్నానములు చేయుచు గోమూత్రముతో వండిన యవాన్నమును పెరుగు, నెయ్యి, పాలు, పిదప వేర్వేఱుగ దాని తో మూడు మూడుదినములును పిమ్మట నొక్కొక్కదినము భుజింపవలయును.

శ్లో. త్ర్యహం భుంజీత సక్తూంశ్చ త్ర్యహం భుంజీత సర్పిషా
త్ర్యహం క్షీరేణ భుంజీత ఏకైకేన త్రిరాత్రకం. ౩౭.
భావదుష్టం నభుంజీత నోచ్ఛిష్టం క్రిమిదూషితం
దధిక్షీరస్య త్రిపలం పలమేకం ఘృతస్య తు. ౩౮.

అపవిత్రమయిన పాకమగా గాలియంటినది, వెంట్రుక, పురుగు మొదలగునవి పడినది, దూషితము తిన రాదు. పెరుగు పాలు వేర్వేఱుగ మూడుపలములు నేయి యొక పలము చొప్పున భుజింపవలెను.

శ్లో. భస్మనా శుధ్యతే శుద్ధి సుధాయోస్తామ్రకాంస్యయోః
జలశౌచేన వస్త్రాణాం పరిత్యాగేన మృణ్మయే. ౩౯.

రాగి, కంచును బూడిదచే శుద్ధములగును. బట్టలు తడుపుటచే శుద్ధములగును. మృణ్మయములు పారవేయవలెను.

శ్లో. కుసుంభ గుడ కార్పాస లవణం తైలసర్పిషీ
ద్వారే కృత్వా తు ధాన్యాని దద్యాద్వేశ్మని పావకం. ౪౦.

కుసుంభము, బెల్లము, ప్రత్తి, ఉప్పు, నూనె, నేయి వీని నన్నిటియును గొలుసుకొని ద్వారము నుంచి యాయింట నిప్పంటింపవలయును.

శ్లో. ఏవం శుద్ధస్తతః పశ్చాత్ కుర్యాద్బ్రాహ్మణతర్పణం
త్రింశద్గావో వృషశ్చైకం దద్యాద్విప్రేషు దక్షిణాం. ౪౧.

ఇట్లు శుద్ధినొంది పిమ్మట బ్రాహ్మణసంతర్పణము చేసి బ్రాహ్మణులకు ముప్పది యావులను నొక యెద్దును దక్షిణ యీయవలెను.

శ్లో. పునర్లేపనఖాతేన హోమజప్యేన శుద్ధ్యతి
ఆధారేణ చ విప్రాణాం భూమిదోషో న విద్యతే. ౪౨.

మఱియు, నాభూమి, కట్టబడినచోట నలుకుటచేతను, తవ్వవలసినచోట త్రవ్వుటచేతను, బ్రాహ్మణులు నివసించుటచేతను శుద్ధినొందును గాని కుండలవలె విసర్జింపఁజనదు.

శ్లో. చండాలైస్సహ సంపర్కం మాసం మాసార్ధమేవ వా
గోమూత్రయావకాహారో మాసార్ధేన విశుద్ధ్యతి. ౪౩.

పొరపాటుననయినను, పొరుగూరు వెడలునపుడయిన నెఱుంగమిచే మాలవాండ్రతో నెలసంపర్కము చేసిన నెలయును పక్షము సంపర్కము చేసిన పక్షమును గోమూత్రముతోడి యవాన్నము భుజించుటచే శుద్ధినొందును.

శ్లో. రజకీ చర్మకారీచ లుబ్ధకీ వేణుజీవినీ
చాతుర్వర్ణస్య చగృహే త్వవిజ్ఞాతాతు తిష్ఠతి. ౨౪.
జ్ఞాత్వాతు నిష్కృతింకుర్యా త్పూర్వోక్తస్యార్ధమేవతు
గృహదాహంనకుర్వీత శేషంసర్వం సమాచరేత్. ౨౫.

చాకలి, పాదరక్షలు కుట్టువాని స్త్రీ, ఎఱుకలసాని, మంగలిది, వీరిలో నెవతెయైన నాలుగు వర్ణములలో నెవరియింటనయిన నెఱుంగరాక యున్న తెలిసినపిమ్మట వెనుకచెప్పబడిన ప్రాయశ్చిత్తములో సగమే యాచరింపవలెను. ఇల్లు అంటింపనక్కరలేదు. మిగిలినదంతయు నాచరింపవలయును.

శ్లో. గృహస్యాభ్యంతరంగచ్ఛే చ్చండాలోయదికస్యచిత్
తమగారాద్వినిస్సార్య మృద్భాండంతు విసర్జయేత్ ౨౬.
రసపూర్ణంతు యద్భాండం నత్యజేత్తుకదాచన
గోమయేనతుసంమిశ్రై ర్జలైః ప్రోక్షేద్గృహంతథా. ౨౭.

చండాలుడు బ్రాహ్మణాదులలో నెవరియింటిలోనైనను జొరబడిన వాని యింట వెడల గొట్టి మృణ్మయములు తీసివేయవలెను. నేయి మొదలగు ద్రవ్యములునిండిన కుండలనెన్నడును విడువవలదు. గోమయముకలిపిననీళ్లతో గృహమంతయు కడుగవలెను.

శ్లో. బ్రాహ్మణస్యవ్రణద్వారే పూయశోణితసంభవే
క్రిమిరుత్పద్యతేయస్య ప్రాయశ్చిత్తంకథంభవేత్ ౨౮.
గవాంమూత్రపురీషేణ దధిక్షీరేణసర్పిషా
త్ర్యహంస్నాత్వాచపీత్వాచ క్రిమిదుష్టశ్శుచిర్భవేత్. ౨౯.

బ్రాహ్మణునకు వ్రణమున దుర్గంధరక్తము పుట్టి పురుగులు పెట్టిన, గోమయము, గోమూత్రము, పాలు, పెరుగు, నేయి వీనితో మూడుదినములు స్నానము చేసిన వీని సేవించిన శుద్ధుడగును.

శ్లో. క్షత్రియోపిసువర్ణస్య పంచమాషాన్ప్రదాపయేత్
గోదక్షిణాంతువైశ్యస్య హ్యుపవాసంవినిర్దిశేత్. ౩౦.

రాజు, బంగారు మయిదుమాషములయొక్క దానము చేసిన శుద్ధుడగును. కోమటి, యుపవాసముచేసి గోదానముచేసిన శుద్ధినొందును.

శ్లో. శూద్రాణాం నోపవాసస్స్యా చ్ఛూద్రోదానేనశుద్ధ్యతి. ౩౧.

శూద్రుడు ఉపవాసము చేయవలదు. దానము చేతనే పవిత్రుడగును.

శ్లో. అచ్ఛిద్రమితియద్వాక్యం వదంతిక్షితిదేవతాః
ప్రణమ్య శిరసాగ్రాహ్య మగ్నిష్టోమ ఫలంహితత్. ౩౨.

బ్రాహ్మణులు ప్రాయశ్చిత్తము సంపూర్ణమనువాక్యమును, మ్రొక్కి తలతో గైకొనునది. ఆవాక్య మగ్నిష్టోమముచేసిన ఫలమొసంగును.

శ్లో. జపచ్ఛిద్రం తపశ్ఛిద్రం యచ్ఛిద్రం యజ్ఞకర్మణి
సర్వం భవతి నిశ్ఛిద్రం బ్రాహ్మణైరుపపాదితమ్. ౨౨.
వ్యాధివ్యసనవిశ్రాంతే దుర్భిక్షే డామరే తథా
ఉపవాసో వ్రతం హోమో ద్విజసంపాదితాని వై. ౨౩.

జపము తపము యజ్ఞము మొదలగు వన్నిటియందలి లోపములు బ్రాహ్మణుల వాక్యముచేతనే పూర్తి గాం బడును. రోగము, అలయిక, కఱవు, శత్రుభీతులు మొదలగునవి కలిగిన నుపవాసము. వ్రతము, హోమము, బ్రాహ్మణులచే జేయింపవలెను.

శ్లో. అథవా బ్రాహ్మణాస్తుష్టాః సర్వం కుర్వంత్యనుగ్రహమ్
సర్వాన్ కామానవాప్నోతి ద్విజసంపాదితైరిహ. ౨౪.

ఇట్లు చేయించుచున్నను, బ్రాహ్మణులు సంతసించి, వారనుగ్రహించి యన్నికోరికలను కలుగజేయగలరు.

శ్లో. దుర్బలేఽనుగ్రహః ప్రోక్తస్తథా వై బాలవృద్ధయోః
అతోఽన్యథా భవేద్దోషస్తస్మాన్నానుగ్రహః స్మృతః. ౨౫.

బలహీనులను, బాలురను, వృద్ధులను, ననుగ్రహింపవచ్చును. ఇతరుల ననుగ్రహించిన దోషము సంభవించును గాన నట్లు చేయవలదు.

శ్లో. స్నేహాద్వా యది వా లోభాద్భయాదజ్ఞానతోఽపి వా
కుర్వంత్యనుగ్రహం యే తు తత్పాపం తేషు గచ్ఛతి. ౨౬.

ప్రేమచేతనైన, ద్రవ్యలోభముచేతనైన, భయముచేతనయిన, అజ్ఞానముచేతనయిన వారిని ననుగ్రహించినవారు ఆ పాపమును జెందుదురు.

శ్లో. శరీరస్యాత్యయే ప్రాప్తే వదంతి నియమం తు యే
మహత్కార్యోపరోధేన న స్వస్థస్య కదాచన. ౨౭.

ప్రాణాపాయము గలిగినపుడు ప్రాయశ్చిత్తము మొదలగు నియమములు విధించువారు పాపముం బొందరు. ఏపనియు లేనపుడు స్వస్థునకు గొప్పకార్యము లేదను.

శ్లో. స్వస్థస్య మూఢాః కుర్వంతి వదంతి నియమం తు యే
తే తస్య విఘ్నకర్తారః పతంతి నరకేఽశుభే. ౨౮.

దేహదార్ఢ్యము గలవానికి ప్రతినిధిగా. కాయక్లేశము వలదనుచు. స్వస్థునికి ప్రతినిధిగ తెలివిలేమిచే తాము వ్రతములుచేసి యీ నియమావశ్యకములు గావని చెప్పువారలని పాపము పొందుచు జేయుచుండువారే యపవిత్రులైన నరకమున బడుదురు.

శ్లో. స్వయమేవ వ్రతం కృత్వా బ్రాహ్మణం యోఽవమన్యతే
వృథా తస్యోపవాసః స్యాన్న స పుణ్యేన యుజ్యతే. ౨౯.

బ్రాహ్మణుల ననాదరించి తాని యీ వ్రతమును కల్పించుకొని యుపవాసము చేసిన నది నిష్ఫలమగును. పాపము నశింపదు.

శ్లో. సపవనియమోగ్రాహ్యా యద్యేకోపివదేద్ద్విజః

కుర్యాద్వాక్యంద్విజానాంతు అన్యథాభాపీ ఉపాతకీభవేత్. ౬౦.

ధర్మజ్ఞులైన ద్విజులు పెక్కండ్రు ప్రాయశ్చిత్తమును విధించుట ముఖ్యము. ఒక్కవిప్రుఁడయిన నట్టివ్రతమును విధింపఁజనును. తానె యాలోచించుకొన్న యుపాధ్యాయులనఁ గలుగు ప్రత్యవాయము నొందును.

శ్లో. బ్రాహ్మణాజంగమంతీర్థం తీర్థభూతాహిసాధవః

తేషాంవాక్యోదకేనైవ శుధ్యంతిమలినాజనాః. ౬౧.

బ్రాహ్మణులు సంచరించునట్టి పుణ్యనది యనఁబడును. పరిశుద్ధులగు సుజనులవాక్యము చేతనె పాపులు నిర్మలులగుదురు.

శ్లో. బ్రాహ్మణాయానిభాషంతే మన్యంతే తానిదేవతాః

సర్వదేవమయోవిప్రో నతద్వచనమన్యథా. ౬౨.

వేదవేత్తలాడిన వాక్యములను దేవత లంగీకరింతురు. బ్రాహ్మణుఁడు సకలదేవతాస్వరూపుఁడు. అతనివాక్యము వేరువిధమునకాదు.

శ్లో. ఉపవాసోవ్రతంచైవ స్నానంతీర్థంజపస్తపః

విప్రసంపాదితంయస్య సంపూర్ణంతస్య తత్ఫలమ్. ౬౩.

బ్రాహ్మణుల యంగీకారముతోఁ గూడిన యుపవాసము, వ్రతము, స్నానము, తీర్థము, మంత్రానుష్ఠానము, తపస్సును, సంపూర్ణముగ ఫలము నొసఁగును.

శ్లో. అన్నాద్యేకీటసంయుక్తే మక్షికాకేశదూషితే

తదంతరాస్పృశేచ్చాప స్తదన్నం భస్మనాస్పృశేత్. ౬౪.

పక్వమగు నన్నమును, పురుగు, ఈఁగ, వెండ్రుక, తగిన నాయన్నముపై నీళ్లు నించుక భస్మమును చల్లవలయును.

శ్లో. భుంజానశ్చైవయోవిప్రః పాదంహస్తేనసంస్పృశేత్

స్వముచ్ఛిష్టమసౌభుంక్తేయోభుంక్తేభిన్నభాజనే. ౬౫.

ఏబ్రాహ్మణుఁడు భోజనము చేయుచు ఎడమచేత కాలు తాకునో వాఁడు తన యెంగిలి తిన్న పాపముఁ జెందును. ఎడమచేతితో పాత్రమును పట్టికొనక భుజించినను నాపాపమె కలుగును.

శ్లో. పాదుకస్థోనభుంజీత పర్యంకస్థఃస్థితోపివా

శ్వానచండాలదృక్చైవ భోజనంపరివర్జయేత్. ౬౬.

పాదరక్షలు తొడిగికొని, మంచముపయిగూర్చుండి, నిలుచుండియు భుజింపవలదు. భోజనము చేయుచున్నప్పుడు కుక్కను మాలవానిని జూచినను భుజింపరాదు.

శ్లో. యదన్నంప్రతిషిద్ధంస్యా దన్నశుద్ధిస్తథైవచ

యథాపరాశరేణోక్తం తథైవాహంవదామివః. ౬౭.

ఏయన్నము తినఁగూడదో, అన్న మెట్లుశుద్ధిఁజెందునో అది యంతయు పరాశరుఁడుఁ చెప్పి

శ్లో. క్రీతం ద్రోణాఢకస్యాన్నం కాకశ్వాద్యోపఘాతితమ్
కేనేదం శుధ్యతే చాన్నం బ్రాహ్మణేభ్యో నివేదయేత్. ౧౮.

ద్రోణముగాని యాఢకముగాని బియ్యము పెట్టి వండిన యన్నము కుక్కయైన కాకియైన యెంగిలిచేసిన వాని పండితుఁడయిన నీయన్న మెట్లు శుద్ధిఁజెందునని యడుగవలయును.

శ్లో. కాకశ్వావలీఢంతు ద్రోణాన్నం నపరిత్యజేత్ ౧౯.

వారు నిరూపించినట్లు శుద్ధిచేయవలెను గాని యంతయన్నము విడువరాదు.

శ్లో. వేదవేదాంగవిద్విప్రైః ధర్మశాస్త్రానుపాలకైః
ప్రస్థాద్ద్వాత్రింశతిర్ద్రోణః స్మృతో ద్విప్రస్థ ఆఢకః.
తతో ద్రోణాఢకస్యాన్నం శ్రుతిస్మృతివిదో విదుః. ౨౦.

వేదమును వాని యంగములను నెఱింగి ధర్మశాస్త్రములను పాలించునట్టి బ్రాహ్మణులు ముప్పదిరెండుసేరులు ద్రోణమనియు రెండుసేరులు ఆఢకమనియు నిర్ణయించిరి. వేదములు ధర్మశాస్త్రములు నెఱిఁగినవారు కీపరిమాణముగల ద్రోణమయిన నాఢకమయిన బియ్యముతో వండిన యన్నమె పరిశుద్ధిఁ జెందునని తలంచుదురు.

శ్లో. కాకశ్వావలీఢంతు *గవాఘ్రాతం ఖరేణవా.
స్వల్పమన్నం త్యజేద్విప్ర శుద్ధిర్ద్రోణాఢకే భవేత్. ౨౧.

బ్రాహ్మణుఁడు, స్వల్పమయిన యన్నము కాకులయిన కుక్కలయిన యెంగిలిచేసినను, గోవుగాని గాడిదెగాని మూర్కొన్నను పారవేయునది. ధనికునియొక్క ద్రోణపరిమితమును పేదవానియొక్క యాఢకపరిమితమునగు నన్నము శుద్ధిచేయతగును.

శ్లో. అన్నస్యోద్ధృత్య తన్మాత్రం యచ్చలాలాహతం భవేత్
సువర్ణోదక మభ్యుక్ష్య హుతాశేనోపతాపయేత్. ౨౨.

తాకినదియు చొంగ తగిలినదియు నగు నన్నమంతయు తీసివేసి బంగారముతోఁగూడిన యుదకము చల్లి యగ్నిచే కాచవలయును.

శ్లో. హుతాశనేన సంస్పృష్టం సువర్ణసలిలేనచ
విప్రాణాం బ్రహ్మఘోషేణ భోజ్యం భవతి తత్క్షణాత్. ౨౩.

ఇట్లా యన్నము, అగ్ని, బంగారునీరు, విప్రుల వేదనాదము చేతను తత్క్షణము భుజింపఁదగినది యగును.

శ్లో. స్నేహో వా గోరసో వాపి తత్ర శుద్ధిః కథం భవేత్
అల్పం పరిత్యజేత్తత్ర స్నేహస్యోత్పవనేనచ.
అనలజ్వాలయా శుద్ధిర్గోరసస్య విధీయతే. ౨౪.

నేయి, ఆవుపాలు, వీనిని కుక్కలు మొదలయిన యెంగిలిచేసిన కొంచెమయిన విడువవలయును. అధికమయిన నేయి కాచుటచేతను, పాలు అగ్నిమంటచుట్టును త్రిప్పుటచేతను శుద్ధములగును.

ఆఱవ అధ్యాయము సంపూర్ణము.



ప్రాయశ్చిత్తకాండము.

స్త్రీప్రాయశ్చిత్తము.

శ్లో. అథాతో[illegible] ప్రవక్ష్యామి [illegible] ౧.

అనంతరము పరాశరుడు పలికెట్లు వస్తువులకు [illegible] ప్రకాశించెను.

శ్లో. దారవాణాంతుపాత్రాణాం [illegible] ౯.

కఱ్ఱవస్తువులు చెక్కుటవలన శుద్ధినొందును.

శ్లో. భస్మనాశుద్ధ్యతేకాంస్యం తామ్రమమ్లేనశుద్ధ్యతి. ౧౦.

కంచు వెలిమిడిచేతను, రాగిపులుసుచేతను శుద్ధములగును.

శ్లో. రజసాశుద్ధ్యతేనారీ వికలంయాగచ్ఛతి. ౨.

వ్యభిచరించిన స్త్రీ గర్భధారణము లేకుండిన, రజోదర్శనమువలన శుద్ధినొందును.

శ్లో. నదీవేగేనశుద్ధ్యేత లేపోయదినదృశ్యతే. ౨౧.

వీధులనుండి వచ్చిననీరు చేరినయేరు, ప్రవాహవేగముచే కలక పోయినతోడనె పరిశుద్ధ చెందును.

శ్లో. వాపీకూపతటాకేషు దూషితేషు కథంచన.

ఉద్ధృత్యావై కుంభశతం పంచగవ్యేనశుద్ధ్యతి. ౩౪.

బావులు, నూతులు, చెరువులు నేహేతువుచేనైన నపవిత్రత నొందిన నూటుకడవల నీళ్లు తోడి పారఁబోసి, పంచగవ్యములు చల్లినం బవిత్రములగును.

శ్లో. అష్టవర్షాభవేద్గౌరీ నవవర్షాతురోహిణీ

దశవర్షాభవేత్కన్యా అతఊర్ధ్వంరజస్వలా. ౪౫.

ఎనిమిదేండ్లిడుగలకన్య గౌరియనియు, తొమ్మిదేండ్లది రోహిణియనియు, పదియేండ్లది కన్యయనియుఁ బిలువఁబడును. అటుపిమ్మట రజస్వలయనియుఁ జెప్పఁబడును.

శ్లో. ప్రాప్తేతు ద్వాదశేవర్షే యఃకన్యాం నప్రయచ్ఛతి

మాసిమాసి రజస్తస్యాః పిబంతి పితరోనిశమ్. ౫౪.

పన్నెండవయేడు వచ్చినకన్యక కెవఁడు పెండ్లిసేయఁడో వాని పితరులు నెలనెలయందు నాకన్య రజస్సు త్రావుదురు.

శ్లో. మాతాచైవపితాచైవ జ్యేష్ఠభ్రాతా తథైవచ

త్రయస్తేనరకంయాంతి దృష్ట్వాకన్యాం రజస్వలామ్. ౬౪.

కన్య పెండ్లిలేక రజస్వలయైన తల్లి, దండ్రి, పెద్దన్న ముగ్గురును నరకము నొందుదురు.

శ్లో. యస్తాంసముద్వహేత్కన్యాం బ్రాహ్మణోమదమోహితః

ఏబ్రాహ్మణుఁడు, కావరమున నెఱుంగక యొకకన్యను పెండ్లాడునో వానితో మాటాడ వ
లదు. వాని పఙ్క్తినుండుకొని భుజింపరాదు.

శ్లో. యఃకరోత్యేకరాత్రేణ వృషలీసేవనంద్విజః
సభైక్షభుగ్జపన్నిత్యం త్రిభిర్వర్షైర్వ్యపోహతి. ౯౪

పెండ్లికాకయె రజస్వలయైన కన్య వృషలి, దానిని పెండ్లియాడి ఒకరాత్రి సంభోగించినవాఁడు మూఁడుసంవత్సరములు అనుదినము భిక్షాన్నము తిని గాయత్రిజపించిన శుద్ధుఁడౌను.

శ్లో. అస్పృష్టస్పర్శనేయదాహుర్యే చండాలం పతితం స్త్రియమ్
సూతికాంచ శవంస్పృష్ట్వా కథంశుద్ధిర్విధీయతే.
జాతవేదస్సువర్ణంచ సోమమార్గంవిలోక్యచ
బ్రాహ్మణానుగతశ్చైవ స్నానంకృత్వావిశుద్ధ్యతి. ౧౧౪.

ముట్టరానివారగుట చండాలుని, పతితుని, ప్రసూతికను, శవమును, స్పృశించిన చం
ద్రుని చూడవలయును సంభవింపకున్న నగ్నినైన, బంగారునైన, చూచి బ్రాహ్మణుల సమ్మతిని
పొంది స్నానముచేసిన శుద్ధిగాంచును.

శ్లో. స్పృష్ట్వారజస్వలాన్యోన్యం బ్రాహ్మణీబ్రాహ్మణీంతథా
తావత్తిష్ఠేన్నిరాహారా త్రిరాత్రేణైవశుద్ధ్యతి. ౧౧౪.

వాకిటనుండు బ్రాహ్మణస్త్రీలొకరినొకరు స్పృశించి స్నానపర్యంతము భోజనము లేకుం
డిన పవిత్రురాండ్రగుదురు.

శ్లో. స్పృష్ట్వారజస్వలాన్యోన్యా బ్రాహ్మణీక్షత్రియాంతథా
అర్ధకృచ్ఛ్రంచరేత్పూర్వా పాదమేకంత్వనంతరా. ౧౨౪.

ముట్టుతలైన బ్రాహ్మణస్త్రీయును రాజస్త్రీయు నొండొరులం దాకిన, మొదటిది యర్ధకృ
చ్ఛ్రమును రెండవది నాల్గవభాగము కృచ్ఛ్రమును నాచరింపవలయును.

శ్లో. స్పృష్ట్వారజస్వలాన్యోన్యం బ్రాహ్మణీవైశ్యజాంతథా
పాదహీనంచరేత్పూర్వా పాదమేకమనంతరా. ౧౩౪.

వెలుపలనుండిన బ్రాహ్మణస్త్రీయు కోమటిస్త్రీయు నన్యోన్యము స్పృశించిన బ్రాహ్మణస్త్రీ
ముప్పాతికకృచ్ఛ్రమును కోమటిస్త్రీ పాతికకృచ్ఛ్రము నాచరింపఁజనును.

శ్లో. స్పృష్ట్వారజస్వలాన్యోన్యం బ్రాహ్మణీ శూద్రజాంతథా
కృచ్ఛ్రేణశుధ్యతేపూర్వా శూద్రాదానేనశుధ్యతి. ౧౪౪.

విప్రవనితయు శూద్రస్త్రీయు రజస్వలలై పరస్పరము స్పృశించిన పాదకృచ్ఛ్రముచేతను
శూద్రస్త్రీ దానముచేతను పవిత్రలగుదురు.

శ్లో. స్నాత్వారజస్వలాయాంతు చతుర్థేహనిశుద్ధ్యతి
కుర్యాద్రజో నివృత్తౌతు దైవపిత్ర్యాదికర్మచ. ౧౫౪.

రజస్వలయైన స్త్రీ నాల్గవదినమున స్నానముచేసి శుద్ధురాలగును. రజస్సు నివర్తించినపిదప దేవతలయొక్కయు పితరులయొక్కయు కార్యములు చేయునర్హురాలగును.

శ్లో. రోగేణ యద్రజః స్త్రీణా మన్వహం హి ప్రవర్తతే
నాశుచిస్సా తతస్తేన తత్స్యా ద్వైకాలికం మతమ్. ౧౬౫.

ప్రతిదినము స్త్రీలకు రోగవశమున రజస్సు ప్రవహించిన, దానిచే నపవిత్రత లేదు. అది య కాలమందు గలిగినదిగాన వైకాలికమనఁబడును.

శ్లో. సాధ్వాచారా న తావత్స్యా ద్రజో యావత్ప్రవర్తతే
రజోనివృత్తౌ గమ్యా స్త్రీ గృహకర్మణి చైవహి. ౧౭౫.

రజస్సు ప్రవర్తించుచుండు నంతకాలము వైదికకర్మముల వంట మొదలైనవి యాచరింపఁ దగదు. రజస్సు స్రవించుట మానినపిదప సంగమమునందును నింటిపనులు చేయుటయందును యోగ్యత కలుగును.

శ్లో. ప్రథమేహని చండాలీ ద్వితీయే బ్రహ్మఘాతినీ
తృతీయే రజకీ ప్రోక్తా చతుర్థేహని శుద్ధ్యతి. ౧౮౫.

మొదటిదినమున చండాలస్త్రీయును, రెండవదినమున బ్రాహ్మణుని చంపిన స్త్రీయును, మూడవదినమున చాకితయునుగ పోల్పఁబడును. నాల్గవదినమున శుద్ధురాలగును.

శ్లో. ఆతురే స్నానఉత్పన్నే దశకృత్వో హ్యనాతురః
స్నాత్వా స్నాత్వా స్పృశేదేనం తతశ్శుధ్యేత్స ఆతురః. ౧౯౫.

రోగిపీడితునకు స్నానము చేయు నావశ్యకము సంభవించిన రోగములేనివాఁడు పదిమార్లు స్నానముచేసి ప్రతిపర్యాయమును రోగిని స్పృశించును వచ్చిన శుద్ధికలుగును.

శ్లో. ఉచ్ఛిష్టోచ్ఛిష్ట సంస్పృష్ట శ్శునా శూద్రేణ వా ద్విజః
ఉపోష్య రజనీమేకాం పంచగవ్యేన శుద్ధ్యతి. ౨౦౫.

ఎంగిలిచేసికొన్న బ్రాహ్మణుని నెంగిలిచేసికొన్న బ్రాహ్మణుఁడు, కుక్క, శూద్రుఁడు, తాకిన నొకరాత్రి యుపవాసము చేసి పంచగవ్యము పుచ్చుకొన్న శుద్ధిచెందును.

శ్లో. అనుచ్ఛిష్టేన శూద్రేణ స్పర్శే స్నానం విధీయతే
తేనోచ్ఛిష్టేన సంస్పృష్టః ప్రాజాపత్యం సమాచరేత్. ౨౧౫.

ఎంగిలి చేసికొనని శూద్రుఁ డెంగిలిచేసికొనని బ్రాహ్మణుని తాకిన నావిప్రుఁడు స్నానమువలన శుద్ధుఁడగును. ఎంగిలిచేసికొన్న శూద్రుఁడట్టి బ్రాహ్మణుని తాకిన ప్రాజాపత్య మాచరింపవలయును.

శ్లో. భస్మనా శుధ్యతే కాంస్యం సురయా యన్నలిప్యతే
సురామాత్రేణ సంస్పృష్టం శుధ్యతేగ్న్యుపలేఖనైః. ౨౨౫.

కల్లుతాకినకంచు, తటిమెన పట్టుటచేతను కాల్చుటచేతను శుద్ధమగునుగాని వెలిబూడితో తోముటచేతనె పవిత్రముగాదు.

శ్లో. గవాఘ్రాతాని కాంస్యాని శ్వకాకోపహతాని చ
శుధ్యంతి దశభిః క్షారైః శూద్రోచ్ఛిష్టాని యాని చ. ౨౩½.

కంచు, ఆవాఘ్రాణించినను, శూద్రుఁడు ఎంగిలిచేసినను, కుక్కలు కాకులు పాడుచేసినను పదిమార్లు వెలిమిడితోఁ దోముటచేఁ బవిత్రమగును.

శ్లో. గండూషం పాదశౌచం చ కృత్వా వై కాంస్యభాజనే
షణ్మాసాన్నిక్షిపేద్భూమౌ పుష్ట్యాపాదా(?) రాహరేత్. ౨౪½.

కంచుపాత్రమునందు పుక్కిటినీరుమిసినను కాళ్లుగడిగినను దాని నారునెలలు భూమిలోఁ బాతిపెట్టి మరల వాడుకొనఁదగును.

శ్లో. ఆయసేష్వాయసానాం చ సీసస్యాగ్నౌ విశోధనం. ౨౫.

ఇనుపవస్తువులను పనిముట్లను నిప్పులోఁ గాయుటచేతను సీసము నగ్నియం దుంచుటచేతను విశుద్ధములగును.

శ్లో. దంతమస్థి తథా శృంగం రౌప్యం సౌవర్ణ భాజనమ్
మణిపాత్రాణి శంఖశ్చేత్యేతాన్ప్రక్షాళయేజ్జలైః. ౨౬.

దంతములు, ఎముకలు, కొమ్ములు, వెండి, బంగారు, రత్నములు, వీనిచేఁ జేయఁబడిన పాత్రలును శంఖమును నీటిచేఁ గడిగిన శుద్ధములగును.

శ్లో. పాషాణే తు పునర్ఘర్షః శుద్ధిరేవముదాహృతా. ౨౬½.

రాతిచిప్ప, మఱియొక రాతితో రాచి కడిగిన శుద్ధమగును.

శ్లో. మృన్మయే దహనాచ్ఛుద్ధిర్ధాన్యానాం మార్జనాదపి. ౨౭.

మంటికుండ కాల్చుటచేతను ధాన్యము నీళ్లు చల్లుటచేతను శుద్ధములగును.

శ్లో. వేణువల్కలచీరాణాం క్షౌమకార్పాసవాససామ్
ఔర్ణనేత్రపటానాంచ ప్రోక్షణాచ్ఛుద్ధిరిష్యతే. ౨౮.

వెదురుచాపలు మొదలగునవియు, నారచీరలును, తెల్లపట్టుబట్టలు, నూలిబట్టలు కంబళి భూర్జపత్రచర్మములు వీనికి నుదకము చల్లుటచే శుద్ధి కలుగును.

శ్లో. ముంజోపస్కరశూర్పాణాం శణస్య ఫలచర్మణామ్
తృణకాష్ఠస్య రజ్జూనాముదకాభ్యుక్షణం మతమ్. ౨౯.

ముంజగడ్డితో నల్లిన యాసనమును, చేటయును, జనుపనారగోనెలు, పండ్లు, తోళ్లు, కట్టె త్రాళ్లును జలము ప్రోక్షించుటచే శుద్ధములగును.

శ్లో. తూలికాద్యుపధానాని రక్తవస్త్రాదికాని చ
శోషయిత్వాతపేనైవ ప్రోక్షణాచ్ఛుచితామియాత్. ౩౦.

దూదిపరుపులు, తలగడలు, రంగుబట్టలు మొదలయిన యెండవేసి పిదప నీళ్లు చల్లిన శుద్ధి గాంచును.

శ్లో. మార్జారమక్షికాకీటపతంగక్రిమిదర్దురాః
మేధ్యామేధ్యం స్పృశంతోఽపి నోచ్ఛిష్టం మనురబ్రవీత్. ౩౧.

పిల్లలు, ఈగలు, ధూళులు, పిల్లులు, కప్పలు, ఇవి యపవిత్రములను స్పృశించి పవిత్రములను స్పృశించినను ఎంగిలికాదు.

శ్లో. మహింస్పృష్ట్వా గతంతోయం యాశ్చాన్యోన్యస్యవిప్రుషః
భుక్తోచ్ఛిష్టం తథాస్నేహం నోచ్ఛిష్టంమనురబ్రవీత్. ౩౨.

కాళ్ళు కడిగికొనుట మొదలగువానియందు నేలఁబడి వచ్చిననీరు తాకినను మాటలాడునపుడు ఒండొరుల నోటితుంపురు లొకరిమీఁద బడినను భోజనముచేసిన పిమ్మట కడిగినను పెదలక చేతిచమురంటి యున్నను ఎంగిలిలేదు.

శ్లో. తాంబూలేక్షుఫలే చైవ భుక్తస్నేహానులేపనే
మధుపర్కే చసోమేచ నోచ్ఛిష్టం ధర్మతోవిదుః. 33.

తమ్మలము, చెఱకు, పండ్లు, పెండ్లిచేసి తినఁబడు పెరుగు మొదలయునవి యజ్ఞమున త్రావఁబడు సోమరసము, వీనియందు భుజించఁగ మిగిలిన చమురునందుపలెనే యెంగిలిదోషము లేదని ధర్మజ్ఞులు చెప్పుదురు.

శ్లో. రథ్యాకర్దమతోయాని నావఃపన్థాస్తృణానిచ
మారుతార్కేణశుధ్యన్తి పక్వేష్టకచితానిచ. 3౪.

వీధులలోని బురదనీళ్ళు, ఓడలు, త్రోవ, గడ్డి, పండ్లెటికతోఁగట్టిన చెట్టుతీనియలు మొదలగునవియును గాలిచే సూర్యుని వేడిచేతను శుద్ధిఁజెందును.

శ్లో. అదుష్టాస్సన్తతాధారా వాతోద్ధూతాశ్చరేణవః
స్త్రియోవృద్ధాశ్చబాలాశ్చ నదుష్యన్తికదాచన. 3౫.

ఝారికొమ్ము మొదలగుదానినుండి యెడతెగక పడెడు నుదకధారయును గాలిచే రేగిన ధూళియును స్త్రీలు ముసలులును పిల్లలు నెన్నడు నశుచి లేనివారు.

శ్లో. దేశభఙ్గేప్రవాసేవా వ్యాధిషువ్యసనేష్వపి
రక్షేదేవస్వదేహాని పశ్చాద్ధర్మం సమాచరేత్. 3౬.

శత్రుసైన్యమువలన దేశమున కుపద్రవము కలిగినప్పుడును, పరదేశమున నున్నయపుడును, రోగములు, విపత్తులును, వచ్చినప్పుడును తనయొక్కయు తనకుటుంబమువారియొక్కయు దేహసంరక్షణము చేసికొనినపిమ్మట శాస్త్రీయమగు ధర్మమును చక్కఁగా నాచరింపవలయును.

శ్లో. యేనకేనచధర్మేణ మృదునాదారుణేనవా
ఉద్ధరేద్దీనమాత్మానం సమర్థోధర్మమాచరేత్. 3౭.

తేఁకలు మొదలయునవానిచే దారిద్ర్యముతొలఁగించుకొని పవిత్రవస్తువులతోనైన యన్యవస్తువులతోనైనఁ జేరి సొమ్ము కలిగినపిమ్మట ధర్మము చక్కఁగా నాచరింపవలయును.

శ్లో. ఆపత్కాలేనసుత్తీర్ణే శౌచాచారంతు చింతయేత్
శుద్ధింసముద్ధరేత్పశ్చాత్ స్వస్థోధర్మం సమాచరేత్. 3౮.

ఆపద గడచినపిమ్మట ధర్మము నాలోచించి శుద్ధి సంపాదించుకొని స్వస్థచిత్తుఁడయి ధర్మము చక్కఁగా నాచరింపవలయును.

సప్తమాధ్యాయము సంపూర్ణము.

ప్రాయశ్చిత్తకాండము.

అష్టమాధ్యాయము.

శ్లో. గవాంబంధనయోక్త్రేషు భవేన్మృత్యురకామతః
అకామకృతపాపస్య ప్రాయశ్చిత్తం కథం భవేత్. ౧.

కట్టుత్రాళ్ళ చేతను గోవులు [illegible] చచ్చినయెడ తెలియకుండ వచ్చిన పాపమునకు పరిహారము చెప్పఁగలరు.

శ్లో. వేదవేదాంగవిదుషాం ధర్మశాస్త్రం విజానతామ్
స్వకర్మరతవిప్రాణాం స్వకం పాపం నివేదయేత్. ౨.

వేదములను వానియంగములను ధర్మశాస్త్రములను దెలిసి స్వధర్మము ననుష్ఠించు బ్రాహ్మణుల సన్నిధికిం జని వారితోఁ దన పాపమంతయు విన్నవింపవలెను.

శ్లో. సావిత్ర్యాశ్చాపి గాయత్ర్యాః సంధ్యోపాస్త్యగ్నికార్యయోః
అజ్ఞానాత్కృషికర్తారో బ్రాహ్మణా నామధారకాః. ౩.

వేదముచదివి [illegible] కర్మములు చేయనివారు బ్రాహ్మణులనఁబడరు. సావిత్రిని తెలుపు గాయత్రిమంత్ర జపము సంధ్యోపాసనము అగ్నికార్యము చేయుటయును లేక వ్యవసాయము చేసికొని బ్రతుకువారు బ్రాహ్మణులను పేరుమాత్రముఁ బొందుదురు.

శ్లో. అవ్రతానామమన్త్రాణాం జాతిమాత్రోపజీవినామ్
సహస్రశస్సమేతానాం పరిషత్త్వం న విద్యతే. ౪.

వ్రతము చేయుటయు వేదములు చదువుటయు లేక బ్రాహ్మణజాతిమాత్రమున బ్రతుకువారు వేలకొలఁది కూడినను (పరిషత్తు) సభ యనఁబడదు.

శ్లో. యద్వదన్తి తమోమూఢా మూర్ఖా ధర్మమతద్విదః
తత్పాపం శతధా భూత్వా తద్వక్తౄనధిగచ్ఛతి. ౫.

ధర్మశాస్త్రములు తెలియని పండితుల మనుకొనుచును బుద్ధిమాంద్యమున పొరపడి తెలియంగక యే పాపమునకు ప్రాయశ్చిత్తము చెప్పుచున్నారో యా పాపము నూఱు విధములవారినిఁ జెందును.

శ్లో. అజ్ఞాత్వా ధర్మశాస్త్రాణి ప్రాయశ్చిత్తం దదాతి యః
ప్రాయశ్చిత్తీ భవేత్పూతః కిల్బిషం పరిషద్వ్రజేత్. ౬.

ధర్మశాస్త్రము నెఱుఁగక యెవనికిచే ప్రాయశ్చిత్తము సులభముగఁ జెప్పినదాని నాచరించు వాఁడు పవిత్రుఁడగును. చెప్పినవాఁడు ధర్మశాస్త్రవచనముదాహరించుట లేమిచే పాపము నొందును.

శ్లో. చత్వారో వా త్రయో వాపి యం బ్రూయుర్వేదపారగాః
స ధర్మ ఇతి విజ్ఞేయో నేతరైస్తు సహస్రశః. ౭.

వేదములు సాంతముగ జదివినవారు నలుగురైన ముగ్గురైన నైకమత్యమున నిశ్చయించినది ధర్మము. ఐకమత్యము నొందనివారు వేల్కొలది వచనములుదాహరించి చెప్పినను ధర్మముకాదు.

శ్లో. ప్రమాణమార్గం మార్గంతో యే ధర్మం ప్రవదంతి వై
తేషాముద్విజతే పాపం సద్భూతగుణవాదినామ్. ౮.

ధర్మశాస్త్రతాత్పర్యము న్యాయముగ నిష్కర్షించి సత్యముగ ధర్మమును విధించువారికి పాపము వెఱచుచున్నది.

శ్లో. యథాశ్మని స్థితం తోయం మారుతార్కేణ శుష్యతి
ఏవం పరిషదాదేశాన్నాశయేత్తస్య దుష్కృతమ్. ౯.

రాతియందున్ననీరు, గాలిచేతను, ఎండచేతను నశించునట్లు సభవారియాజ్ఞచే నానరుని పాపము నశించును.

శ్లో. నైవ గచ్ఛతి కర్తారం నైవ గచ్ఛతి పర్షదమ్
మారుతార్కాగ్నిసంయోగాత్పాపం నశ్యతి తోయవత్. ౧౦.

రాతియందున్న నీరు పూర్వమునవలె రాతియందు నుండక, యెండను గాలిని చెందక నశించునట్లు పాపము చేసినవానియందు నుండదు. సభవారిని జెందదు. స్వరూపనాశనమునె పొందును.

శ్లో. చత్వారో వాపి త్రయో వాపి వేదవంతోఽగ్నిహోత్రిణః
బ్రాహ్మణానాం సమర్థా యే పరిషత్సాభిధీయతే. ౧౧.

వేదములుచదివి యాహితాగ్నులు సమర్థులునగు బ్రాహ్మణులు నలుగురైన ముగ్గురైన పరిషత్తని చెప్పఁబడుదురు.

శ్లో. అనాహితాగ్నయో యే చ వేదవేదాంగపారగాః
పంచ త్రయో వా ధర్మజ్ఞాః పరిషత్సా ప్రకీర్తితా. ౧౨.

ఆహితాగ్నులు కాకున్నను, వేదములును వేదాంగములును తుదివరకునేర్చి ధర్మము తెలిసినవారైదుగురైన ముగ్గురైన పరిషత్తనఁబడును.

శ్లో. మునీనామాత్మవిద్యానాం ద్విజానాం యజ్ఞయాజినామ్
వేదవ్రతేషు స్నాతానామేకోఽపి పరిషద్భవేత్. ౧౩.

బ్రహ్మజ్ఞానము గలిగి యజ్ఞములు చేయుచు వేదములు చదువుటకొఱకు వ్రతము లొనర్చి స్నానము చేసినవారిలో నొక్కఁడైనను పరిషత్తగును.

శ్లో. పంచపూర్వం మయా ప్రోక్తాస్తేషాం చాసంభవే త్రయః
స్వవృత్తిపరితుష్టా యే పరిషత్సా ప్రకీర్తితా. ౧౪.

ఇట్లయిదుపక్షములు చెప్పఁబడినవి వారు దొరకకున్న తమవృత్తిచేతనె సంతోషము గల వారు ముగ్గురు పరిషత్తని చెప్పఁబడుచున్నారు.

శ్లో. అత ఊర్ధ్వం తు యే విప్రాః కేవలం నామధారకాః
పరిషత్త్వం న తేష్వస్తి సహస్రగుణితేష్వపి. ౧౫

అటుపిమ్మట బ్రాహ్మణులని పేరుమాత్రము పొందినవారు వేలకొలంది యున్నను వారు పరిషత్తుకారు.

శ్లో. యథా కాష్ఠమయో హస్తీ యథా చర్మమయో మృగః
బ్రాహ్మణస్త్వనధీయానస్త్రయస్తే నామధారకాః, ౧౬.

కఱ్ఱతోఁ జేయఁబడిన యేనుఁగు, తోలుతోఁ జేయఁబడిన మృగము, వేదము చదువని బ్రాహ్మణుఁడు ఈ ముగ్గురు పేరుమాత్రము పొందువారు.

శ్లో. గ్రామస్థానం యథాశూన్యం యథా కూపస్తు నిర్జలః
యథా హుతమనగ్నౌ చ అమంత్రబ్రాహ్మణాస్తథా. ౧౭.

నిర్జనమగుచోటు గ్రామమనియు, నీరులేనిది నూయియనియు, వెలిమిడియందు వేయుట హోమమనియు చెప్పఁబడినట్లే వేదము చదువనివారు బ్రాహ్మణులనఁబడుచున్నారు.

శ్లో. యథా షండో ఫలః స్త్రీషు యథా గౌనూషరాఫలా
యథా చాజ్ఞే ఫలం దానం తథా విప్రో నృచో ఫలః. ౧౮.

నపుంసకుఁడు స్త్రీలయందు వ్యర్థుఁడైనట్లును చౌటినేల పండనియట్లును మూర్ఖునకిచ్చిన ధనము నిష్ఫలమగునట్లును వేదాధ్యయనములేని విప్రుఁడు కొఱమాలినవాఁడు.

శ్లో. చిత్రకకర్మ యథానేకై రంగైరున్మీల్యతే శనైః
బ్రాహ్మణ్యమపి తద్వత్స్యాత్ సంస్కారైర్మంత్రపూర్వకైః. ౧౯.

చిత్తరువు అనేకావయవములతో నేర్పఱుపఁబడియు మెల్లఁగ రంగులు వేసినవెనుక ప్రకాశించునాగున జన్మముచేతఁ గలిగిన బ్రాహ్మణ్యము సమంత్రికములయిన కర్మలచేత హెచ్చును.

శ్లో. ప్రాయశ్చిత్తం ప్రయచ్ఛంతి యే ద్విజా నామధారకాః
తే ద్విజాః పాపకర్మాణః సమేతా నరకం యయుః. ౨౦.

ఉపనయనము మొదలగు సంస్కారములు గలవానితోఁ గలిసి బ్రాహ్మణులను పేరుపొందిన వారు ప్రాయశ్చిత్తమును విధించిన పాపకర్ములగు బ్రాహ్మణులును వాఁడును నరకమును బొందుదురు.

శ్లో. యే పఠంతి ద్విజా వేదం పంచయజ్ఞరతాశ్చ యే
త్రైలోక్యం తారయంత్యేతే పంచేంద్రియరతా అపి. ౨౧.

వేదము చదువుచున్నవారును పంచయజ్ఞములం దాసక్తి గలవారునైన బ్రాహ్మణులు పంచేంద్రియములచే సుఖమనుభవించుచున్నను మూఁడులోకములఁ దరింపఁ జేయఁజాలుదురు.

శ్లో. సంప్రణీతశ్శ్మశానేషు దీప్తోగ్నిస్సర్వభక్షకః
ఏవంచ వేదవిద్విప్రః సర్వభక్షోపి దైవతమ్. ౨౨.

శ్మశానములందుంచఁబడి ప్రజ్వలించి సమస్తము దహించు నగ్నివలె వేదవేత్తయగు బ్రాహ్మ

శ్లో. అమేధ్యానిచసర్వాణి ప్రక్షిప్యంతే యథోదకే
తథైవకిల్బిషంసర్వం ప్రక్షిపేచ్చద్విజోత్తమే. ౨౩.

జలమున నపవిత్రములగు వస్తువులన్నియు నుంచఁబడినయట్లే సమస్తపాపములను బ్రాహ్మణశ్రేష్ఠునియం దుంచవలెను. వారట్లే పవిత్రులఁజేసి పవిత్రులుగానె యుందురు.

శ్లో. గాయత్రీరహితోవిప్రః శూద్రాదప్యశుచిర్భవేత్
గాయత్రీబ్రహ్మతత్త్వజ్ఞాః సంపూజ్యంతే జనైర్ద్విజాః. ౨౪.

గాయత్రిలేని బ్రాహ్మణుఁడు శూద్రునికంటె నపవిత్రుఁడగును. గాయత్రిచే ప్రతిపాదింపఁబడు పరమాత్మ తత్త్వమెఱింగిన విప్రులు జనులచేఁ బూజింపఁబడుదురు.

శ్లో. దుశ్శీలోపిద్విజఃపూజ్యో నతుశూద్రోజితేంద్రియః
కఃపరిత్యజ్యగాందుష్టాం దుహేచ్ఛీలవతీంఖరీమ్. ౨౫.

దుస్స్వభావుఁడయ్యును బ్రాహ్మణుఁడు పూజింపఁదగును. శూద్రుఁడు వశ్యతేంద్రియుఁడయ్యును పూజింపఁదగఁడు. ఎవఁడైనను చెడ్డయావును విడిచి మిక్కిలి పాలిచ్చు గాడిదను పితుకఁబోవునా.

శ్లో. ధర్మశాస్త్రరథారూఢా వేదఖడ్గధరాద్విజాః
క్రీడార్థమపియద్బ్రూయుః సధర్మఃపరమఃస్మృతః. ౨౬.

ధర్మశాస్త్రమను రథమెక్కి వేదమనెడి కత్తిదాల్చిన బ్రాహ్మణులు లీలగానయిన దేనిని చెప్పుదురో యది పరమధర్మమని చెప్పఁబడును.

శ్లో. చాతుర్వైద్యోవికల్పీచ అంగవిద్ధర్మపాఠకః
త్రయశ్చాశ్రమిణోముఖ్యాః పర్షదేషాదశావరా. ౨౭.

నాలుగువేదములఁజదివినవాఁడును, ధర్మాధర్మప్రమాణజ్ఞుఁడును, వేదషడంగముల నెఱింగినవాఁడును, ధర్మశాస్త్రములు చదివినవాఁడును, గృహస్థాశ్రమము మొదలగు నాశ్రమము గలవాఁడును, పదుగురకు తక్కువగానివారు ముఖ్యసభ యనఁబడుదురు.

శ్లో. రాజ్ఞశ్చానుమతేస్థిత్వా ప్రాయశ్చిత్తంవినిర్దిశేత్
స్వయమేవనకర్తవ్యా కర్తవ్యా స్వల్పనిష్కృతిః. ౨౮.

స్వల్పములకు ప్రాయశ్చిత్తము బ్రాహ్మణులు విధింపఁజనును. గొప్పకార్యములయందు రాజు సమ్మతిని బొందిగాని తామె పరిహారము విధింపరాదు.

శ్లో. బ్రాహ్మణాంస్తానతిక్రమ్య రాజాకర్తుంయదీచ్ఛతి
తత్పాపంశతధాభూత్వా రాజానమధిగచ్ఛతి. ౨౯.

ఆబ్రాహ్మణుల నుల్లంఘించి రాజు ప్రాయశ్చిత్తము చేయింపఁగోరిన నాపాపము నూరువిధముల రాజుం బొందును.

శ్లో. ప్రాయశ్చిత్తం సదాదద్యా ద్దేవతాయతనాగ్రతః

ఎల్లప్పుడు దేవాలయము నెదుట ప్రాయశ్చిత్తము నిర్దేశించి సూత్రశుద్ధికొఱకు కృచ్ఛ్రముఁజేసి వేదమాతయగు గాయత్రి జపించవలెను.

శ్లో. సశిఖంవపనంకృత్వా త్రిసంధ్యమవగాహనమ్
గవాంమధ్యేవసేద్రాత్రౌ దివాగాశ్చాప్యనువ్రజేత్. 3౧.

గోవధము చేసినవాఁడు జుట్టుతోడ తల గొరిగించుకొని మూడుపేళల నది మొదలయిన వానియందు స్నానము చేసి రాత్రి గోవులమధ్యమున నివసించి పగలు గోవులతో సంచరింపవలెను.

శ్లో. ఉష్ణే వర్షతి శీతేవా మారుతేవాతివాభృశమ్
నకుర్వీతాత్మనస్త్రాణం గోరకృత్వాతు శక్తితః. 3౨.

ఎండ, వాన, చలి, మిక్కిలి వీచుగాలి వీనివలన గోవులను యథాశక్తి సంరక్షణము చేసి కాని తనరక్షణము చేసికొనరాదు.

శ్లో. ఆత్మనోయదివాన్యేషాం గృహేక్షేత్రేఖలేథవా
భక్షయంతీం నకథయేత్పిబంతం చైవవత్సకమ్. 33.

తనయొక్కయైన పరులయొక్కయైన నింటనైన పొలమునైన కళ్ళమునందైన నావు మేయుచున్నను దూడ పాలు త్రాగుచున్నను నివారించువారితోఁ జెప్పరాదు.

శ్లో. పిబంతీషుపిబేత్తోయం సంవిశంతీషుసంవిశేత్
పతితాంపంకలగ్నాంవా సర్వప్రాణైస్సముద్ధరేత్. 3౪.

ఆవులకు నీళ్లుత్రాగినపిదప తాను త్రాగవలెను. అవి యింటికి వచ్చుచున్నప్పుడు తానును రావలెను. ఆవు తెగలుచే బడినను, బురదలోఁ దిగఁబడినను యావచ్ఛక్తితో లేవనెత్తవలెను.

శ్లో. బ్రాహ్మణార్థే గవార్థేవా యస్తుప్రాణాన్పరిత్యజేత్
ముచ్యతేబ్రహ్మహత్యాయాః గోప్తాగోర్బ్రాహ్మణస్యచ. 3౫.

బ్రాహ్మణులను గోవులను రక్షింపఁ బ్రాణములు విడువ సాహసించువాఁడు చచ్చినను బ్రతికినను బ్రహ్మహత్యవలన విడుపుఁ జెందును.

శ్లో. గోవధస్యానురూపేణ ప్రాజాపత్యంవినిర్దిశేత్
ప్రాజాపత్యం తతఃకృచ్ఛ్రం విభజేచ్చ చతుర్విధమ్. 3౬.

గోహత్యనుఁదగినట్లు ప్రాజాపత్యమును విధింపవలయును. కావున ప్రాజాపత్యమును నాలుగువిధముల విభజింపవలయును.

శ్లో. ఏకాహమేకభక్తాశీ చైకాహంనక్తభోజనః
అయాచితాశీచైకాహ మేకాహంమారుతాశనః. 3౭.

దినద్వయంచైకభక్తో ద్విదినంనక్తభోజనః
దినద్వయమయాచీస్యా ద్ద్విదినంమారుతాశనః. 3౮.

త్రిదినంచైకభక్తాశీ త్రిదినంనక్తభోజనః

దినత్రయంమయాచీస్యా త్త్రిదినంమారుతాశనః. ౩౯.
చతురహం త్వేకభక్తాశీ చతురహాంనక్తభోజనః
చతుర్దినమయాచీస్యా చ్చతురహంమారుతాశనః. ౪౦.

ఒకసంవత్సరము, రెండుసంవత్సరములు, మూడేండ్లు, నాలుగేండ్లు, వయస్సుగల యావును జంపినవారు క్రమముగ నొక్కొక్కదినము, రెండురెండుదినములు, మూడుమూడుదినములు, నాలుగు నాలుగుదినములు, నొంటిపూటభోజనము, రాత్రిభోజనము, నన్నాదిక మడుగకుండుటయు, నుపవాసమును, నాల్గిటిని చేయవలయును.

శ్లో. ప్రాయశ్చిత్తేసమ్మాచీర్ణే కుర్యాద్బ్రాహ్మణభోజనమ్
విప్రాణాం దక్షిణాందద్యా త్పవిత్రాణిజపేద్ద్విజః. ౪౧.

ప్రాయశ్చిత్తము చేసికొన్నపిదప బ్రాహ్మణులకు భోజనముపెట్టి దక్షిణయిచ్చి శుద్ధిగలిగించు పవమానసూక్తములు మొదలయినవాని జపింపవలయును.

శ్లో. బ్రాహ్మణాన్భోజయిత్వాతు గోఘ్నఃశుద్ధ్యేన్నసంశయః. ౪౧½.

గోవధము చేసినవాఁడు బ్రాహ్మణులకు భోజనముపెట్టుటచేత శుద్ధినొందును. సంశయములేదు.

అష్టమాధ్యాయము సంపూర్ణము.

ప్రాయశ్చిత్తకాండము.

నవమాధ్యాయము.

శ్లో. గవాంసంరక్షణార్థాయ నదుష్యేద్రోధబంధయోః
తద్వధంతునతంవిద్యా త్కామకారకృతంతథా. ౧.

గోవుల కాపాడుటకొఱకు మేయకుండ నడ్డగించినను కట్టిపెట్టినను దోషము లేదు. అది బుద్ధిపూర్వకమయిన గోహత్యయని యూహింపవలదు.

శ్లో. దండాదూర్ధ్వం యదన్యేన ప్రహారాద్యదిపాతయేత్
ప్రాయశ్చిత్తం యథాప్రోక్తం ద్విగుణంగోవధేచరేత్. ౨.

దండముకంటె (చెప్పఁగలగుణములుగలది) పెద్దదియగు దుడ్డు మొదలయినదానితో నావును బడఁగొట్టి చంపిన వెనుక చెప్పినదానికి రెండంతలు ప్రాయశ్చిత్త మాచరింపవలయును.

శ్లో. రోధబంధన యోక్త్రాణి పాతశ్చేతిచతుర్విధమ్. ౨½.

రోధము, బంధనము, యోక్త్రము, పాతము, అని గోహత్య నాలుగువిధములగును.

శ్లో. ఏకపాదంచరేద్రోధే ద్వౌపాదౌబంధనేచరేత్
యోక్త్రేషు పాదహీనంస్యా చ్చరేత్సర్వం నిపాతనే. ౩½.

రోధమున నాల్గవభాగమును, బంధనమున సగమును, యోక్త్రమున ముప్పాతికయు, పాతమునసంతయు ప్రాయశ్చిత్తము చేసికొనవలయును.

శ్లో. గోష్ఠేవాపిగృహే వాపి దుర్గేష్వప్యసమస్థలే. ౪.
నదీష్వథసముద్రేషు త్వన్యేషుచనదీముఖే
దగ్ధదేశేమృతాగావః స్తంభనాద్రోధఉచ్యతే. ౫.

దొడ్డి యిల్లు చొరరాని గోవలు మెఱకయు పల్లములుగలచోట్లు, ఏళ్లు, సముద్రములు, చెఱువులు మొదలగువానియందు నదీసంగమములను కాలినచోట్లను నాగుటచే గోవులు చచ్చుట రోధమనఁబడును.

శ్లో. యోక్త్రదామకదోరైశ్చ కంఠాభరణభూషణైః
గృహేవాపినవేవాపి బద్ధాస్యాద్గౌర్మృతాయది. ౬.

శ్లో. తదేవబంధనంవిద్యాత్కామాకామకృతంయది. ౬౹.

మెడత్రాడు, కట్టుత్రాడు, మఱియేమైనత్రాళ్ళు, కంఠమున నందమునకుఁ గట్టఁబడు గంటలత్రాడు, నొసటిగవ్వలత్రాడు, ఇట్టివానిచేఁ గట్టఁబడి యింటనైన నడవినైన నావు చచ్చుటయు గట్టనుండియు నిట్టి త్రాళ్ళఁ దానె చిక్కుకొని చచ్చుటయు బంధనమని తెలియవలయును.

శ్లో. హలేవాశకటేపంక్తౌ పృష్ఠేవాపీడితోనరైః
గోపతిర్మృత్యుమాప్నోతి యోక్త్రంభవతితద్వధః. ౭౹.

నాగలి, బండి కళ్లమందలిరాడ, వీనికిఁ గట్టఁబడుటచేతనైన వీపున గోనెలు వేయుటచేతనైన బాధకలిగి వృషభము చచ్చుట యోక్త్రమువలనఁ గలిగినది.

శ్లో. మత్తఃప్రమత్తఉన్మత్తశ్చేతనోవాప్యచేతనః ౮.
కామాకామకృతక్రోధో దండైర్హన్యాదథోపలైః
ప్రహతావా మృతావాపి తద్ధిహేతుర్నిపాతనే. ౯.

కావరించి యొడలెఱుంగక చిత్తవిభ్రమమొంది తెలిసియో తెలియకయో తలంచియో తలంపకయో యాగ్రహించి కఱ్ఱలతోనైన రాళ్ళతోనైన నావును గొట్టుట యది చావకున్నను పాతమనఁబడును.

శ్లో. అంగుష్ఠమాత్రస్థూలస్తు బాహుమాత్రప్రమాణకః
ఆర్ద్రస్సుపలాశశ్చ దండఇత్యభిధీయతే. ౧౦.

బొటనవ్రేలంతలావును చేతెడుపొడవును పచ్చిదియునై యాకులతోనున్నది దండమనఁబడును.

శ్లో. మూర్ఛితఃపతితోవాపి దండేనాభిహతస్యతు
ఉత్థితస్తుయదాగచ్ఛేత్పంచసప్తదశైవవా. ౧౧.
గ్రాసంవాయదిగృహ్ణీయాత్తోయంవాపి పిబేద్యది
పూర్వంవ్యాధ్యుపసృష్టశ్చేత్ప్రాయశ్చిత్తంనవిద్యతే. ౧౨.

పూర్వమును తెగులుగొని చిక్కియుండిన యావు దండముతోఁ గొట్టినంత మూర్ఛిల్లిపడిన నది మఱల లేచి, యైదు, ఏడు, పదియైన నడుగులు నడచినను మేతమేసినను, నీళ్లు త్రాగినను, పాపములేదు.

శ్లో. పిండస్థేపాదమేకంతు ద్వౌపాదౌ గర్భసమ్మితే
పాదోనంవ్రతముద్దిష్టం హత్వాగర్భమచేతనమ్. ౧౩.
పాదాంగరోమవపనం ద్విపాదేశ్మశ్రుణోపిచ
త్రిపాదేతు శిఖావర్జ్యం సశిఖంతునిపాతనే. ౧౪.

ఆవు మాంసము నిలిచిననాఁటనుండి పక్షముదనుక పిండమనియు, నెలదనుక సమ్పూర్ణమనియు, నాలవ నెలదనుక నచేతనమనియు, పిదప సచేతనమనియు నాలుగు విధముల విభజింపఁబడెను. పిండము పోఁగొట్టిన ప్రాజాపత్యమున నాల్గవభాగమును సమ్పూర్ణమున సగమును నచేతనమున ముప్పాతికయు సచేతనమున సర్వము నాచరింపవలయును. మొదటిదానియందు నొకటిరెండ్రోమములను రెండవదానియందు గడ్డమును మూడవదానియందు జుట్టువిడిచియును నాల్గవదానియందు జుట్టుకూడను క్షౌరము చేయించుకొనవలయును.

శ్లో. పాదేవస్త్రయుగంచైవ ద్విపాదేకాంస్యభాజనమ్
త్రిపాదేగోవృషంద్యాచ్చతుర్థేగోద్వయంస్మృతమ్. ౧౫.

మొదటిదానియందు రెండుపంచెలచాపును రెండవదానియందు కంచుపాత్రమును మూడవదానియందు వృషభమును నాల్గవదానియందు రెండు ఆవులను దానము చేయవలయును.

శ్లో. నిష్పన్నసర్వగాత్రస్తు దృశ్యతేవాసచేతనః
అంగప్రత్యంగసంపూర్ణే ద్విగుణంగోవ్రతంచరేత్. ౧౬.

అన్నియవయవములు పూర్ణములై కలుగుచు చూడఁబడినను సచేతనమైనను రెండింతలు గోవ్రతము లేక రెండు ప్రాజాపత్యములు చేయవలయును.

శ్లో. పాషాణేనాపిదండేన గావోయేనాభిఘాతితాః
శృంగభంగే చరేత్పాదం ద్వౌపాదావస్థిభంజనే. ౧౭.
త్రిపాదంచైవకర్ణేతు చరేత్సర్వంనిపాతనే. ౧౭½.

రాతితోనయినను కఱ్ఱతోనయినను గోవుకొమ్ము విఱుగఁగొట్టినవాఁడు నాల్గవభాగమును ఎముక విఱుగఁగొట్టినవాఁడు సగమును చెవియూడఁగొట్టినవాఁడు ముప్పాతికయు పడఁగొట్టినవాఁడంతయు ప్రాజాపత్య మాచరింపవలయును.

శ్లో. శృంగభంగేస్థిభంగేచ కటిభంగే తథైవచ
యదిజీవతిషణ్మాసాన్ ప్రాయశ్చిత్తం నవిద్యతే. ౧౮½.

కొమ్ములు, ఎముకలు, నడుము విఱుగఁగొట్టఁబడినపిదప నాఱుమాసములదనుక బ్రతికిన వధప్రాయశ్చిత్తము లేదు.

శ్లో. వ్రణభంగేతుకర్తవ్యం స్నేహాభ్యంగస్తుపాణినా
యవసశ్చోపహర్తవ్యో యావద్దృఢబలోభవేత్. ౧౯½.

వ్రతముచేయువాఁడు పుండుపడినచోటను విఱిగినచోటను చమురు రాచుచును మఱల దిట్టపడుదనుక సేవ చేయుచును నుండవలయును.

శ్లో. యావత్సంపూర్ణసర్వాంగ స్తావత్సంపోషయేన్నరః
గోరూపంబ్రాహ్మణస్యాగ్రే నమస్కృత్వా విసర్జయేత్. ౨౦½.

అస్థిభంగమాత్రముగా కొట్టినవాఁడు దాని చక్కఁగ మేపి బ్రాహ్మణుని యెదుట మ్రొక్కి విడువవలయును.

శ్లో. యత్ర ప్రహారైః సర్వాంగో దీనదేహో భవేత్తదా
గోఘాతుకస్యార్ధకం ప్రాయశ్చిత్తం వినిర్దిశేత్. ౨౧౫.

ఇట్లుచేసిన ప్రహారములన్నియు సంపూర్తిగాక యొడలుచిక్కియుండినవానికి గోఘాతుకున కు విధింపఁబడిన ప్రాయశ్చిత్తమున సగము నిర్దేశింపవలెను.

శ్లో. అంకక్రాంతకసంలగ్నాఖ్యాం వాహనే మోచనే తథా
రాత్రౌ సంగోపనార్థంతు న దుష్యేద్రోధబంధయోః. ౨౨౫.

ఆచ్ఛాదించుటయు, దానికి ముంగుగి పసుపు మొదలగు దానితో గర్తుచేయుటయు లేని దొమ్మ నడు బరువు పెట్టినను పంపినను, రాత్రి రక్షణమునకు పోనీయక కట్టిపెట్టినను, దోషములేదు.

శ్లో. అతివాహేఽతిదాహే చ నాసికాచ్ఛేదనే తథా
నదీపర్వతసంచారే ప్రాయశ్చిత్తం వినిర్దిశేత్. ౨౩౫.
అతిదాహే చరేత్పాదం ద్వౌపాదౌ వాహనే చరేత్
నాసిక్యే పాదహీనంతు చరేత్సర్వం నిపాతనే. ౨౪౫.

ఎక్కువగా కాల్చిన నాల్గవ భాగమును, ఎక్కువ బరువు పెట్టిన సగమును, ముక్కున త్రాడు బోయ చిల్లిపొడిచిన ముప్పాతికను, పడినప్పుడు పోసి తోలు నదుల కొండల ద్రిప్పి నశింపఁజేసిన సంపూర్ణము ప్రాయశ్చిత్తము చెప్పవలెను.

శ్లో. కాష్ఠలోష్టశిలాపాషాణైః శస్త్రైః ప్రవృద్ధతాబలాత్
వ్యాపాదయతి యో గాంతు తస్య శుద్ధిం వినిర్దిశేత్. ౨౫౫.
చరేత్సాంతపనం కాష్ఠే ప్రాజాపత్యం తు లోష్టకే
తప్తకృచ్ఛ్రం తు పాషాణే శస్త్రే చాప్యతికృచ్ఛ్రకమ్. ౨౬౫.

ఆవును కఱ్ఱతోఁ గొట్టిచంపిన సాంతపనమును (దీనిలక్షణము చెప్పఁబడఁగలదు), మంటి బెడ్డతోఁ గొట్టిచంపిన ప్రాజాపత్యమును, రాతితో గొట్టిచంపిన తప్తకృచ్ఛ్రమును, నాయుధమునఁ జంపిన నతికృచ్ఛ్రమును జేసిన శుద్ధులగుదురు.

శ్లో. పంచసాంతపనే గావః ప్రాజాపత్యే తథా త్రయః
తప్తకృచ్ఛ్రే భవంత్యష్టౌ అతికృచ్ఛ్రే త్రయోదశ. ౨౭౫.

సాంతపనమున నయిదుగోవులను ప్రాజాపత్యమున మూడును తప్తకృచ్ఛ్రమున నెనిమిదియు నతికృచ్ఛ్రమున పదమూడును, దానము చేయవలయును.

శ్లో. ప్రమాపణే ప్రాణభృతాం దద్యాత్తత్ప్రతిరూపకమ్
తస్యానురూపం మూల్యం వా దద్యాదిత్యబ్రవీన్మనుః. ౨౮౫.

ఇతరుల జంతువులఁ జంపిన యజమానులకు నాతియొక జంతువునయిన తగు వెలయయిన నీయఁజనునని మనువు చెప్పెను.

శ్లో. దహనాత్తువిపద్యేత అనడ్వాన్ యోక్త్రయంత్రితః
ఉక్తంపరాశరేణైవ హ్యేకపాదం యథావిధి. ౨౯౪.

కట్టిపెట్టఁబడియున్న యెద్దు గృహముకాలి చచ్చిన పరాశరుఁడు చెప్పినట్లొక పాదము కృచ్ఛ్రము యథాశాస్త్రముగఁ జేయవలెను.

శ్లో. రోధనంబంధనంచైవ భారప్రహరణంతథా
దుర్గప్రేరణయోక్త్రంచ నిమిత్తానివధస్యషట్. ౩౦౪.

మేయకుండ నాపుట, కట్టిపెట్టుట, బరువేయుట, కొట్టుట, కొండలపైఁ దోలుట, నడుము పలుపునుగట్టుట, ఈయాఱును గోహత్యకు కారణములగును.

శ్లో. బంధపాశసుగుప్తాంగో మ్రియతేయదిగోపశుః
భవనేతస్యపాపీస్యా త్ప్రాయశ్చిత్తార్ధమర్హతి. ౩౧౪.

రక్షణార్థము పలుపుమ్ము గట్టినప్పటికిని గోవు చచ్చిన పాపము సగము ప్రాయశ్చిత్తమునఁ బోవును.

శ్లో. ననారికేళైర్నచశాణవాలై ర్నచాపిమౌంజై ర్నచవల్కశృంఖలైః
ఏతైస్తుగావోనిబంధనీయా బద్ధ్వాపితిష్ఠే త్పరశుంగృహీత్వా.

కొబ్బరిపీచు, జనుపనార, ముంజగడ్డి, నారలు, వీనితో చేయఁబడిన త్రాళ్లచే గొలుసులచే గోవులఁ గట్టరాదు. వేఱుత్రాళ్లు దొరకక కట్టినను మెలకువతో గొడ్డలి పుచ్చుకొని కనిపెట్టియుండవలెను.

శ్లో. కుశైఃకాశైశ్చబధ్నీయా ద్గోపశుందక్షిణాముఖమ్. ౩౩.

దర్భత్రాళ్లతోనయిన రెల్లుత్రాళ్లతోనయిన దక్షిణముఖముగ గోవును కట్టిపెట్టవలయును.

శ్లో. పాశలగ్నాగ్నిదగ్ధాసు ప్రాయశ్చిత్తం నవిద్యతే. ౩౩౪.

ఈత్రాళ్ల నిప్పు దగులుకొని కాలినను పాపములేదు.

శ్లో. యదితత్రభవేత్కాష్ఠం ప్రాయశ్చిత్తం కథంభవేత్
జపిత్వాపావనీందేవీం ముచ్యతేతత్రకిల్బిషాత్. ౩౪౪.

ఈత్రాడున కాడమేదైననుండి కాలిన నాదోషము గాయత్రీజపమువలనఁ బోవును.

శ్లో. ప్రేరయన్కూపవాపీషు వృక్షచ్ఛేదేషుపాతయన్
గవాశనేషువిక్రీణం స్తతఃప్రాప్నోతిగోవధమ్. ౩౫౪.

ఆవును, నూతులు బావులున్నచోటికిని చెట్లు నరికెడుచోటికిని తోలినను, మాంసము తినువారి కమ్మినను, గోహత్య చేసినవాఁడగును.

శ్లో. ఆరాధితస్తుయఃకశ్చి ద్భిన్నకక్షోయదాభవేత్
శ్రవణంహృదయంభిన్నం మగ్నోవాకూపసంకటే. ౩౬౪.

కూపాదుత్క్రమణేనైవ భగ్నో వా గ్రీవపాదయోః
సఏవ మ్రియతే తత్ర త్రీన్ పాదాంస్తు సమాచరేత్. ౩౭॥.

అచ్చుపోసిన యెద్దాంబోతును పూజించి పరుగెత్తింతురు. అప్పుడు రొమ్ము, చెవి, కడుపయిన బద్దలయినను, పాడుబావిలోంబడి వెలికి లాగునపుడు, మెడ కాళ్లు విరిగియైన చచ్చిన త్రిపాదకృచ్ఛ్రము చేయవలెను.

శ్లో. కూపఖాతే తటాబంధే నదీబంధే ప్రపాసుచ
పానీయేషు విపన్నానాం ప్రాయశ్చిత్తం నవిద్యతే. ౩౮॥.

ఆవులు లోతుబావులలో, పెద్దచెఱువులలో, నదుల యానకట్టల్లోను, నీళ్లుత్రావవిగ వచ్చిన యజమానునకు పాపములేదు.

శ్లో. కూపఖాతే నదీఖాతే తటాఖాతే తథైవచ
అన్యేషు ధర్మఖాతేషు ప్రాయశ్చిత్తం నవిద్యతే. ౩౯॥.

ధర్మముకొఱకు నూతులు, చిటెరెవులు, చెఱువుగేవులు, మఱియేవియైన త్రవ్వించినవారు వానియందు దావులుపడి చచ్చినను పాపముంబొందరు.

శ్లో. వేశ్మద్వారే నివాసేషు ఘోషరక్షాంతునిఃచ్ఛృతి
స్వకార్యగృహఖాతేషు ప్రాయశ్చిత్తం వినిర్దిశేత్. ౪౦॥.

ఇంటిలోనికి వెడలుచు వచ్చుచుండెడు మార్గమునను, పసులసాలయందును గోతులు త్రవ్వినవారును, ఇంటిపనుల కొఱకు తిరిగెడుచోట గోతులు త్రవ్వినవారును, ఆగోతులయం దావులు పడిచచ్చిన పాపముంబొందుదురు.

శ్లో. నిశిబంధనిరోధేషు సర్పవ్యాఘ్రహతేషుచ
అగ్నివిద్యుద్విపన్నాసు ప్రాయశ్చిత్తంనవిద్యతే. ౪౧॥.

రక్షణమునకై రాత్రి ప్రాంతకొట్టములఁ గట్టివేయఁబడిన యావులు పాములచేతఁగాని పులులచేతఁగాని చంపఁబడినను, ఇంట నిప్పంటుకొని పిడుగపడి చచ్చినను, యజమానునకు పాపములేదు.

శ్లో. గ్రామఘాతే శరౌఘేణ వేశ్మభంగాన్నిపాతనే
అతివృష్టిహతానాంచ ప్రాయశ్చిత్తంనవిద్యతే. ౪౨॥.

శత్రువు లూరుకొట్టినపుడు బాణములు తగిలియైన నిల్లువిఱిగిపడియైన నతివర్షము కురిసియైన నావులు చచ్చినను స్వామికి పాపములేదు.

శ్లో. సంగ్రామే నిహతాయేచ యేదగ్ధావేశ్మకేషుచ
దావాగ్నిగ్రామఘాతేషు ప్రాయశ్చిత్తం నవిద్యతే. ౪౩॥.

ఆవులు యుద్ధమున చచ్చినను, పాకల నగ్నియంటిం మటచే చచ్చినను, అడవినిప్పున నూరు తగులఁబడి చచ్చిన నధిపతికి దోషములేదు.

శ్లో. యంత్రితాగౌశ్చికిత్సార్థం మూఢగర్భవిమోచనే
యత్నేకృతే విపద్యేత ప్రాయశ్చిత్తం నవిద్యతే. ౪౪॥.

రోగము మాన్పుటకుఁ గాల్చుటకయిన కోయుటకయిన కట్టినను గర్భము వెడలింప యత్నించినను చావు సంభవించినను వాపములు చేయువారికి పాపములేదు.

శ్లో. వ్యాపన్నానాంబహూనాంచ బంధనేరోధనేపివా
భిషఙ్మిథ్యాప్రచారేణ ప్రాయశ్చిత్తం వినిర్దిశేత్. ౪౫.

కట్టుటచేతనయిన మేతయాటంక పెట్టుటచేతనైన పెక్కుగోవులు చచ్చిన వైద్యుఁడు శాస్త్రముతప్పి చికిత్సచేసినప్పుడువలె రెండంతలు పాపము వచ్చును.

శ్లో. గోవృషాణాం విపత్తౌచ యావంతః ప్రేక్షకాజనాః
అనివారయతాం తేషాం సర్వేషాంపాతకంభవేత్. ౪౬.

ఆవులు, ఎద్దులు చచ్చిపోవునపుడు తప్పింప యత్నింపక చూచుచుండు జనులందఱు పాపముం బొందుదురు.

శ్లో. ఏకోహతోయైర్బహుభిస్సమేతైర్నజ్ఞాయతేయస్యహతోభిఘాతాత్
దివ్యేనతేషాముపలభ్యహంతా నివర్తనీయో నృపసన్నియుక్తైః. ౪౭.

ఒక్కగోవును పలువురు జనులుకూడి కొట్టిచంపినపుడు ఎవనిదెబ్బవలన చచ్చుటయు తేటపడకున్న రాజుయొక్కపురుషులు దైవశోధనముచే కొట్టినవాని వేరుపఱచి ప్రాయశ్చిత్తము చేయింపవలెను.

శ్లో. ఏకాచేద్బహుభిః కాచిద్దైవాద్వ్యాపాదితాయది
పాదంపాదంతు హత్యాయాం చరేయుస్తే పృథక్పృథక్. ౪౮.

దైవవశమున నొకగోవును పలువురు చంపిన వారందఱు గోహత్యకు విధింపఁబడిన ప్రాయశ్చిత్తమున నాల్గవభాగము చేసికొనవలయును.

శ్లో. హతేషురుధిరందృశ్యం వ్యాధిగ్రస్తఃకృశోభవేత్
లాలాభవతిదంతేషు ఏవమన్వేషణంభవేత్. ౪౯.

కొట్టిన రక్తముగపడును. తెగులుకొన్న చిక్కియుండును. పాము కఱచిన చొంగలుకలుగును. ఇట్టిగురుతులచే వెదకి కారణము కనుఁగొనవలయును.

శ్లో. గ్రాసార్థంచోదితోవాపి అధ్వానంనైవగచ్ఛతి. ౫౦.

దెబ్బలు కనుపడకుండిన మేతకుఁ దోలిన మేయక త్రోవపట్టి నడుచుట, లోపల నవయవములు విరుగుటకు గుఱుతుగ నుండును.

శ్లో. మనునాచైవమేకేన సర్వశాస్త్రాణిజానతా
ప్రాయశ్చిత్తంతు తేనోక్తం గోఘ్నశ్చాంద్రాయణంచరేత్. ౫౧.

సమస్తశాస్త్రము లెఱింగిన ముఖ్యుఁడయిన యామనువుచేతను నిట్లు గోహత్యచేసినవాఁడు చాంద్రాయణము చేసికొనునదియని ప్రాయశ్చిత్తము విధింపఁబడినది.

శ్లో. కేశానాంరక్షణార్థాయ ద్విగుణంవ్రతమాచరేత్
ద్విగుణేవ్రతఆదిష్టే దక్షిణాద్విగుణాభవేత్. ౫౨.

తలవెండ్రుకల నుండి ముక్కోఁదలఁచిన స్త్రీ ప్రాయశ్చిత్తము రెండంతలు చేయవలెను. అట్టి వ్రతము చేసినపుడు దక్షిణయు రెండంత లీయవలయును.

శ్లో. రాజా వా రాజపుత్రో వా బ్రాహ్మణో వా బహుశ్రుతః
అకృత్వా వపనం తస్య ప్రాయశ్చిత్తం వినిర్దిశేత్. ౫౩.

రాజైన, రాజకొడుకైన, మిక్కిలి వినికిగల బ్రాహ్మణుఁడయిన క్షౌరము చేయించుకొనకుండిన నిట్లు ప్రాయశ్చిత్తము చెప్పవలయును.

శ్లో. సర్వాన్ కేశాన్ సముద్ధృత్య ఛేదయేదంగుళద్వయమ్
ఏవం నారీకుమారీణాం శిరసో ముండనం స్మృతమ్. ౫౪.

సువాసినులకును, కన్యలకును, వపనము చేయింపవలసివచ్చినపుడు వెండ్రుకలన్నిటిని చేతఁబట్టి రెండంగుళములు మాత్రము కత్తిరింపవలయును.

శ్లో. న స్త్రియాః కేశవపనం న దూరే శయనాసనమ్
న చ గోష్ఠే వసేద్రాత్రౌ న దివా గా అనువ్రజేత్. ౫౫.
నదీషు సంగమే చైవ అరణ్యేషు విశేషతః
న స్త్రీణామజినం వాసో వ్రతమేవ సమాచరేత్. ౫౬.

స్త్రీలకు మొదళ్లంట క్షౌరమును, దూరముగ నావులున్నచోట పరుండుటయు కూర్చుండుటయు నావులదొడ్డియందు రాత్రి నివసించుటయు, పగలు గోవులవెంబడి చనుటయు, నదులు సముద్రమున గలియుచోటుల నడవులయందును నివసించుటయు చర్మములు ధరించుటయు కూడవు. ఒక్క వ్రతమే చేయవలెను.

శ్లో. కుర్యాత్త్రిషవణస్నానం సురాణామర్చనం తథా
బంధుమధ్యే వ్రతం తాసాం కృచ్ఛ్రం చాంద్రాయణాదికమ్. ౫౭.

మూడువేళల స్నానమును, దేవతల పూజించుటయును, కృచ్ఛ్రము చాంద్రాయణము మొదలగు వ్రతములు చుట్టముల నడుమ చేయుటయు స్త్రీలకావశ్యకములగును.

శ్లో. గృహేషు సతతం తిష్ఠేచ్ఛుచిర్నియమమాచరేత్. ౫౮.

వ్రతము సాంతమగుదనుక నింట నెప్పుడునుండి పవిత్రురాలయి నీమము నడపవలయును.

శ్లో. ఇహ యో గోవధం కృత్వా ప్రచ్ఛాదయితుమిచ్ఛతి
స యాతి నరకం ఘోరం కాలసూత్రమసంశయమ్. ౫౯.

ఈలోకమున నెవఁడయిన గోహత్యఁజేసి యెవరికి తెలియకుండ జేయఁగోరిన, వాఁడు భయంకరమయిన కాలసూత్రమనెడు నరకముం బొందును. నిస్సందేహము.

శ్లో. విముక్తో నరకాదస్మాన్మర్త్యలోకేషు జాయతే
క్లీబో దుఃఖీ చ కుష్ఠీ చ సప్త జన్మాని వై నరః. ౬౦.

ఆనరకమువలన విడివడి మనుష్యలోకమున నపుంసకుఁడును దుఃఖముగలవాఁడును కుష్ఠరోగముగలవాఁడునై యేడు జన్మము లెత్తును.

శ్లో. తస్మాత్పరీక్ష్యమాణం తత్పాపం నిర్దిష్టం వ్రతమాచరేత్
స్త్రీబాలనృపగోవిప్రేష్వతికోపం విసర్జయేత్. ౬౦౪.

ఆ హేతువువలన తనపాపము తెలిపి విధింపఁబడిన ప్రాయశ్చిత్త మొనర్చి పిమ్మట స్త్రీలు పిల్లలు, రాజు, గోవులు, బ్రాహ్మణులు, వీరియందు మిక్కిలి కోపము లేనివాఁడుగా నుండవలయును.

నవమాధ్యాయము సంపూర్ణము.

ప్రాయశ్చిత్తకాండము.

దశమాధ్యాయము.

శ్లో. చాతుర్వర్ణ్యేషు సర్వేషు హితాం వక్ష్యామి నిష్కృతిమ్
అగమ్యాగమనే చైవ శుద్ధ్యై చాంద్రాయణం చరేత్. ౧.

నాలుగు వర్ణములయందును నన్నిటియందును పాపపరిహారమునకు ననుకూలమైన ప్రాయశ్చిత్తముం జెప్పెదను. స్వభార్యకంటె నితర స్త్రీ సంగమింపఁదగనియది. సంగమించిన పవిత్రతకొరకు చాంద్రాయణము చేయవలెను.

శ్లో. ఏకైకం హ్రాసయేద్గ్రాసం కృష్ణే శుక్లే చ వర్ధయేత్
అమావాస్యాం న భుంజీత హ్యేష చాంద్రాయణో విధిః. ౨.

బహుళపాడ్యమినాడు వ్రతమారంభించి పదునాలుగు కబళములు భుజించి విదియ మొదలనుదిన మొక్కొక్క కబళములు తగ్గించుచు నమావాస్యనాఁ డుపవాసము చేసి మరల శుద్ధపాడ్యమినాఁ డొకకబళము భుజించి ప్రతిదిన మొక్కొక్కకబళము వృద్ధి చేయవలయును. ఇదిగద చాంద్రాయణవిధానము.

శ్లో. కుక్కుటాండప్రమాణం తు గ్రాసం వై పరికల్పయేత్
అన్యథాభావదోషేణ న ధర్మో న చ శుధ్యతి. ౩.

ఆకబళము కోడిగ్రుడ్డంతటిదిగ చేయవలయును. ఇంతకంటె నెక్కువగ చేయుటవలన నరుపాపమువలన నావ్రతము చెడునుగాన చ పరలోకముఁ గలిగించుపుణ్యమును పాపపరిహారకమును కలుగవు.

శ్లో. ప్రాయశ్చిత్తే తతశ్చీర్ణే కుర్యాద్బ్రాహ్మణభోజనమ్
గోద్వయం వస్త్రయుగ్మం చ దద్యాద్విప్రేషు దక్షిణామ్. ౪.

ప్రాయశ్చిత్తము చేసికొనిన యనంతరము బ్రాహ్మణులకు భోజనము పెట్టవలయును. రెండు గోవులను వస్త్రములజోడును బ్రాహ్మణులకు దక్షిణ యీయవలయును.

శ్లో. చండాలీం వా శ్వపాకీం వా అనుగచ్ఛతి యో ద్విజః
త్రిరాత్రముపవాసిత్వా విప్రాణామనుశాసనాత్. ౫.

సశిఖం వపనం కృత్వా ప్రాజాపత్యద్వయం చరేత్
గోద్వయం దక్షిణాం దద్యాచ్ఛుద్ధిం పారాశరోఽబ్రవీత్. ౬.

చండాలీ, (శూద్రునివలన బ్రాహ్మణస్త్రీయందుఁ బుట్టినది) శ్వపాకీ (క్షత్రియునివలన ఉగ్రస్త్రీ యందుఁ బుట్టినది) స్త్రీలతో సంగమించిన బ్రాహ్మణుఁడు మూఁడుదినములు లుపవాసము చేసి శిఖతోఁగూడ క్షౌరము చేయించుకొని రెండు ప్రాజాపత్యములు చేసి రెండు గోమిథునము దక్షిణ యిచ్చిన శుద్ధుఁడగునని పరాశరుఁడు చెప్పెను.

శ్లో. క్షత్రియో వాథ వైశ్యో వా చండాలీం గచ్ఛతో యది
ప్రాజాపత్యద్వయం కుర్యాద్దద్యాద్గోమిథునద్వయమ్. ౭.

రాజైన, కోమటియైన, చండాలస్త్రీతో సంగమించిన రెండు ప్రాజాపత్యములు చేసి గోమిథునములు దానము చేయవలయును.

శ్లో. శ్వపాకీం వాథ చండాలీం శూద్రో వా యది గచ్ఛతి
ప్రాజాపత్యం చరేత్కృచ్ఛ్రం చతుర్గోమిథునం దదేత్. ౮.

కాపు, చండాలినైన, శ్వపాకినైన, పొందినచో ప్రాజాపత్యకృచ్ఛ్రముఁ జేసి నాలుగు గోవులను నాలుగు వృషభములను దానము చేయవలయును.

శ్లో. మాతరం యది గచ్ఛేత్తు భగినీం స్వసుతాం తథా
ఏతాస్తు మోహితో గత్వా త్రీణి కృచ్ఛ్రాణి సంచరేత్. ౯.
చాంద్రాయణత్రయం కుర్యాచ్ఛిశ్నచ్ఛేదేన శుధ్యతి. ౯½.

ఎఱుంగక, కన్నతల్లి, ఒకతల్లికడుపునఁ బుట్టిన తోఁబుట్టువు, స్వసుత (తనకుఁ) బుట్టిన కూఁతురు, వీరిఁగూడిన మూఁడుకృచ్ఛ్రములు చేయవలయును. మూఁడుచాంద్రాయణములు చేయవలయును. శిశ్నము కోసికొనుటచేత శుద్ధుఁడగును.

శ్లో. మాతృష్వసృగమే చైవ ఆత్మమేఢ్రనికర్తనః. ౧౦.

కన్నతల్లియొక్క యప్పచెల్లెండ్రతో నెఱిఁగి సంగమించినను నిట్లే శిశ్నము ఛేదించుకొనవలయును.

శ్లో. అజ్ఞానేన తు యో గచ్ఛేత్కుర్యాచ్చాంద్రాయణద్వయమ్
దశగోమిథునం దద్యాచ్ఛుద్ధిం పారాశరోఽబ్రవీత్. ౧౧.

వారి నెఱుంగక కూడిన రెండుచాంద్రాయణములు చేసి పదియావులను పదివృషభములను దానముచేసిన శుద్ధికలుగునని పరాశరుఁడు చెప్పెను.

శ్లో. పితృదారాన్ సమారుహ్య మాతురాప్తాంతు భ్రాతృజామ్
గురుపత్నీం స్నుషాం చైవ భ్రాతృభార్యాం తథైవ చ. ౧౨.
మాతులానీం సగోత్రాం చ ప్రాజాపత్యత్రయం చరేత్
గోద్వయం దక్షిణాం దద్యాచ్ఛుధ్యతే నాత్ర సంశయః. ౧౩.

కన్యకాస్త్రీలను, శక్త్యాగతం జేసిభార్యలను, తల్లి చెలికత్తెను, సహోదరునికూతును, గురుభార్యను కోడలిని, స్నేహితుని భార్యను, మేనమామ భార్యను, తనవంశపు స్త్రీని కూడినవాడు మూడు ప్రాజాపత్యములు చేసి గోమిథునము దక్షిణయిచ్చిన పవిత్రుడగును. దీని సందియములేదు.

శ్లో. పశువేశ్యాదిగమనే మహిష్యుష్ట్రీం కపీంతథా
ఖరీంచసూకరీంగత్వా ప్రాజాపత్యంసమాచరేత్. ౧౩.

పశువులను, వెలయాలిని, గేదెను, లొట్టిపిట్టను, కోతిని, గాడిదెను, పందిని, కూడిన ప్రాజాపత్యము చేయవలెను.

శ్లో. గోగామీచత్రిరాత్రేణ గామేకాం బ్రాహ్మణేదదత్. ౧౪.

గోవుతో సంగమించిన బ్రాహ్మణుడు మూడుదినము లుపవాసముచేసి యొకయావును దానముచేసిన శుద్ధుడగును.

శ్లో. మహిష్యుష్ట్రీఖరీగామీ త్వహోరాత్రేణశుధ్యతి. ౧౫.

గేదె, లొట్టిపిట్ట, గాడిదె, వీని నొక్క పర్యాయము కూడినవాడొకపగలు రాత్రియు నుపవాసము చేసిన పవిత్రుడగును.

శ్లో. డామరేసమరేవాపి దుర్భిక్షేవాజనక్షయే
బందీగ్రాహేభయార్తావా సదాస్వస్త్రీం నిరీక్షయేత్. ౧౬.

శత్రుసైన్యమువలన నుపద్రవము, యుద్ధము, కఱవు, బహుజనులు చచ్చుట, బలాత్కారమున స్త్రీల నెత్తుకొనిపోవుట, భయమువలనిపిడ, ఇట్టియాపదల నెల్లప్పుడును తనభార్యను రక్షించుకొనవలెనుగాని యుపేక్షించి తానే పరుగెత్తరాదు.

శ్లో. చండాలైస్సహసంపర్కం యానారీకురుతేతతః
విప్రాన్దశవరాన్కృత్వా స్వకందోషంప్రకాశయేత్. ౧౭.

చండాలురతో సంపర్కము కలిగిన స్త్రీ శ్రేష్ఠులగు బ్రాహ్మణుల పదుగురను సభచేయించి కొని తనపాపము వారితో విన్నవింపవలయును.

శ్లో. ఆకంఠసమ్మితేకూపే గోమయోదకకర్దమే
తత్రస్థిత్వా నిరాహారా త్వహోరాత్రేణ నిష్క్రమేత్. ౧౮.
సశిఖంవపనంకృత్వా భుంజీయాద్యావకౌదనమ్
త్రిరాత్రముపవాసిత్వా త్వేకరాత్రంజలేవసేత్. ౧౯.
శంఖపుష్పలతామూలం పత్రంవా కుసుమంఫలమ్
సువర్ణంపంచగవ్యంచ క్వాథయిత్వా పిబేజ్జలమ్. ౨౦.
ఏకభుక్తంచరేత్పశ్చా ద్యావత్పుష్పవతీభవేత్
వ్రతంచరతితద్యావ త్తావత్సంవసతేబహిః. ౨౧.

తరువాత వారు [illegible] గలవారి [illegible] దాపు పేడ నీళ్లు నిండుకొని దానియందు ఉపవాసము [illegible] రాత్రియందు [illegible] వెలుపటి [illegible] వపనము చేయించు కొని యుపాన్నము [illegible] నాల్గవదినమున [illegible] లోపలగల నీళ్ళు [illegible] నమున, [illegible] ఆవు, [illegible], పండుము, బంగారు, పంచ గవ్యములు [illegible] మొదలు, [illegible] నొంటిపూట భుజింపవలెను. [illegible] నలుసల నే యుండవలెను.

శ్లో. ప్రాయశ్చిత్తే [illegible] కుర్యాద్బ్రాహ్మణ [illegible]
[illegible] మంత్రాన్ [illegible]. — ౨౨.

[illegible] చేసినవాని [illegible] పుణ్యముడెట్టి [illegible] ముసు [illegible] చేసిన [illegible].

శ్లో. చాండాల [illegible] ప్రాయశ్చిత్తమ్
[illegible] మాచరేత్. — ౨౩.

నాలుగు [illegible] చాండాల [illegible] శుద్ధి [illegible]. భూమి [illegible] చేయవలెను [illegible] జనుముగాని విడువరాదు.

శ్లో. [illegible] మూలాత్
కృత్వా సాంతపనం కృచ్ఛ్రం [illegible] బ్రాహ్మణః. — ౨౪.

[illegible] సాంతపనకృచ్ఛ్రము చేసిన [illegible] పరాశరుడు చెప్పెను.

శ్లో. సకృద్భుక్తా [illegible] నారీ నేచ్ఛంతీ పాపకర్మభిః
ప్రాజాపత్యేన శుద్ధ్యేత [illegible]. — ౨౫.

ఏ స్త్రీ [illegible] చే [illegible] గింపబడునో యా స్త్రీ ప్రాజాపత్య [illegible].

శ్లో. [illegible] యస్య [illegible] పిబేత్
[illegible] యాతే. — ౨౬.

[illegible] వాడు [illegible] గలవాడగును. అట్టి [illegible] రూపమయిన [illegible].

శ్లో. గాయత్రీంజపమానస్తు కృచ్ఛ్రం సాంతపనంచరేత్. — ౨౬.

ఆపుడు [illegible] గాయత్రిని జపించుచు సాంతపనకృచ్ఛ్రము చేయవలెను.

శ్లో. గోమూత్రం గోమయం క్షీరం దధిసర్పిః కుశోదకమ్
ఏకరాత్రోపవాసశ్చ కృచ్ఛ్రం సాంతపనం స్మృతమ్. — ౨౭.

ఆవుపంచితము, గోమయము, పాలు, పెరుగు, నేయి, దర్భలనీళ్లు, ఈ యారింటి నారింటి ముఖ్య [illegible] భుజించుటయును [illegible] నుపవాసము చేయుటయును సాంతపనకృచ్ఛ్రమనబడును.

శ్లో. జారేణజనయేద్గర్భం మృతే త్యక్తే గతే పతౌ
తాంత్యజేత్పరేరాష్ట్రే పతితేపాపకారిణీమ్. ౨౮॥

భర్త చనిపోయినను, దేశాంతరము వెడలి వార్త తెలియకుండినను, ఏ స్త్రీ నివారించువారు లేక పరపురుషునితోఁగూడి బిడ్డల గనునో, పాపముచేయు స్వభావముగల యాపాపత్మురాలిని పరదేశము వెడలఁగొట్టవలయును.

శ్లో. బ్రాహ్మణీతుయదాగచ్ఛేత్పరపుంసా సమన్వితా
సాతునష్టావినిర్దిష్టా నతస్యాగమనంపునః. ౨౯॥

ఏ బ్రాహ్మణ స్త్రీ తండ్రి మగఁడు మొదలగువారుగాక తక్కిన పురుషునితోఁ బ్రేమముగఁ గూడి దేశాంతరము వెడలునో, దాని నష్టురాని బంధువులలో ప్రకటింపఁదగును. అది మరల నింటికివచ్చిన వెడలఁగొట్టఁజనును.

శ్లో. కామాన్మోహాత్తుయాగచ్ఛేత్త్యక్త్వాబంధూన్సుతాన్పతిమ్
సాతునష్టాపరేలోకే మానుషేషు విశేషతః. ౩౦॥

ఏ స్త్రీ బంధువులను, పెనిమిటిని, కొడుకులను విడిచి కామముచేనైన శాస్త్రమెఱుంగకనైన గ్రామాంతరముల చిరకాలముండుటకు వెడలునో దానికి పరలోకము చెడును. బంధువులలో నెన్నఁడును చేర్పఁబడదుగాన నిహలోకము మిక్కిలిచెడును.

శ్లో. మదమోహగతానారీ క్రోధాద్దండాదితాడితా
అద్వితీయాగతాచైవ పునరాగమనంభవేత్. ౩౧॥

ఏ స్త్రీయైన పెద్దలమొదల నవమానముగాని యవివేకముగాని చెందుటవలన కోపించి పెనిమిటి మొదలగువారు కఱ్ఱలు మొదలగువానితోఁ గొట్టిన నొక్కతెయు నిచ్చవచ్చినట్లు వెడలిన నది మరల నింటికి రావచ్చును.

శ్లో. దశమేతుదినేప్రాప్తే ప్రాయశ్చిత్తంనవిద్యతే
దశాహంనత్యజేన్నారీం త్యజేన్నష్టశ్రుతాంతథా. ౩౨॥
భర్తాచైవచరేత్కృచ్ఛ్రం కృచ్ఛ్రార్ధంచైవ బాంధవాః. ౩౩.

ఇట్లు వెడలిన స్త్రీ పదిదినములదనుక వ్యభిచరించినట్లు వినరాకున్న ప్రాయశ్చిత్తము లేకుండఁ జేర్చుకొనఁదగునుగాని విడువరాదు. చెడినట్లు వినవచ్చిన విడువనగు. విడువనియెడల మగఁడు కృచ్ఛ్రమును బంధువులు సగముకృచ్ఛ్రమును చేయవలయును.

శ్లో. తేషాంభుక్త్వాచపీత్వాచ అహోరాత్రేణ శుధ్యతి. ౩౪॥

అట్లు ప్రాయశ్చిత్తము చేసికొననివారియింట భోజనముచేసినను నీళ్లు త్రావినను నొకదిన ముపవాసముచేత శుద్ధుఁడగును.

శ్లో. బ్రాహ్మణీతుయదాగచ్ఛేత్పరపుంసావివర్జితా
గత్వాపుంసశ్శతంయాతి త్యజేయుస్తాంతుగోత్రిణః. ౩౫॥

బ్రాహ్మణ స్త్రీ కోపముచేతనైనఁ గొట్టుట మొదలగు కారణముచేతనయిన లేచిపోయినపుడు పరపురుషునితోఁ గూడకున్నను, క్రుద్ధలినపిదప నూర్లకొలఁది పురుషులతో సంగమించునని తెలంచి బంధువులు దానిని విడతురు.

శ్లో. పుంసాయదిగృహంగచ్ఛేత్తదశుద్ధంగృహంభవేత్
పితిమాతృగృహంగచ్ఛే జ్జారస్యైవతు తద్గృహమ్.. ౩౫ ప.

ఈచెడిన బ్రాహ్మణ స్త్రీ యేపురుషునితో నివసించుటకొఱకు మగఁడు, తల్లి, జారుఁడు మొదలగు నెవరియిల్లు ప్రవేశించిన నాయిల్లపవిత్రమగును.

శ్లో. ఉల్లిఖ్యతద్గృహంపశ్చా త్పంచగవ్యేనసేచయేత్
త్యజేచ్చ మృణ్మయంపాత్రం వస్త్రంకాష్ఠంచ శోధయేత్. ౩౬ ప.

ఆయిల్లంతయు త్రవ్వి పిదప పంచగవ్యము చల్లవలయును. మంటికుండలు తీసివేయవలెను. బట్టలును కఱ్ఱసామానులను వెనుకఁజెప్పినట్లు శుద్ధిచేయవలెను.

శ్లో. సంభారాం చ్ఛోధయంత్సర్వా న్గోకేశైశ్చ ఫలోద్భవాత్
తామ్రాణిపంచగవ్యేన కాంస్యానిదశభస్మభిః. ౩౭ ప.

కొబ్బరిచిప్పలు మొదలగు పండ్లవలన గలిగిన పాత్రముల గోవుతోకతో నీళ్లు చల్లుటచేతను రాగివస్తువులను పులుసుతోను పంచగవ్యముతోను కంచుపాత్రములు పదిమాట్లు వెలిబూడిదతోఁ దోముటచేతను శుద్ధిచేయవలెను.

శ్లో. ప్రాయశ్చిత్తంచరేద్విప్రో బ్రాహ్మణైరుపపాదితమ్
గోద్వయందక్షిణాందద్యా త్ప్రాజాపత్యద్వయంచరేత్. ౩౮ ప.

ఇట్లుపకరణముల శుద్ధియొనర్చి యాయింటియజమానుఁడు బ్రాహ్మణులచే విధింపఁబడిన ప్రాయశ్చిత్తముఁ జేసికొని యావును వృషభమును దానముచేసి రెండుప్రాజాపత్యములు చేయవలెను.

శ్లో. ఇతరేషామహోరాత్రం పంచగవ్యంచశోధనమ్
ఉపవాసైర్వ్రతైఃపుణ్యై స్స్నానసంధ్యార్చనాదిభిః. ౩౯ ప.

ఆయింటనున్న తక్కినజనులను నొకదినముపవాసమును పంచగవ్యము పుచ్చుకొనుటయు శుద్ధిగలిగించును. వారితో వ్యవహరించువారు, ఉపవాసములు, పుణ్యవ్రతములు, స్నానము, సంధ్య, దేవతార్చనము, మంత్రజపము, వ్రేలిమి, కనికరము, దానము, వీనిలో నొకదానిచే శుద్ధులగుదురు.

శ్లో. జపహోమదయాదానై శ్శుధ్యంతేబ్రాహ్మణాదయః
ఆకాశంవాయురగ్నిశ్చ మేధ్యంభూమిగతంజలమ్. ౪౦ ప.
నదుష్యంతిచదర్భాశ్చ యజ్ఞేషు చమసాయథా. ౪౧.

యజ్ఞములయందు చమసములను పాత్రములవలె నాయింటి యాకాశము, గాలి, నిప్పు, భూమియందున్న నీరును, దర్భలును, పవిత్రములు. వానికి నపవిత్రతఁ గలుగదు.

దశమాధ్యాయము సంపూర్ణము.

ప్రాయశ్చిత్త కాండము.

ఏకాదశాధ్యాయము.

శ్లో. అమేధ్యరేతో గోమాంసం చండాలాన్నమథాపి వా
యది భుక్తం తు విప్రేణ కృచ్ఛ్రం చాంద్రాయణం చరేత్. ౧.

బ్రాహ్మణుఁడు అపవిత్ర పదార్థములు కలిసిన యన్నము, రేతస్సు, గోమాంసము, చండాలుని యన్నము తిన్న చాంద్రాయణమను కృచ్ఛ్రము చేయవలెను.

శ్లో. తథైవ క్షత్రియో వైశ్యోఽప్యర్ధం చాంద్రాయణం చరేత్
శూద్రోఽప్యేవం తథా భుంక్తే ప్రాజాపత్యం సమాచరేత్. ౨.
పంచగవ్యం పిబేచ్ఛూద్రో బ్రహ్మకూర్చం పిబేద్ద్విజః
ఏకద్విత్రిచతుర్గావో దద్యాద్విప్రాద్యనుక్రమాత్. ౩.

రాజును, కోమటియు, వీనిభుజించిన సగము చాంద్రాయణము చేయవలెను. శూద్రుఁడు నిట్లు భుజించిన ప్రాజాపత్యము చేయవలయును. పిదప శూద్రుఁడు పంచగవ్యము పుచ్చుకొనవలెయును. తక్కిన మూడు జాతులవారును బ్రహ్మకూర్చము (పంచగవ్యము) పుచ్చుకొనునది. బ్రాహ్మణులు మొదలగువారు వరుసగ నొక్కటి రెండు మూడు నాలుగు గోవులనయిన బంగారమునయిన దానము చేయవలయును.

శ్లో. శూద్రాన్నం సూతకాన్నం చ అభోజ్యస్యాన్నమేవ చ
శంకితం ప్రతిషిద్ధాన్నం పూర్వోచ్ఛిష్టం తథైవ చ. ౪.
యది భుక్తం తు విప్రేణ అజ్ఞానాదాపదోఽపి వా
జ్ఞాత్వా సమాచరేత్కృచ్ఛ్రం బ్రహ్మకూర్చేన పావనమ్. ౫.

బ్రాహ్మణుఁడు తెలియకయయిన నాపదవలననైన శూద్రులయొక్క యన్నము ఆశౌచము వచ్చినవారియన్నము, తినఁగూడనివారి యన్నము, విషసందేహములగల యన్నము, శాస్త్రముచే నిషేధింపఁబడినయన్నము, పూర్వమెంగిలి చేయఁబడినదియునగు నన్నమును దినిన తెలిసిన కృచ్ఛ్రము చేసి బ్రహ్మకూర్చమునే శుద్ధిచేసికొనవలెను.

బాలైర్నకులమార్జారై రన్నముచ్ఛిష్టితం యదా
తిలదర్భోదకైః ప్రోక్ష్య శుధ్యతే నాత్ర సంశయః. ౬.

బిడ్డల చేతను, ముంగిసలచేతను, పిల్లులచేతను, ఎంగిలిచేయఁబడిన యన్నము నువ్వులు జలము దర్భలునుంచిన జలముచే ప్రోక్షించిన పవిత్రమగును. ఈయర్థమున సందియము లేదు.

శ్లో. ఏకపఙ్క్త్యుపవిష్టానాం విప్రాణాం సహభోజనే
యద్యేకోఽపి త్యజేత్పాత్రం శేషమన్నం న భోజయేత్. ౭.

ఒకబంతిని కూర్చుండి బ్రాహ్మణులు భోజనము చేయునప్పుడు [illegible] క్రమము విడిచి లేచిపోయిన తక్కినవారు కృచ్ఛ్రము సాంతపనము చేయవలెను.

శ్లో. ఏకపంక్త్యుపవిష్టానాం విప్రాణాం సహభోజనే
ప్రాయశ్చిత్తంచరేద్విప్రః కృచ్ఛ్రసాంతపనం తథా. ౮.

ఆబంతియందుండు నొక్కబ్రాహ్మణుడు ముందుగా నెంగిలి భుజించిన సాంతపనకృచ్ఛ్రము చేయవలయును.

శ్లో. పీయూషం శ్వేతలశునం వృంతాకఫలగృంజనమ్
పలాండుం వృక్షనిర్యాసం దేవస్వం కవకానిచ. ౯.
ఉష్ట్రీక్షీరం మవిక్షీరం మజ్ఞానాద్భుంజతేద్విజః
త్రిరాత్రముపవాసేన పంచగవ్యేన శుద్ధ్యతి. ౧౦.

జున్నుపాలు, తెల్లయుల్లి, తెల్లవంకాయ, నీరుల్లి, ఉల్లిగడ్డ, పుట్టగొడుగులు, చెట్టుజిగట, దేవునిపాలయినట్టి నేలపాడి, లొట్టిపిట్టయొక్కయు గొఱ్ఱెయొక్కయు పాలు వీనిని ద్విజుండెఱుంగక భుజించిన మూడుదినము లుపవాసము చేసి పంచగవ్యము పుచ్చుకొన్న పవిత్రుడగును.

శ్లో. మండూకం భక్షయిత్వాతు మూషికామాంసమేవచ
జ్ఞాత్వావిప్రస్త్వహోరాత్రం యావకాన్నేన శుధ్యతి. ౧౧.

బ్రాహ్మణుడెఱుంగక కప్ప, ఎలుక, పిల్లిమాంసముదిన్న నొకపగలు రాత్రియు యవాన్నము తినుటచే పవిత్రుడగును.

శ్లో. క్షత్రియశ్చాపి వైశ్యశ్చ క్రియావంతౌ శుచివ్రతౌ
తద్గృహేషు ద్విజైర్భోజ్యం హవ్యకవ్యేషునిత్యశః. ౧౨.

వేదాధ్యయనము మొదలగు కర్మలు గలవారును పవిత్రమగు వ్రతము గలవారునగు క్షత్రియునియొక్కయు, వైశ్యునియొక్కయు, ఇండ్ల నెప్పుడు దేవపిత్రుకార్యములందు బ్రాహ్మణులు భోజనము చేయవలయును.

శ్లో. ఘృతంక్షీరంతథాతైలం భక్ష్యంశూద్రేణ పాచితమ్
గత్వా నదీతటే విప్రో భుంజీయాచ్ఛూద్రభోజనమ్. ౧౩.

బ్రాహ్మణుడు శూద్రసంబంధియైన, నేయి, పాలు, నూనియయును, చమురుతోవండిన పూరీలు మొదలగు భక్ష్యములను పుచ్చుకొని వెడలి యేటియొడ్డున భుజింపవలయును.

శ్లో. మద్యమాంసరతంనిత్యం నీచకర్మప్రవర్తకం
తంశూద్రం వర్జయేద్విప్ర శ్శ్వపాకమివదూరతః. ౧౪.

ఎల్లప్పుడు మద్యమాంసములయందాసక్తిగలిగి రథముగడపుట మొదలగు నీచకృత్యము చేయునట్టి శూద్రుని శ్వపాకునివలె బ్రాహ్మణుడు దూరముగ విడువవలయును.

శ్లో. ద్విజశిశ్రూషణరతా న్మద్యమాంస వివర్జితాః
స్వకర్మనిరతాన్నిత్యం, తాంఛ్ఛూద్రాన్నత్యజేద్ద్విజః. ౧౫.

ఏశూద్రులు కల్లుద్రావక యింసము దినక ద్విజులసేవయందు దాస్థగలవారై యెల్లవేళల తమకు విధింపఁబడిన కర్మలయందు దాసక్తి గలిగియుందురో యట్టిశూద్రులను బ్రాహ్మణులు విడువరాదు.

శ్లో. అజ్ఞానాద్భుంజతేవిప్ర స్సూతకే మృతకేపివా
ప్రాయశ్చిత్తంకథం తేషాం వర్ణేవర్ణే వినిర్దిశేత్. ౧౬.

బ్రాహ్మణు లెఱుంగక పురుడయిన మయిలసైన వచ్చిన, నాలుగువర్ణములలో నేవారి యింటనైన భోజనము చేసిన వారికి ప్రాయశ్చిత్తము వేఱువేఱుగ నెట్లు చెప్పవలయును.

శ్లో. గాయత్ర్యష్టసహస్రేణ శుద్ధిస్స్యాచ్ఛూద్రసూతకే
వైశ్యేపంచసహస్రేణ త్రిసహస్రేణ క్షత్రియే.   ౧౭.
బ్రాహ్మణస్య యదాభుంక్తే ద్వేసహస్రేతుజాపయేత్
అథవావామదేవ్యేన సామ్నాచైకేనశుధ్యతి. ౧౮.

ఆశౌచముగల శూద్రునియింట భుజించిన నెనిమిదివేలమాఱ్లును వైశ్యునియింట భుజించిన నైదువేలపర్యాయములును క్షత్రియునియింట భుజించిన మూడువేలమాఱ్లును గాయత్రి జపింపవలయును. ఆశౌచబ్రాహ్మణునియింట భోజనము చేసినపుడు రెండువేలపర్యాయములు గాయత్రి జపము చేతనైనను వామదేవ్యమను సామ మొక్కమాటు జపించుటచేతనైన శుద్ధిఁజెందును.

శ్లో. శుష్కాన్నంగోరసంస్నేహం శూద్రవేశ్మన ఆగతమ్
పక్వంవిప్రగృహేభుక్తం భోజ్యంతన్మనురబ్రవీత్. ౧౯.

తడిలేని బియ్యము మొదలగునవియు, నావుయొక్కపాలు మొదలగునవియు, చమురును, శూద్రులయింటనుండి తెచ్చి బ్రాహ్మణులయింట వంటచేసిన భుజింపఁదగినవని మనువుఁ జెప్పెను.

శ్లో. ఆపత్కాలేషువిప్రేణ భుక్తంశూద్రగృహేయది
మనస్తాపేనశుధ్యేత ద్రుపదాంవా జపేచ్ఛతమ్. ౨౦.

బ్రాహ్మణుం డాపదవచ్చినపుడు శూద్రునియింట భోజనము చేసిన మనస్తాపముచేతను 'ద్రుపదాదివ' అను ఋక్కు నూఱుమాఱ్లు జపించుటచేతను పవిత్రుఁడగును.

శ్లో. దాసనాపితగోపాల కులమిత్రార్థశీలినః
ఏతేశూద్రేషుభోజ్యాన్నా యశ్చాత్మానం నివేదయేత్. ౨౧.

దాసుఁడు, నాపితుఁడు, గోపాలుఁడు, కులమిత్రుఁడు, (అర్థికుఁడు, లేక యర్థశీలి, త్రికరణశుద్ధిగ నీవాఁడనని తెలుపుకొనువాఁడు, లేక ఆత్మనివేదకుఁడు) శూద్రులలో వీరియన్నము తినఁదగినది.

శ్లో. శూద్రకన్యాసముత్పన్నో బ్రాహ్మణేనతుసంస్కృతః
సంస్కారాత్తుభవేద్దాస అసంస్కారాత్తునాపితః. ౨౨.

బ్రాహ్మణుఁడు కాపులపిల్లను పెండ్లాడి వానియందు కన్న కొడుకు మంత్రరహితములైన కర్మలు కలవాఁడ యైన వాఁడనియు, లేనివాఁడయిన స్నాపితుఁడనియు చెప్పఁబడును.

శ్లో. క్షత్రియాచ్ఛూద్రకన్యాయాం సమోజాయేతినామతః
సగోపాలఇతిజ్ఞేయో భోజ్యోవిప్రైర్నసంశయః. ౧౩.

క్షత్రియుఁడు పెండ్లాడిన శూద్రకన్యయందు కన్నకొడుకు సేనాగ్రమున గోపాలుఁడని తెలియఁదగును. వానియన్నము బ్రాహ్మణులు తినవచ్చును. సంశయము లేదు.

శ్లో. వైశ్యకన్యాసముద్భూతో బ్రాహ్మణేనతుసంస్కృతః
సహ్యార్థికఇతిజ్ఞేయో భోజ్యోవిప్రైర్నసంశయః. ౧౪.

తాపము గ్రాహెల నాపేసుంకి స్త్రీ హీనుఁడుగా యున్న బ్రాహ్మణుఁడుగాని, కోమటి, వివాహమయిన శూద్రకన్యయందు కన్నకొడుకుగాని కులమున్నఁడనఁబడును. బ్రాహ్మణుఁడు వివాహమయిన కోమటికన్యయందు కని కర్మలు చేసినవాఁడు వర్తకుఁడని స్మృతిలోనుండియైన చెప్పఁబడును. బ్రాహ్మణుఁడు పెండ్లాడిన రాణికన్నెయందు కని సంస్కారములు, చేసినవాఁడును ఆర్తునివేదకుఁడనఁబడును.

శ్లో. భాండస్థితమభోజ్యేషు జలందధిఘృతంపయః
అకామతస్తుయోభుంక్తే ప్రాయశ్చిత్తంకథంభవేత్. ౧౫.

అన్నము తినఁగూడనివారి కుండలయందున్న నీళ్లు, పెరుగు, నేయి, పాలు, ఇవి యెఱుఁగక త్రాగినవారికి ప్రాయశ్చిత్తమెట్లగును.

శ్లో. బ్రాహ్మణఃక్షత్రియోవైశ్య శూద్రోవా ఉపసర్పతి
బ్రహ్మకూర్చోపవాసేన యోజ్యావర్ణస్యనిష్కృతిః. ౧౬.

ఈపాపముచేసి చేసిన బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులకు నొకదిన ముపవాసమును బ్రహ్మకూర్చము త్రావుటయు ప్రాయశ్చిత్తము విధింపవలయును.

శ్లో. శూద్రాణాంనోపవాసస్స్యచ్ఛూద్రోదానేనశుధ్యతి
బ్రహ్మకూర్చమహోరాత్రం శ్వపాకమపిశోధయేత్. ౧౭.

శూద్రు లుపవాసము చేయనక్కఱలేదు. వారు దానమున పవిత్రులగుదురు. ఉపవాసము చేసి బ్రహ్మకూర్చము త్రావుట, శ్వపాకుని నైన పవిత్రుని జేయఁజాలును.

శ్లో. గోమూత్రం గోమయంక్షీరం దధిసర్పిఃకుశోదకమ్
నిర్దిష్టం పంచగవ్యంతు పవిత్రంపాపశోధనమ్. ౧౮.

పంచగవ్యము లనఁబడు ఆవుపంచితము, గోమయము, ఆవుపాలు, పెరుగు, నేయి, ఈయైదును దర్భజలమును పవిత్రములగనుక పాపమును పోఁగొట్టునని చెప్పఁబడినవి.

శ్లో. గోమూత్రంకృష్ణవర్ణాయాః శ్వేతాయాశ్చైవగోమయమ్
పయశ్చతామ్రవర్ణాయాః రక్తాయాగృహ్యతేదధి. ౧౯.
కపిలాయాఘృతంగ్రాహ్యం సర్వంకాపిలమేవవా. ౧౯౧.

నల్లనిగోవుపంచితము, తెల్లగోవుయొక్క పురీషమును రాగిరంగుగల గోవు పాలును ఎఱ్ఱని గోవు పెరుగును, పచ్చని గోవు నేయియును స్వీకరింపవలెను. వేఱురంగులుగల గోవులు దొరకకున్న నైనను పచ్చని గోవునే గ్రహింపవలెను.

శ్లో. మూత్రమేకపలం దద్యాదంగుష్ఠార్ధంతు గోమయమ్
క్షీరం సప్తపలం దద్యాద్దధిత్రిపలముచ్యతే. ౩౦½.
ఘృతమేకపలం దద్యాత్పలమేకం కుశోదకమ్. ౩౧.

ఆవుపంచితము ఒకపలమును, గోమయము బొటనవ్రేలిలోసగము అంతయును, క్షీరము ఏడు పలములును, పెరుగు మూడుపలములును, నేయి యొకపలమును, దర్భజలము ఒకపలమును గ్రహింపవలయును.

శ్లో. గాయత్ర్యాదాయగోమూత్రం గంధద్వారేతిగోమయమ్
ఆప్యాయస్వేతిచక్షీరం దధిక్రావ్ణ స్తథాదధి ౩౨.
తేజోసిశుక్రమిత్యాజ్యం దేవస్యత్వాకుశోదకమ్
పంచగవ్యమృచాపూతం స్థాపయేదగ్నిసన్నిధౌ. ౩౩.

గాయత్రితో గోమూత్రమును, గంధద్వారామ్ అను ఋక్కుతో గోమయమును, ఆప్యాయస్వ, అనుమంత్రముతోఁ బాలును, దధిక్రావ్ణ, అను మంత్రముతోఁ బెరుగును, శుక్రమసియను మంత్రముతో నేయియును, దేవస్యత్వా అనుమంత్రముతో దర్భోదకమును, గ్రహించి పవిత్రములయిన వీని నగ్నిచెంత నుంచవలయును.

శ్లో. ఆపోహిష్ఠేతిచాలోడ్య మానస్తోకేభిమంత్రయేత్. ౩౩½.

ఆపోహిష్ఠా, అను ఋక్కులతోఁ గలిపి, మానస్తోక, అను ఋక్కుతో నభిమంత్రింపవలయును.

శ్లో. సప్తావరాస్తుయేదర్భా అచ్ఛిన్నాగ్రాశ్శుకత్విషః
ఏతైరుద్ధృత్యహోతవ్యం పంచగవ్యంయథావిధి. ౩౪½.

ఈపంచగవ్యమును ఏడంటికి తక్కువ కానియట్టి కొనలు తెగనివియు, చిలుకరంగుగలవియు నయిన దర్భలతో గ్రహించి యథాశాస్త్రముగ హోమముఁ జేయవలయును.

శ్లో. ఇరావతీఇదంవిష్ణు ర్మానస్తోకేతుశంవతీ
ఏతాభిశ్చైవహోతవ్యం హుతశేషంపిబేద్ద్విజః. ౩౫½.

ఇరావతీ, ఇదంవిష్ణుః, మానస్తోకే, శమ్, అనుశబ్దము మొదలుగాఁగల శంనోదేవీ మొదలగునది యొకటి, ఈ ఋక్కులతోను హోమముఁజేసి మిగిలినది ద్విజులు త్రావుదురు.

శ్లో. ఆలోడ్యప్రణవేనైవ నిర్మథ్యప్రణవేనతు
ఉద్ధృత్యప్రణవేనైవ పిబేత్ప్రణవేనతు. ౩౬½.

కలుపుట, తెఱచుట, ఎత్తుట, త్రావుట, ఈపనులయందు ఓంకారమే యుచ్చరించుచుండవలెను.

శ్లో. య[illegible]త్వా[illegible]పాపం చే[illegible]తిష్ఠతి దేహినామ్
[illegible]హ్మ[illegible]త్సర్వం ప్రదహ్యగ్నిరివేంధనమ్. ౩౮.

ఈ బ్రహ్మ[illegible] ప్రా[illegible] ధర్మమును [illegible] పొందియున్న పాపము నంతయు [illegible] భస్మము చేయును.

శ్లో. [illegible]లోకేషు దేవతాభిరధిష్ఠితమ్
[illegible]ర్మాత్రే [illegible]వాహనః. ౩౯.
[illegible]నాయుస్సముద్రమః సోమ[illegible]తైరవిః
[illegible]
[illegible]ద్విజా[illegible] చాంద్రాయణంచరేత్. ౪౦.

[illegible] ప్రవేశించియుండుటచేత పాపము పోం [illegible] గాలియు, పాల [illegible] నోటినుండిజారి భోజన [illegible] చాంద్రాయణము చేయవలెను.

శ్లో. [illegible]
[illegible] ఆపో ద్విజః. ౪౧.
[illegible]విద్వ[illegible]కమ్
గావయు[illegible] ప్రతీకం[illegible]. ౪౨.
[illegible] పేయదినిమజ్జతి
[illegible] మది. ౪౩.
ప్రాయశ్చి[illegible] తేసనర్వశః
[illegible]. ౪౪.
ఏకా[illegible] శ్యతి. ౪౫.

నూతి[illegible] వానిని కుక్క, నక్క, [illegible] (ఆవువలెనుండు [illegible]), [illegible] ఎలుగు, సింహము, ఈజంతువులుపడి మునిఁగి చచ్చిన వానిశవములను జూచి, యపవిత్రములైన [illegible] స్నానము చేసినను, దాహము పుచ్చుకొన్నను నంపూర్ణ క్రమముగ నీవిధమున ప్రాయశ్చిత్తము చేసికొనవలయును. బ్రాహ్మణుఁడు మూడుదినములును, రాజు రెండుదినములును, కోమటి యొకదినమును నుపవాసము చేయవలెను. శూద్రుఁడు పగలుమాత్రము భుజింపకుండుటవలన శుద్ధుఁడగును.

శ్లో. పరపాకనివృత్తస్య పరపాకరతస్యచ
అపచస్యచ భుక్త్వాన్నం ద్విజశ్చాంద్రాయణంచరేత్. ౪౬.

పరపాకనివృత్తుఁడు, పరపాకరతుఁడు, అపచుఁడు, (చెప్పఁబడఁగల లక్షణములుగలవారు). వీరియన్నము తిన్న బ్రాహ్మణుఁడు చాంద్రాయణము చేసికొనవలయును.

శ్లో. అపచస్యతుయద్దానం దాతుశ్చాస్యకుతఃఫలమ్
దాతా ప్రతిగ్రహీతాచ ద్వౌతౌనిరయగామినౌ. ౪౬.

అపచునికొఱకు దానముచేసిన దాతకు ఫలములేదు. ఇచ్చినవాఁడు పుచ్చుకొన్నవాఁడు నిద్దరు నరకమును బొందుదురు.

శ్లో. గృహీత్వాగ్నింసమారోప్య పంచయజ్ఞాన్ననిర్వపేత్
పరపాకనివృత్తోసౌ మునిభిః పరికీర్తితః. ౪౭.

వివాహకాలమున నగ్నిసంపాదించుకొని యాత్మారోపణముచేసి వైశ్వదేవాదులు చేయనివాఁడు పరపాకనివృత్తుఁ డనఁబడును.

శ్లో. పంచయజ్ఞాన్స్వయంకృత్వా పరాన్నేనోపజీవతి
సతతంప్రాతరుత్థాయ పరపాకరతస్తుసః. ౪౮.

తా ననుదిన ముదయమునలేచి వైశ్వదేవాదులు చేసికొనియు నితరుల యన్నము తినుటచే బ్రతుకువాఁడు పరపాకరతుఁడు.

శ్లో. గృహస్థధర్మోయోవిప్రో దదాతిపరివర్జితః
ఋషిభిర్ధర్మతత్త్వజ్ఞై రపచఃపరికీర్తితః. ౪౯.

ఏవిప్రుఁడు గృహస్థాశ్రమమును పొంది యితరుల కన్నముపెట్టక తానె తినునో, వాఁడపచుఁడని ధర్మముల నిజమెఱింగిన మునులు చెప్పిరి.

శ్లో. యుగేయుగేతుయేధర్మా స్తేషుతేషుచయేద్విజాః
తేషాంనిందానకర్తవ్యా యుగరూపాహితేద్విజాః. ౫౦.

ఆయాయుగంబుల మారుచుండెడి ధర్మములం గాలవశత ననుష్ఠించు నప్పటప్పటి ద్విజులు నిందింపఁదగరు.

శ్లో. హుంకారంబ్రాహ్మణస్యోక్త్వా త్వంకారంచగరీయసః
స్నాత్వాతిష్ఠన్నహశ్శేష మభివాద్యప్రసాదయేత్. ౫౧.

ఊ అనుటచే బ్రహ్మవేత్తను మనసున పీడగలిగించినవాఁడును విద్యావయోవృద్ధుఁడగువాని నీవని మాటలాడినవాఁడును, స్నానముచేసి ప్రొద్దుగ్రుంకువరకు భోజనము చేయకుండనుండి రాత్రి నమస్కారముచేసి తమయపరాధము క్షమింపుమని వేఁడుకొనవలయును.

శ్లో. తాడయిత్వాతృణేనాపి కంఠేబధ్వాపివాససా
వివాదేవాపినిర్జిత్య ప్రణిపత్యప్రసాదయేత్. ౫౨.

అట్టివారిని గడ్డిపరకతోనైన కొట్టినను మెడను బట్టతోనైన కట్టినను వాదముచేసి గెలిచినను నమస్కరించి బ్రతిమాలుకొనవలయును.

శ్లో. అపగూర్యత్వహోరాత్రం త్రిరాత్రం క్షితిపాతనే
అతికృఛ్రించరుధిరే కృఛ్రోభ్యంతరశోణితే. ౫౩

వధింప కర్రయెత్తిన నొకదినమును నేలఁబడఁద్రోచిన మూడుదినములు నుపవాసము చేయవలయును. దెబ్బతగిలి రక్తము బయలువెడలిన నతికృఛ్రమును రక్తమురాక లోపల గడ్డకట్టిన కృఛ్రమును చేయవలయును.

శ్లో. నవాహమతికృఛ్రీస్యాత్పాణిపూరాన్నభోజనః
త్రిరాత్రముపవాసీస్యాదతికృఛ్రస్సఉచ్యతే. ౫౪

అతికృఛ్రము చేయువాఁడు, తొమ్మిదిదినములు పట్టెడుపట్టెడన్నముఁదిని మూడుదినము లుపవాసము చేయవలయును. అది యతికృఛ్రమనఁబడును.

శ్లో. సర్వేషామేవపాపానాం సంకరేసముపస్థితే
దశసాహస్రిమభ్యస్య గాయత్రీశోధనంపరమ్. ౫౫

అన్నిపాపములకు మేళనము సంప్రాప్తమయిన పదివేలపర్యాయములు గాయత్రి జపించుట యుత్కృష్టమయిన ప్రాయశ్చిత్తమగును.

ఏకాదశాధ్యాయము సంపూర్ణము.

ప్రాయశ్చిత్తకాండము.

ద్వాదశాధ్యాయము.

శ్లో. దుస్స్వప్నం యదిపశ్యేత్తు వాంతేతు క్షురకర్మణి
మైథునే ప్రేతధూమేచ స్నానమేవవిధీయతే. ౧.

చెడ్డకలగన్నను, కక్కుకొన్నను, క్షౌరము చేయించుకొన్నను, సురతము చేసినను, శ్మశానధూమ మాఘ్రాణించినను, స్నానము చేయవలయును.

శ్లో. అజ్ఞానాత్ప్రాశ్యవిణ్మూత్రం సురాసంస్పృష్టమేవచ
పునస్సంస్కారమర్హంతి త్రయోవర్ణాద్విజాతయః. ౨.

బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులును ఎఱుంగక, మూత్రపురీషములును కల్లునుతాకిన యన్నములిన్న, తిరిగి యుపనయనము చేయించుకొనవలయును.

శ్లో. అజినంమేఖలాదండో భైక్షచర్యావ్రతానిచ
నివర్తంతేద్విజాతీనాం పునస్సంస్కారకర్మణి. ౩.

ఇట్టిచ స్థితిని, ముంజతృణములతో చేసిన మొలత్రాడును, దండమును, భిక్షయును, వ్రతమును, ద్విజులకు మరలచేయఁబడు నుపనయనములయం దావశ్యకములు కావు.

శ్లో. విణ్మూత్రస్యచశుద్ధ్యర్థం ప్రాజాపత్యంసమాచరేత్
పంచగవ్యంచకుర్వీత స్నాత్వాపీత్వాశుచిర్భవేత్ ౪.

ఎఱుంగక మూత్రపురీషములు తాకినయన్నముతిన్న శూద్రుడు ప్రాజాపత్యముచేసి పంచగవ్యముతోనే స్నానముచేసి పంచగవ్యము పుచ్చుకొన్న పవిత్రుడగును.

శ్లో. జలాగ్నిపతనేచైవ ప్రవ్రజ్యానాశకేషుచ
ప్రత్యావసితవర్ణానాం కథంశుద్ధిర్విధీయతే. ౫.

నీళ్ళయం దుఱుకుట, అగ్నియందుబడుట, కొండలపైనుండి క్రిందబడుట, మహాప్రస్థానము వెడలుట, భోజనముమానుట, ఈ నాలుగు విధములలో నేనిచేయనయిన వ్రతినొందుటకు యత్నించి మఱలినవారికి శుద్ధి యెట్లు విధింపబడును.

శ్లో. ప్రాజాపత్యద్వయేనైవ తీర్థాభిగమనేనచ
వృషైకాదశదానేన వర్ణాశ్శుధ్యంతి తేత్రయః. ౬.

రాజు, కోమటి, కాపును క్రమముగ రెండు ప్రాజాపత్యములుచేయుట, పుణ్యతీర్థస్నానము, పదియావులు నొకవృషభము దానముచేయుట, వీనివలన శుద్ధులగుదురు.

శ్లో. బ్రాహ్మణస్య ప్రవక్ష్యామి వనంగత్వా చతుష్పథే
సశిఖంవపనంకృత్వా ప్రాజాపత్యద్వయంచరేత్. ౭.
గోద్వయందక్షిణాందద్యా చ్ఛుద్ధిం పారాశరోబ్రవీత్
ముచ్యతే తేనపాపేన బ్రాహ్మణత్వంచగచ్ఛతి. ౮.

బ్రాహ్మణునికి వ్రతము చెప్పెదను. బ్రాహ్మణుడడవికి బోయి నాలుగు త్రోవలు కలిసినచోట జుట్టుతోడ క్షౌరము చేయించుకొని రెండు ప్రాజాపత్యములుచేసి యావును వృషభమును దానముచేసిన పవిత్రుడగునని పరాశరుడు చెప్పెను.

శ్లో. స్నానానిపంచపుణ్యాని కీర్తితానిమనీషిభిః
ఆగ్నేయంవారుణంబ్రాహ్మం వాయవ్యందివ్యమేవచ. ౯.

ఆగ్నేయము, వారుణము, బ్రాహ్మము, వాయవ్యము, దివ్యము అని యైదుస్నానములు పవిత్రములని విద్వాంసులు చెప్పుదురు.

శ్లో. ఆగ్నేయంభస్మనాస్నాన మవగాహంతువారుణమ్
ఆపోహిష్ఠేతిచబ్రాహ్మం వాయవ్యంగోరజస్స్మృతమ్. ౧౦.
యత్తుసాతపవర్షేణ తత్స్నానందివ్యముచ్యతే
తత్రస్నాత్వాతుగంగాయాం స్నాతోభవతిమానవః. ౧౧.

విభూతిపూసికొనుట, ఆగ్నేయస్నానము. జలమున మునుగుట, వారుణస్నానము. ఆపోహిష్ఠా అను ఋక్కులతో జలము చల్లుకొనుట, బ్రాహ్మస్నానము. ప్రొద్దుగ్రుంకునపుడు ఆవులు వెడలుచుండ నెగసినధూళి మునికి వాయవ్యస్నానము. ఎండతోగూడిన వాననీటితో నాడలు

దనపుట దివ్యస్నానము. అట్టిస్నానము చేసిన మనుష్యుడు గంగానదియందు స్నానము చేసిన ఫలమునొందును.

శ్లో. స్నానం యాంతం ద్విజం సర్వే దేవాః పితృగణైస్సహ
వాయుభూతాస్తుగచ్ఛంతి తృషార్తాః సలిలార్థినః. ౧౨.

స్నానము చేయ వెడలుచున్న ద్విజుని సమస్త దేవతలును పితృగణములును దప్పిచే పీడితులై జలముగోరుచు వాయురూపమున వెంబడించుదురు.

శ్లో. నిరాశాస్తే నివర్తంతే వస్త్రనిష్పీడనే కృతే
తస్మాన్నపీడయేద్వస్త్ర మకృత్వా పితృతర్పణమ్. ౧౩.

వారు ముందుగ బట్టపిండిన నిరాశగా పోవుదురు. కాన పితృతర్పణము చేయకమున్న బట్ట పిండరాదు.

శ్లో. రోమకూపేష్వవస్థాప్య యస్తిలైస్తర్పయేత్పితౄన్
పితరస్తేన తృప్యంతి రుధిరేణ మలేన చ. ౧౪.

రోమకూపములయందుంచిన తిలలతో పితృతర్పణము చేసినవాడు రక్తముతో మలముతో దర్పణము చేసిన పాపము బొందును.

శ్లో. అవధూనోతి యః కేశాన్ స్నాత్వా ప్రస్రవతో ద్విజః
ఆచామేద్వా జలస్థోపి సబాహ్యః పితృదైవతైః. ౧౫.

స్నానము చేసి తడివెండ్రుకల దులిపినవాడును స్నానము చేసి తడిబట్టలతో మూత్రపురీషములు విడిచినవాడును, స్నానముకొరకు నితరకాలమున నీటినడుమ నిలిచి యాచమనము చేయువాడును, పితృదేవకర్మలు చేయదగడు.

శ్లో. శిరః ప్రావృత్య కంఠం వా ముక్తకచ్ఛశిఖోపి వా
వినా యజ్ఞోపవీతేన ఆచాంతోప్యశుచిర్భవేత్. ౧౬.

బట్టతో దలనైన, కంఠమయిన, కప్పుకొనిగాని, కచ్చవిడిచిగాని, జుట్టు విరియబోసిగాని, జన్నిదములేకగాని యాచమనము చేసినవాడపవిత్రుడగును.

శ్లో. జలే స్థలస్థో నాచామే జ్జలస్థశ్చ బహిస్స్థలే
ఉభే స్పృష్ట్వా సమాచాంత ఉభయత్రశ్శుచిర్భవేత్. ౧౭.

మెట్టకను కూర్చుండి నీళ్లందికొని నీటచినుకులుపడునట్లును నీటనుండి మెట్టకను చినుకులు పడునట్లును నాచమనము చేయరాదు.

శ్లో. స్నాత్వా పీత్వా క్షుతే సుప్తే భుక్త్వా రథ్యాప్రసర్పణే
ఆచాంతః పునరాచామే ద్వాసోపి పరిధాయ చ. ౧౮.

నీటిని మెట్టకను రెంటిని తాకుచు నాచమనము చేసినవాడు రెంటను పవిత్రుడగును.
స్నానము చేసియును దాహము పుచ్చికొనియును, తుమ్మినపుడును, నిద్రించిన వేళను, భోజనము

చేసియును, వీధిలోనికి వెడలివచ్చినపుడును, బట్టకట్టికొనినపుడును, రెండుమారు లాచమనము చేయవలయును.

శ్లో. క్షుతే నిష్ఠీవనే చైవ దంతోచ్ఛిష్టే తథానృతే
పతితానాంచ సంభాషే దక్షిణం శ్రవణం స్పృశేత్. ౯౯.

తుమ్ముట, ఉమియుట, దంతములసందిలి, అసత్యము, పాపాత్ములతో మాటాడుట, ఇవి జరిగిన కుడిచెవి స్పృశింపవలెను.

శ్లో. అగ్నిరాపశ్చ వేదాశ్చ సోమసూర్యానిలా స్తథా
సర్వ ఏవ తు విప్రస్య శ్రోత్రే తిష్ఠంతి దక్షిణే. ౧౦౦.

అగ్ని, జలము, వేదములు, చంద్రుఁడు, సూర్యుఁడు, వాయువు, వీరందఱును బ్రాహ్మణుని కుడిచెవియందే యున్నారు.

శ్లో. భాస్కరకరైః పూతం దివాస్నానం ప్రశస్యతే
అప్రశస్తం నిశిస్నానం రాహోరన్యత్ర దర్శనాత్. ౧౦౧.

పగటిస్నానము సూర్యునికిరణములచేఁ బవిత్రము చేయఁబడినదైనందున శ్రేష్ఠము. గ్రహణకాలమునందు తప్ప రాత్రిస్నానము ముఖ్యముగాదు.

శ్లో. స్నానం దానం జపో హోమః కర్తవ్యో రాహుదర్శనే
అన్యదా త్వశుచీ రాత్రి స్తస్మాత్తాం పరివర్జయేత్. ౧౦౨.

గ్రహణము పట్టినపుడు రాత్రి స్నానము, దానము, మంత్రజపము, హోమము, చేయవచ్చును. ఇతరకాలములయందు రాత్రి పవిత్రముకాదు. కాన స్నానము మొదలగనవి చేయరాదు.

శ్లో. మరుతో వసవో రుద్రా ఆదిత్యాశ్చైవ దేవతాః
సర్వే సోమం ప్రలీయంతే తస్మాద్దానం తు సంగ్రహే. ౧౦౩.

వాయువులును, వసువులును, రుద్రులును, ఆదిత్యులును, దేవతలును, గ్రహణకాలమున చంద్రునిఁ బొందుచున్నారు. కావున నప్పుడు దానము చేయవలయును.

శ్లో. ఖలయజ్ఞే వివాహే చ సంక్రాంతౌ గ్రహణే తథా
శర్వర్యాం దానమస్త్యేవ నాన్యత్రైవం విధీయతే. ౧౦౪.

కళ్ళమున రాశిచేసినపుడును, పెండ్లియందును, సంక్రమణమునందును గ్రహణమునందును మాత్రము, రాత్రి దానము చేయవచ్చును. ఇతరకాలమున నిట్లు చేయరాదు.

శ్లో. పుత్రజన్మని యజ్ఞే చ తథా చాత్యయకర్మణి
రాహోశ్చ దర్శనే దానం ప్రశస్తం నాన్యథా నిశి. ౧౦౫.

గ్రహణవేళయందువలెనె, కొడుకు పుట్టినపుడును, యజ్ఞమునందును, మరణకాలమునందును రాత్రియందును దానము ముఖ్యము. మఱియొకప్పుడు రాత్రి దానముకూడదు.

శ్లో. మహానిశాతువిజ్ఞేయా మధ్యస్థప్రహరద్వయమ్
ప్రదోషపశ్చిమాయామౌ దినవత్స్నానమాచరేత్.   ౨౬.

రాత్రి నడిమిజాములు రెండును మహానిశయని తెలియనగు. రాత్రి తొలిజామునను తెల్లవారుజామునను పగటియందువలెనే స్నానము చేయవచ్చును.

శ్లో. చైత్యవృక్షశ్చితిర్యూప శ్చండాలస్సోమవిక్రయీ
ఏతాంస్తుబ్రాహ్మణస్స్పృష్ట్వా సవాసోజలమావిశేత్.   ౨౭.

శ్మశానమునందున్న చెట్టు, శ్మశానము, యూపస్తంభము, మాలవాఁడు; సోమలతనమ్మినవాఁడు వీనిని తాకిన బ్రాహ్మణుఁడాబట్టలతోనే రాత్రియందైనను స్నానము చేయవలెను.

శ్లో. అస్థిసంచయనాత్పూర్వం రుదిత్వాస్నానమాచరేత్
అంతర్దశాహేవిప్రస్య హ్యూర్ధ్వమాచమనంభవేత్.   ౨౮.

ఎముకలెత్తిపోయుటకుపూర్వమేడ్చిన స్నానము చేయవలయును. అనంతరము పదిదినములవరకు రోదనముచేసిన నాచమనము చేయవలయును.

శ్లో. సర్వంగంగాసమంతోయం రాహుగ్రస్తేదివాకరే
సోమగ్రహేతథైవోక్తం స్నానదానాదికర్మసు.   ౨౯.

సూర్యచంద్రగ్రహణకాలంబున నన్నియుదకంబులును గంగతో సమానములు. కావున స్నానములు, దానములు మొదలగుకర్మలకు తగినవని చెప్పఁబడినవి.

శ్లో. కుశపూతంతు యత్స్నానం కుశేనోపస్పృశేద్ద్విజః
కుశేనోద్ధృతతోయంయ త్సోమపాన సమంభవేత్.   ౩౦.

దర్భలతో నీళ్లుచల్లుకొని చేయుస్నానమును, దర్భలు జుత్తెనవ్రేలనుంచుకొని చేసెడు నాచమనమును దర్భలతో నెగచల్లుకొనఁబడిన నీరును, సోమము త్రాగుటతో సరియగును.

శ్లో. అగ్నికార్యపరిభ్రష్టా స్సంధ్యోపాసనవర్జితాః
వేదంచైవనధీయానా స్సర్వేతే వృషలాస్మృతాః.   ౩౧.

ఔపాసము లేనివారును, సంధ్యావందనము చేయనివారును, వేదము చదువనివారును, వారందఱు శూద్రులని చెప్పఁబడుదురు.

శ్లో. తస్మాద్వృషలభీతేన బ్రాహ్మణేనవిశేషతః
అధ్యేతవ్యోప్యేకదేశో యదిసర్వం నశక్యతే.   ౩౨.

కావున శూద్రత్వమువలన వెఱచిన బ్రాహ్మణుఁడంతయుం జదువ సాధ్యము గాకున్న కొంతగైనను వేదము ముఖ్యముగ చదువుకొనఁదగును.

శ్లో. శూద్రాన్నరసపుష్టస్య హ్యధీయానస్యనిత్యశః
జపతోజుహ్వతోవాపి గతిరూర్ధ్వా నవిద్యతే.   ౩౩.

ఎల్లప్పుడు శూద్రుల యన్నమును భుజించియుండినవాఁడు వేదములు చదువుచున్నను జపహోమములు చేసినప్పటికిని యుత్తమలోకమును పొందఁడు.

శ్లో. శూద్రాన్నం శూద్రసంపర్కం శూద్రేణతు సహాసనమ్
శూద్రాజ్జ్ఞానాగమశ్చాపి జ్వలంతమపి పాతయేత్. ౩౪.

శూద్రాన్నమును శూద్రునితో నొకయింట నుండుటయు వానితో నొకయాసనమున గూర్చుండుటయు, వానివలన జ్ఞానోపదేశములు తెలిసికొనుటయు, బ్రహ్మవర్చసముచే మెఱయుచున్నవానినైనను నరకమునం బడద్రోయును.

శ్లో. యశ్శూద్ర్యా పాచయేన్నిత్యం శూద్రా చ గృహమేధినీ
వర్జితః పితృదేవేభ్యో రౌరవం యాతి స ద్విజః. ౩౫.

ఎవఁడు శూద్రునిచేత నన్నము వండించుకొనునో యెవనికి శూద్రస్త్రీ భార్యగా నుండునో వాఁడు హవ్యకవ్యములు చేయఁదగఁడు. ఆబ్రాహ్మణుఁడు నరకమును బొందును.

శ్లో. మృతసూతకపుష్టాంగో ద్విజశ్శూద్రాన్నభోజనః
అహం తన్న విజానామి కాం కాం యోనిం గమిష్యతి. ౩౬.

మృతసూతకములు వచ్చినవారి యన్నముచేతను శూద్రునియన్నముచేతను దేహము పోషించుకొనువాఁ డేపుట్టుపుట్టునో నేనెఱుంగను.

శ్లో. గృధ్రో ద్వాదశజన్మాని దశజన్మాని సూకరః
శ్వయోనౌ సప్తజన్మాని ఇత్యేవం మనురబ్రవీత్. ౩౭.

పండ్రెండు జన్మముల గ్రద్దయు, పదిజన్మముల పందియు, నేడుజన్మముల కుక్కయు నగునని యిట్లు మనువు చెప్పెను.

శ్లో. దక్షిణార్థం తు యో విప్రః శూద్రస్య జుహుయాద్ధవిః
బ్రాహ్మణస్తు భవేచ్ఛూద్రః శూద్రస్తు బ్రాహ్మణో భవేత్. ౩౮.

దక్షిణయందలి యాశచేత శూద్రునికై నేయి మొదలగుదాని హోమము చేసిన బ్రాహ్మణుఁడు శూద్రుఁడును, ఆశూద్రుఁడు బ్రాహ్మణుఁడు నగును.

శ్లో. మౌనవ్రతం సమాశ్రిత్య ఆసీనో న వదేద్ద్విజః
భుంజానో హి వదేద్యస్తు తదన్నం పరివర్జయేత్. ౩౯.

మాటలాడకుండ భోజనము చేయు వ్రతమవలంబించి యాకాలమున మాటాడిన బ్రాహ్మణుఁడా మిగిలిన యన్నము భుజింపవలదు.

శ్లో. అర్ధం భుక్త్వా తు యో విప్రస్తస్మిన్పాత్రే జలం పిబేత్
హతం దైవం చ పిత్ర్యం చ ఆత్మానం చోపపాతయేత్. ౪౦.

పాత్రమున నన్నము సగముతిని యాపాత్రయందె నీళ్లు త్రాగిన బ్రాహ్మణుఁడు కర్మలుచేసిన దేవతలకును పెద్దలకును తృప్తిగలుగదు; తన్ను నరకమునఁ బడఁద్రోసికొనును.

శ్లో. భుంజానేషుతువిప్రేషు యోగ్రపాత్రం విముంచతి
సమూఢస్సచపాపిష్ఠో బ్రహ్మఘ్నశ్చ ఖిలూచ్యతే. ౮౧.

ఒకబంతిని కూర్చుండిన తనతోడిబ్రాహ్మణులు భోజనముచేయుచుండ ముందె తనపాత్రమును విడిచియున్న వాఁడు తెలివిలేనివాఁడును, అతిపాపుఁడును, బ్రాహ్మణుల చంపువాఁడు నని యుఁ చెప్పఁబడును.

శ్లో. భాజనేషుచతిష్ఠత్సు స్వస్తికుర్వంతియేద్విజాః
నదేవాస్తృప్తిమాయాంతి నిరాశాఃపితరస్తథా. ౮౨.

తద్దినములు మొదలగువానియందు బ్రాహ్మణులు భుజించిన పాత్రములు తీయకుండ స్వస్తివాచనము చేసిన దేవతలు తనివిఁజెందరు. అట్లె పితరులు నాశలేనివారగుదురు.

శ్లో. అస్నాత్వానైవభుంజీత అజప్త్వాజ్యముహూయచ
పర్ణపృష్ఠే నభుంజీత రాత్రౌదీపంవినాతథా. ౮౩.

స్నానము, జపము, హోమము చేయకుండ భుజింపరాదు. ఆకుల వెనకభాగమునను, రాత్రియందు దీపములేకుండను తినరాదు.

శ్లో. గృహస్థస్తుదయాయుక్తో ధర్మమేవానుచింతయేత్
పోష్యవర్గార్థసిద్ధ్యర్థం న్యాయవర్తీతుబుద్ధిమాన్. ౮౪.

గృహస్థు కుటుంబమునందు దయగలవాఁడయ్యును తాను పోషింపఁదగినవారిం బ్రోచుటకు ధర్మములు చేయుచుండుట మొదలగు ధర్మవృత్తిని యూహింపవలయును. ఇట్లుగున న్యాయమున నడుచువాఁడు పరలోకబుద్ధిగలవాఁడగును.

శ్లో. న్యాయోపార్జితవిత్తేన కర్తవ్యంహ్యాత్మరక్షణమ్
అన్యాయేనతుయోజీవేత్సర్వకర్మబహిష్కృతః. ౮౫.

న్యాయ్యమగు వృత్తిచే గడింపఁబడిన ధనముచేత తన్ను తనవారిని రక్షించుకొనఁజనును. అన్యాయమున సంపాదించుకొని బ్రతుకువాఁడన్ని కర్మలను వెలిచేయఁబడును.

శ్లో. అగ్నిచిత్కపిలాసత్రీ రాజాభిక్షుర్మహోదధిః
దృష్టమాత్రాఃపునంత్యేతే తస్మాత్పశ్యేతనిత్యశః. ౮౬.

అగ్నిచయనము చేసినవాఁడును, పుల్లావును, సత్రము జేసినవాఁడు, రాజు, సన్యాసి, మహాసముద్రము, వీనిని చూచినమాత్రమున పవిత్రతఁ గలుగును. కాన నెల్లప్పుడు చూడవలయును.

శ్లో. అరణింకృష్ణమార్జారం చందనం సుమణింఘృతమ్
తిలాన్కృష్ణాజినంఛాగం గృహేచైతానిరక్షయేత్. ౮౭.

అరణి (నిప్పుపుట్టించెడుదారువు), నల్లపిల్లి, మంచిగంధము, కెంపులు మొదలగు మంచిరత్నములు, నేయి, నువ్వులు, జింకచర్మము, మేక వీనినింట రక్షింపవలయును.

శ్లో. గవాంశతం సైకవృషం యత్ర తిష్ఠత్యయంత్రితమ్
తత్క్షేత్రం దశగుణితం గోచర్మ పరికీర్తితమ్. ౨౮.

నూఱావులు నొకయాఁబోతును కట్టఁబడకుండ నెంతపొలమున సుఖముగ నుండునో దానికి పదియంతలు భూమి గోచర్మమని చెప్పఁబడును.

శ్లో. బ్రహ్మహత్యాదిభిర్మర్త్యో మనోవాక్కాయకర్మజైః
ఏతద్గోచర్మదానేన ముచ్యతే సర్వకిల్బిషైః. ౨౯.

ఈగోచర్మపరిమితమయిన భూమిని దానముచేసిన మనుష్యుఁడు మనోవాక్కాయముల వ్యాపారములవలనఁ బుట్టిన బ్రహ్మహత్య మొదలగు నన్ని పాపములచేతను విడువఁబడును.

శ్లో. కుటుంబినే దరిద్రాయ శ్రోత్రియాయ విశేషతః
యద్దానం దీయతే తస్మై తద్దానం శుభకారణమ్. ౩౦.

గొప్పకుటుంబముగలిగి నిరుపేదయై వేదము చదివినవానికి చేయఁబడినదానము మహాఫలము గలిగించును.

శ్లో. వాపీకూపతటాకాద్యైర్వాజపేయశతైరపి
గవాం కోటిప్రదానేన భూమిహర్తా నశుద్ధ్యతి. ౩౧.

బావులు, నూతులు, చెఱువులు త్రవ్వించినను, అనేక వాజపేయములు కోటి గోదానములను చేసినను, పరులభూమి యన్యాయముగ పుచ్చుకొన్నవాఁడు పవిత్రుఁడుకాఁడు.

శ్లో. అష్టాదశదినాదర్వాక్ స్నానమేవ రజస్వలా
అత ఊర్ధ్వం త్రిరాత్రం స్యాదుశనా మునిరబ్రవీత్. ౩౨.

పుట్టినది మొదలు పదునెనిమిదిదినములకులోనుగ మరల రజస్సు కనఁబడిన స్నానము మాత్రము చేయవలెను. పిదప రజోదర్శనమయిన మూఁడుదినములు వెలుపల నుండవలెనని యుశనసుఁడను ముని పలికెను.

శ్లో. యుగం యుగద్వయం చైవ త్రియుగం చ చతుర్యుగమ్
చండాలసూతికోదక్యా పతితానామధఃక్రమాత్. ౩౩.

పతితుఁడు, రజస్వల, ప్రసవమయిన స్త్రీ, చండాలుఁడు, వీండ్రకు వరుసగ నొకటిరెండు మూఁడు నాలుగు కాళ్లు ఎడముండవలయును.

శ్లో. తతస్సన్నిధిమాత్రేణ సచేలం స్నానమాచరేత్
స్నాత్వావలోకయేత్సూర్యమజ్ఞానాత్స్పృశ్యతే యది. ౩౪.

అంతకంటె చేరువయి తాకకున్న నాబట్టలతో స్నానము చేయవలెను. ఎఱుంగక తాకిన స్నానముచేసి సూర్యుని చూడవలయును.

శ్లో. విద్యమానేషు హస్తేషు బ్రాహ్మణో జ్ఞానదుర్బలః
తోయం పిబతి వక్త్రేణ శ్వయోనౌ జాయతే ధ్రువమ్. ౩౫.

ఏ బ్రాహ్మణుండు చేతులుండఁగా వివేకములేక వంగి నోటితోనే నీళ్లు త్రావునో వాఁడు కుక్కయై పుట్టును.

శ్లో. యస్తుక్రుద్ధః పుమాన్ బ్రూయా ద్భార్యాయా మాతృగమ్యతామ్
పునరిచ్ఛతిచేదేనాం విప్రమధ్యేతు శ్రావయేత్. ౫౬.
శ్రాంతఃక్రుద్ధ స్తమోంధోవా క్షుత్పిపాసాభయార్దితః
దానంపుణ్యమకృత్వాతు ప్రాయశ్చిత్తం దినత్రయమ్. ౫౭.
ఉపస్పృశేత్త్రిషవణం మహానద్యోస్తు సంగమే
చీర్ణాంతేచైవగాందద్యా ద్బ్రాహ్మణాన్భోజయేద్దశ. ౫౮.

ఏపురుషుఁడు కోపావేశంబున భార్యతో సంగమించిన మాతృగమనము చేసినవాఁడనని శపథముచేసి పిదప మఱియొకప్పుడు దీనియందు వాంఛకలెంగునో వాఁడు బ్రాహ్మణులవద్దను తన పాపము విన్నవించుకొని, నేనప్పుడలిగియున్నాను. హామటయామాటనే కినుకవచ్చినది. దానియెడ తప్పులేదున్నను పాపటున వివేకము విడిచితిని. ఆకలి, డప్పి, జడుపు, వీనిచే నొగిలియుండుట చేత నిట్లానపెట్టితినికాని, తెలిసికాదు. కనుక దయచేసి ప్రాయశ్చిత్తము విధింపుఁడని ప్రార్థింపవలయును. వీఁడును, ఇట్చెదనని చెప్పి యాశతో వచ్చిన బ్రాహ్మణుని కీయఁగన్న వాఁడును, కాశీయాత్రమొదలగు పుణ్యము చేయఁదలంచి మానినవాఁడును నీముగ్గురు ననుదినమును మూడువేళల రెండు మహానదులు కలియుచోట స్నానము చేయుచు మూడుదినము లుపవాసముచేసిన శుద్ధులగుదురు. పిదప నొకయావును దానముచేసి పదుగురు బ్రాహ్మణులకు భోజనము పెట్టవలెను.

శ్లో. దురాచారస్యవిప్రస్య నిషిద్ధాచరణస్యచ
అన్నంభుక్త్వాద్విజఃకుర్యా ద్దినమేకమభోజనమ్. ౫౯.

విధింపఁబడినకర్మలు చేయక నిషేధింపఁబడినవానిఁ జేయుచుండు బ్రాహ్మణునియింట భోజనముచేసిన వాఁడొకదిన ముపవాసము చేయవలెను.

శ్లో. సదాచారస్యవిప్రస్య తథావేదాంతవేదినః
భుక్త్వాన్నంముచ్యతేపాపా దహోరాత్రాంతరాన్నరః. ౬౦.

మంచినడవడిగల విప్రునియింటనైన వేదాంతవేత్తయగు బ్రాహ్మణుని యింటనైన భోజనము చేసినవాఁడొకదినములోని పాపమువలన విడుపడును,

శ్లో. ఊర్ధ్వోచ్ఛిష్ట మధోచ్ఛిష్ట మంతరిక్షమృతౌతథా
కృచ్ఛ్రత్రయంప్రకుర్వీత ఆశౌచమరణేతథా. ౬౧.

మరణకాలమున కక్కుకొనుట, మూత్రమువిడుచుట మొదలగునవి జరగినను మంచముమీఁద మృతిఁబొందినను వాకిటనుండినైన ప్రసవమయినైన మృతినొందినను మూడుకృచ్ఛ్రములు చేయవలెను.

శ్లో. కృచ్ఛ్రందేవ్య యుతంచైవ ప్రాణాయామ శతద్వయమ్
పుణ్యతీర్థేనార్ద్రశిర స్స్నానం ద్వాదశసంఖ్యయా. ౬౨.

ద్వియోజనే తీర్థయాత్రా కృచ్ఛ్రమేకం ప్రకీర్తితమ్. ౬౨.

పదివేలపర్యాయములు గాయత్రి జపించుటయు ఇరువది ప్రాణాయామములు చేయుటయు, పుణ్యతీర్థమునందు స్నానముచేసి తలయారినతరువాత మరల స్నానముచేయుచు నిట్లు పండ్రెండుస్నానములు చేయుటయు, తీర్థయాత్ర చేయు నుద్దేశమున రెండామడ ప్రయాణము చేయుటయు నివి కృచ్ఛ్రమునకు నాలుగు ప్రత్యామ్నాయములని చెప్పఁబడినవి.

శ్లో. గృహస్థః కామతః కుర్యాద్రేతసః స్ఖలనం భువి

సహస్రం తు జపేద్దేవ్యాః ప్రాణాయామైస్త్రిభిస్సహ. ౬౩.

గృహస్థుఁడు, బుద్ధిపూర్వకముగ నేలశుక్లము పడనట్లుచేసిన, మూఁడు ప్రాణాయామములు చేసి సహస్రగాయత్రి చేసికొనవలయును.

శ్లో. చతుర్వేదోపపన్నస్తు విధివద్బ్రహ్మఘాతుకే,

సముద్రసేతుగమనం ప్రాయశ్చిత్తం వినిర్దిశేత్. ౬౪.

నాలుగు వేదములు చదివిన విప్రుఁడు బ్రహ్మహత్య చేసినవానికి సముద్రమునందలి సేతువునుద్దేశించి యాత్ర యథాశాస్త్రముగ చేయుట ప్రాయశ్చిత్తమని బోధింపవలయును.

శ్లో. సేతుబంధపథే భిక్షాం చాతుర్వర్ణ్యాత్సమాచరన్

వర్జయిత్వా వికర్మస్థాన్ ఛత్రోపానద్వివర్జితః. ౬౫.

గొడుగు, పాదరక్షలును లేక సేతుయాత్ర చేయుచు శ్రౌతలౌకశాస్త్రవిరుద్ధముగ నడుచువారిని విడిచి నాలుగువర్ణములవారివలన భిక్ష మెత్తుకొనవలయును.

శ్లో. అహం దుష్కృతకర్మా చ మహాపాతకకారకః

గృహద్వారేషు తిష్ఠామి భిక్షార్థీ బ్రహ్మఘాతుకః. ౬౬.

నేను పాపముచేసితిని, గొప్పపాపము చేసినవాఁడను, బ్రాహ్మణుని చంపినాను, భిక్షముగోరి యింటిద్వారము దగ్గిర నున్నాను.

శ్లో. గోకులేషు వనే చైవ గ్రామేషు నగరేషు చ

తపోవనేషు తీర్థేషు నదీప్రస్రవణేషు చ. ౬౭.

ఏతేషు ఖ్యాపయన్నేనః పుణ్యం గత్వా తు సాగరమ్

దశయోజనవిస్తీర్ణం శతయోజనమాయతమ్. ౬౮.

రామచంద్రసమాదిష్టం నలసంచయసంచితమ్

సేతుం దృష్ట్వా సముద్రస్య బ్రహ్మహత్యాం వ్యపోహతి. ౬౯.

ఇట్లు గోవులదొడ్డి, అడవి, ఊళ్లు, పట్టణములు, ఆశ్రమములు, కోనేరులు, ఏళ్లు, ఊటలు, వీనియందు తనపాపము వెల్లడి చేసికొనుచు పవిత్రమయిన సముద్రమును పొంది, పదియామడ వెడల్పును నూఱామడ పొడవును గలిగి శ్రీరామచంద్రుని యాజ్ఞచే నలుఁడను వానరుఁడు ప్రోగుచేసి కట్టిన సముద్రమువంతెన కట్టను జూచిన బ్రహ్మహత్య తొలఁగును.

శ్లో. సేతుం దృష్ట్వా విశుద్ధాత్మా త్వవగాహేత సాగరమ్. ౨౦.

సేతువును జూచి నిర్మలచిత్తుడై సముద్రమున స్నానము చేయవలయును.

శ్లో. యజేత వాశ్వమేధేన రాజాతు పృథివీపతిః. ౨౦½.

భూమిని పాలించు రాజు అశ్వమేధయాగమును చేయవలయును.

శ్లో. పునః ప్రత్యాగతో వేశ్మ వాసార్థముపసర్పతి ।
సపుత్రస్సహభృత్యైశ్చ కుర్యాద్బ్రాహ్మణభోజనమ్. ౨౧½.

మరల తిరిగి వచ్చి కాపురము చేయు నిల్లు చేరినప్పుడు బిడ్డలతో, బ్రాహ్మణులతో సేవకులతో భోజనము చేయవలయును.

శ్లో. గాశ్చైవైకశతం దద్యాచ్చాతుర్వేద్యేతు దక్షిణామ్
బ్రాహ్మణానాం ప్రసాదేన బ్రహ్మహాతు విముచ్యతే. ౨౨½.

నాలుగు వేదములు తెలిసిన బ్రాహ్మణునకు గోవులనూటియొకటిని, దానము చేసి, బ్రాహ్మణులచే దయతో పాపము లేనివాడవయితివని దీవింపబడిన బ్రహ్మహత్యాదోషము పోవును.

శ్లో. సవనస్థాం స్త్రియం హత్వా బ్రహ్మహత్యావ్రతంచరేత్. ౨౩.

సోమికేవియను సతిని చంపినవాడు బ్రహ్మహత్యకు చెప్పబడిన ప్రాయశ్చిత్తము చేసికొనవలయును.

శ్లో. మద్యపశ్చద్విజః కుర్యాన్నదీంగత్వా సముద్రగామ్
చాంద్రాయణేతతశ్చీర్ణే కుర్యాద్బ్రాహ్మణభోజనమ్. ౨౪.
అనడుత్సహితాంగాంచ దద్యాద్విప్రేషు దక్షిణామ్. ౨౪½.

కల్లుత్రావిన బ్రాహ్మణుడు మహానదీతీరమునకు వెడలి చాంద్రాయణము చేసి బ్రాహ్మణులకు భోజనము పెట్టి యావును వృషభమును దానము చేయవలెను.

శ్లో. సురాపానం సకృత్కృత్వా అగ్నివర్ణాం సురాం పిబేత్
సపాతయేదథాత్మాన మిహలోకేపరత్రచ. ౨౫½.

సారాయ యొక్కసారియైన త్రావినవాడిహపరలోకములందున్న పతితుని జేసికొనును గనుక వాడగ్నితో సమానరూపము పొందువరకు ముఱగబెట్టబడిన సారాయమ్ము త్రావి చావవలయును.

శ్లో. అపహృత్యసువర్ణంతు బ్రాహ్మణస్య తతస్స్వయమ్
గచ్ఛేన్ముసలమాదాయ రాజానంస్వవధాయతు. ౨౬½.

బ్రాహ్మణుని సువర్ణము దొంగిలించినవాడు తాను రోకలి పట్టుకొని రాజునొద్దకు వెడలి తనపాపము తెలిపి కొట్టుమని కోరవలయును.

శ్లో. తతశ్శుద్ధిమవాప్నోతి రాజ్ఞాసౌముక్తఏవతు
కామతస్తుకృతం యత్స్యాన్నాన్యథావధమర్హతి. ౨౭½.

తరువాత ఆ జారోత్పత్తితో వానినొకమాటు కొట్టవలయును చావకున్నను రాజుచేత విడువఁబడి వాఁడు పవిత్రుఁడగుచున్నాడు. బుద్ధిపూర్వకముగ దొంగతనము చేయఁబడిన వధింపఁ దగును గాని ప్రమాదమువలన జరిగినయెడల వధింపరాదు.

శ్లో. ఆసనాచ్ఛయనాద్యానా త్సంభాషాత్సహభోజనాత్
సంక్రమంతిహిపాపాని తైలబిందురివాంభసి. ౭౮॥

నీళ్లవేసిన నూనెచుక్క కమ్ముకొనినట్లు పతితునితోడఁ గూర్చుండుట, పరుండుట, నడుచుట, మాటలాడుట, భోజనము చేయుట, ఈ వ్యాపారములవలన పాపము లంటుకొనును.

శ్లో. చాన్ద్రాయణంయావకంచ తులాపురుషఏవచ
గవాంచైవానుగమనం సర్వపాపప్రణాశనమ్. ౭౯॥

చాంద్రాయణము, యవాన్నము భుజించుట, తులాపురుషమును, గోవులవెనుక నడచుటయును, సమస్తపాపములను నశింపఁజేయఁజాలును. (తులాపురుషమనఁగా, తెలకపిండి, పిచ్చివస్తువులు, మజ్జిగ, నీరు, పిండి ఈ యైదు నొక్కొక్క దినము భుజించి మూఁడుదినము లుపవాసము చేయుట).

శ్లో. ఏతత్పారాశరంశాస్త్రం శ్లోకపంచశతాధికమ్
ద్విరష్టతిసమాయుక్తం ధర్మశాస్త్రస్య సంగ్రహః. ౮౦॥

ఇది పరాశరుఁడయిదువందల డెబ్బదిమూఁడు శ్లోకములచే ధర్మశాస్త్రము సంక్షేపించి చేసిన శాస్త్రము.

శ్లో. యథాధ్యయనధర్మాణి ధర్మశాస్త్రమిదంతథా
అధ్యేతవ్యం ప్రయత్నేన నియతం స్వర్గగామినా. ౮౧॥

స్వర్గమును పొందఁగోరువాఁడు వేదమువలెనే యీ ధర్మశాస్త్రమును పూనికతో ముఖ్యముగఁ జదువవలయును.

ద్వాదశాధ్యాయము సంపూర్ణము.

పరాశరస్మృతి సర్వమును సంపూర్ణము.